ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
9-11-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 280, పేజీలు : 12 వెల : 6.50

విద్యుత్‌షాక్‌తో ఏనుగు మృతి 3లో
50 వేల మందికి నాలుగే టాయిలెట్లు గాజాలో దీనస్థితి 9లో

# ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహం

## ● ఆహారశుద్ధి రంగంలో ప్రత్యేక కృషి ● జిల్లాకు ఓ ఆహార కేంద్రం ● మిల్లెట్ బోర్డు ఏర్పాటు: సిఎం జగన్



**విజయవాడ,నవంబరు 8ప్రభాతవార్తప్రతినిధి:** ఆహారశుద్ధి రంగంలో మేక్‌ఇన్ ఆంధ్రప్రదేశ్ మార్క్ స్పష్టంగా కన్పించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. ఉద్యాన పంటలసాగులో రైతులకుఅన్నివిధాలుగా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఉద్యాన పంటల ఉత్పతులకు పెట్టుబడికి తగిన గిట్టుబాటు ధరను కల్పిస్తామన్నారు. ప్రత్యామ్నయ పంటల సాగులో భాగంగా ఉద్యాన పంటలు,చిరు ధాన్యాల సాగును ప్రోత్సహిస్తామన్నారు. ఉద్యాన రైతు ఆయా తరుణాల్లో సైతం ఆర్థికంగా పరిపుష్టంగా ఉండాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆహారశుద్ధి రంగంలో తమ ప్రభుత్వం ఇప్పటికే పలు అడుగులు ముందుకు వేసిందని, పెద్దపెద్ద సంస్థలు ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రాల ఏర్పాటుకు ముందుకు వచ్చాయన్నారు. ఈ రంగంలోను రూ.వందల కోట్లుపెట్టుబడులు వస్తున్నాయన్నారు.

జిల్లాకో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను టార్గెట్‌గా పెట్టుకుని ముందుకు వెళ్తున్నారు.మొత్తం 25 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు అందుబాటులోకి రావాల్సి వుందన్నారు. చిరుధాన్యాల విషయంలో ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. మిల్లెట్ బోర్డు ఏర్పాటు దిశలో చర్యలు ముందుకు సాగుతున్నాయన్నారు. రైతులను ఉద్యానపంటల సాగుదసలో ప్రోత్సహించేందుకు అన్నిరకాలుగా ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తోందని తెలిపారు. వ్యవసాయాన్ని అత్యంత కీలక ఆర్థికవనరుగా గుర్తించినట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. వ్యవసాయరంగంలో కౌలు,చిన్న,సన్నకారు రైతాంగానికి భాగస్వామ్యాన్ని అందిస్తున్నామన్నారు.వారికి రైతు భరోసా పెట్టుబడి సాయంతో పాటుగా బ్యాంకుల ద్వారా రుణాలను అందిస్తున్నామన్నారు.అన్ని రకాల రాయితీలను వారి అందిస్తోన్నట్లు వివరించారు. ఆహారశుద్ధి రంగంలో కొత్త విధానం అమలు ద్వారా ప్యాకేజింగ్ పరిశ్రమకు ప్రయోజనం కలిగేలా చర్యలు చేపట్టామన్నారు.

రైతు ఆధారిత విధానంగానే దీనికి ప్రభుత్వం రూపకల్పన చేసినట్లు సిఎం జగన్ తెలిపారు.ఆహార శుద్ధి రంగంలో మేక్ ఇన్ ఆంధ్రప్రదేశ్ మార్క్ స్పష్టంగా కనిపించాలనే ఉద్దేశంతో కొత్త విధానానికి రూపకల్పన చేసామని ఆ దిశలో చర్యలు సత్వరం జరగాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఉద్యానపంట సాగు, వాణిజ్యపంటల సాగును మార్కెట్ స్దితి గతులకు అనుగుణంగా ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. ఇందుకు వీలుగా నూతన ఆహారశుద్ధి విధానం అమల్లోకి వచ్చినందున రైతు భరోసా కేంద్రాలు ప్రాధమిక ప్రాసెసింగ్ కేంద్రాలుగా మారనున్నట్లు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమలు నైపుణ్యాభివృద్ధి సంస్థలు, ఆగ్రో ప్రాసెసింగ్ క్లస్టర్ల అభివృద్ధి, ఆహార న్యాణ్యతా పరీక్షకేంద్రాలు, విత్తన నిర్వాహణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో వ్యవసాయ, ఉద్యాన శాఖాధికారులు ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు.ప్రాసెసింగ్ రంగంలో మామిడి, అరటితో, చీనీ, బత్తాయిలతో పాటుగా టమోటోను ప్రోత్సహించాలన్నారు. ఉద్యాన రంగంలో అన్ని ఉత్పత్తులను ప్రాసెసింగ్ రంగంలోకి తీసుకుని రావడం వలన ≫2

'నాట్ బిఫోర్ మి'

# విచారణ నుంచి తప్పుకొన్న జడ్జి

## ఎంపి రఘురామ పిటిషన్

**విజయవాడ, నవంబరు8, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వంపై పలు ఆరోపణులు చేస్తూ వైకాంగ్రెస్ పార్టీ రెబెల్ ఎంపి కనుమూరి రామకృష్ణంరాజు దాఖలు చేసిన ప్రజావ్యాజ్యంపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. సిఎం జగన్.ఆయన బంధుగణం, వివిధ కంపెనీలకు రూ.కోట్లులో అనుచిత లబ్ది చేకూరులా వైకాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, రూపొందించిన పాలసీలపై సిబిఐ దర్యాప్తు కోరుతూ రఘురామ ఫిల్ వేసారు.

దీనిపై " నాట్ బీఫోర్‌మీ" అంటూ విచారణ నుంచి జస్టిస్ రఘునందనరావు తప్పుకున్నారు.ఈ పరిస్థితుల నడుమ రఘురామ ఫిల్ విచారణకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం రిజిస్ట్రీని ఆదేశించారు. నర్సాపురం నుంచి వైఎస్సార్సీ అభ్యర్థిగా లోక్‌సభ సభ్యునిగా గెలిచిన రఘురామ కృష్ణరాజు మూడేళ్లకుపైగా తన పార్టీపై ధ్వజమెత్తున్నారు. హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో పలు పిటిషన్లు వేసారు. తాజాగా ఆయన ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలుచేస్తూ పిటిషన్‌ను వేసారు.ఈ ≫2



బుధవారం 96వ పడిలోకి ప్రవేశించిన బిజెపి అగ్రనేత అద్వానీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ప్రధాని మోడీ

# అద్వానీకి 96 వసంతాలు

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ అగ్ర నేత, మాజీ ఉప ప్రధాని లాల్‌కృష్ణ అద్వాని (ఎల్‌కే అద్వాని) 96 వ సంవత్సరంలో అడుగుపెట్టారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌నాథ్‌సింగ్ ఢిల్లీలోని అద్వానీ నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు పలువురు కేంద్రమంత్రులు, పార్టీ సీనియర్‌నేతలు ఆయనను కలిసి శుభాకాంక్షలు చెప్పి ఆశీస్సులు అందుకున్నారు. 1927 నవంబరు 8న ఆయన జన్మించారు. బిజెపి వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరు. 2 లోక్‌సభస్థానాలున్న బిజెపిని కేంద్రంలో అధికారంలోకి తీసుకురావడంలో అద్వానీదే కీలక పాత్రగా చెప్పవచ్చు.

ఐఆర్ఆర్ కేసుపై

# ఎసిబి కోర్టులో విచారణ వాయిదా

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** ఇన్నర్ రింగ్ రోడ్డులో అక్రమాల చేసారన్న అభియోగాలపై చంద్రబాబుపై నమోదైన కేసులో విజయవాడ ఎసిబి కోర్టులో బుధవారం విచారణ జరిగింది.ఈ విచారణను ఈ నెల 29వ తేదికి వాయిదావేసింది.ఐఆర్ఆర్ కేసులో మాజీ మంత్రి పి.నారాయణ అక్రమాలకు పాల్పడ్డారని నేటి విచారణ సందర్భంగా సిఐడి పిటిషన్ వేసింది. ఐఆర్ఆర్ కేసు విచారణను ఎసిబి కోర్టు వాయిదా వేసింది.ఇక చంద్రబాబు స్కిల్ స్కామ్‌పై క్వాష్ పిటిషన్‌పై ఇప్పటికే సుప్రీం కోర్టు తీర్పు రిజర్వు చేసింది.ఈ తీర్పు నేడు వెలువడుతుందని చంద్రబాబు న్యాయవాదులు భావించారు. అయితే తీర్పు వెలువడలేదు. మరో పక్క ఈ నెల 9న చంద్రబాబు ఫైబర్‌నెట్ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్ విచారణ జరుగుతుంది. సుప్రీం కోర్టు చంద్రబాబు కేసుల విషయంలో వెలువరించే నిర్ణయాన్ని అనుసరించి కొన్నికేసుల్లో పిటి వారెంట్లుపై ఎసిబి కోర్టు విచారించే అవకాశం ఉంది.

ఆస్తుల కేసులో సిఎం జగన్‌కు

# తెలంగాణ హైకోర్టు నోటీసులు

## హరిరామజోగయ్య పిల్ విచారణ

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త :** ఆస్తుల కేసులో సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి.. తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను నాలుగు వారాలు వాయిదావేసింది. 2024లో ఎపి శాసనసభ ఎన్నికలు జరిగేలోగా జగన్‌పై నమోదైన కేసులను తేల్చాలని కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ)ని ఆదేశించాలని అభ్యర్థిస్తూ మాజీ ఎంపి, కాపు సంక్షేమ సంఘం నేత హరిరామ జోగయ్య దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్)ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ ఎన్‌వి శ్రావణ్‌కుమార్‌తో కూడిన ధర్మాసనం బుధవారం విచారించింది. పిటి షనర్ తరపు న్యాయవాది పోలిశెట్టి రాధాకృష్ణ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం ప్రజాప్రయోజన వ్యాజ్యంగా విచారించేందుకు అంగీకరించింది. పిల్‌గా నమోదు చేసి నంబరింగ్ ఇవ్వాలని రిజిస్ట్రీని ఆదేశించింది. జగన్‌తో పాటు సిబిఐని కూడా ప్రతివాదిగా చేర్చాలని ధర్మాసనం నోటీసులు జారీ ≫2

కోటంకలో పరువు హత్య 2లో

# వారికి సామాజిక న్యాయం తెలుసా?



## బస్సు యాత్రలో డిప్యూటీ సిఎం రాజన్నదొర

## వైఎస్సార్సీ, టిడిపి పాలనల మధ్యగల తేడాను ప్రజలు గమనించాలి : మంత్రి

**మెంటాడ (విజయనగరం జిల్లా), నవంబరు 8, ప్రభాతవార్త:** సామాజిక స్పృహ. సామాజిక న్యాయం అంటే ఏంటో టిడిపి నాయకులకి, జనసేన నాయకులకి తెలియదని డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర విమర్శించారు. ఈ కారణంగానే టిడిపి నాయకులు, జనసేన నాయకులు వైఎస్సార్సీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర గురించి అవహేళనగా మాట్లాడుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. బుధవారం విజయనగరం జిల్లా సాలూరు నియోజకవర్గ పరిధిలో వైఎస్సార్సీ సామాజిక సాధికార బస్సు యాత్ర జరిగింది. అంతకు ముందు మెంటాడ మండలం పోరాం గ్రామంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో రాజన్నదొర మాట్లాడుతూ టిడిపి పాలనకు, వైఎస్సార్సీ పాలనకు మధ్య ఉన్న తేడాని గమనించాలని ప్రజలకు సూచించారు. అంబేడ్కర్, జ్యోతిబా పూలే, జగ్జీవన్ రామ్, అల్లూరి సీతా రామరాజు, కొమురం భీం గురించి టిడిపి నాయకులు, జనసేన నాయకులకు తెలియదని ఆక్షేపించారు. వీళ్లందరి ఆశయాలు, ఆలోచనలకు అనుగుణంగా సిఎం జగన్ పరిపాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోని భగవద్గీత, బైబిల్,ఖురాన్ లాగా భావించబట్టే జగన్ హామీలన్నింటినీ నెరవేరుస్తున్నారని రాజన్నదొర స్పష్టం చేశారు. మ్యానిఫెస్టోలో పేర్కొన్న ఒక్క హామీని కూడా టిడిపి నెరవేర్చలేదని అపహాస్యం చేశారు. గతంలో ఇచ్చిన ఎన్నికల హామీలకే దిక్కులేదంటే తగుదునమ్మా అంటూ ఇప్పుడు మళ్లీ టిడిపి కొత్త హామీలతో జనంలోకి వస్తోందని ఎద్దేవా చేశారు.

వైఎస్సార్సీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ చేపట్టిన సామాజిక సాధికార యాత్ర విజయవంతంగా కొనసాగుతోందన్నారు. నాలుగున్నరేళ్ల వైఎస్సార్సీ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించేందుకు చేపట్టిన ఈ యాత్రకి ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభిస్తోందన్నారు. ఉత్తరాంధ్రా ప్రాంతానికి చెందిన వెనుకబడిన, బడుగు, బలహీన వర్గాలకు సామాజిక న్యాయం చెయ్యాలనేదే సిఎం జగన్ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే ఒక గిరిజనుడికి ఉప ముఖ్యమంత్రి పదవి లభించిందని, వెనుకబడిన వర్గాలకు చెందిన అనేక మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులయ్యారని మజ్జి శ్రీనివాసరావు ఈ సందర్భంగా ఉదహరించారు. విశాఖలో రాజధాని ఏర్పాటు, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ≫2

## ● ఇసుక కేసు

## చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై విచారణ

# 22కు వాయిదా



**విజయవాడ, నవంబరు8, ప్రభాతవార్తప్రతినిధి:** ఉచిత ఇసుక విధానం ముసుగులో అవినీతికిపాల్పడ్డారని, రాష్ట్ర ఖజానాకకు భారీగా నష్టం తెచ్చారంటూ సిఐడి విపక్షనేత నమోదు చేసిన కేసులో చంద్రబాబునాయుడు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. తదుపరి విచారణను ఈ నెల 22వ తేదికి వాయిదా వేసారు. ఈలోగా కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు సిఐడిని ఆదేశించింది.రాజకీయ కార్యకలాపాలకు తనను దూరంగా ఉంచాలని, న్యాయ విచారణ ప్రక్రియలో మునిగిపోయేలా చేయాలని, ఇతరత్రా తనను మానసికంగా వేధించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందని చంద్రబాబు తన న్యాయవాదుల ద్వారా దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌లో ఆరోపించారు.తనను ఇబ్బంది పెట్టడమే ప్రభుత్వ ఉద్దేశమని చంద్రబాబు తన పిటిషన్‌లో కోర్డుకకు వివరించారు. వైకాంగ్రెస్‌పార్టీ పాలనలో ఇసుక అక్రమాలు,అవినీతిపై తాను,ఇతర ప్రతిపక్షాలు కలిసి ప్రభుత్వాన్ని నిలదీస్తున్నామన్నారు. తమ నోళ్ల మూయించాలనే తమపై కేసు పెట్టారని తెలిపారు.ప్రభుత్వం ప్రతీకారానికి పాల్పడుతుందన్నారు.ఈ అంశాన్ని విచారిస్తామని, సిఐడి కౌంటరు దాఖలుచేయాలని హైకోర్టు ఆదేశించింది. ఇప్పటికే చంద్రబాబుకు అనారోగ్య కారాణాలతో స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మధ్యంతర బెయిల్‌లభించింది. నిన్న హైదారాబాద్‌లో ఆయనకు కంటి శస్త్ర చికిత్స జరిగింది.

**ఫైబర్‌నెట్ స్కామ్ కేసు సుప్రీంకోర్టులో విచారణ**

సిఐడి చంద్రబాబును నిందితునిగాపేర్కొంటూ కేసు నమోదు చేసింది..ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం చంద్రబాబు తన లాయర్లు ద్వారా సుప్రీం కోర్టును ఆశ్రయించారు.ఈకేసు విచారణను గతంలో సుప్రీంకోర్టు ఈ నెల 9కి వాయిదా వేసింది. గురువారం ఈ కేసు విచారణ జరుగాల్సి వుంది.ఈ కేసు కన్నా ముందు చంద్రబాబు స్కిల్ స్కామ్‌తో సహా వివిధ కేసుల్లో తనను అక్రమంగా చేర్చారంటూ సుప్రీం కోర్టులో వేసిన క్వాష్ పిటిషన్‌పై న్యాయ స్ధానం తీర్పును ప్రకటించే అవకాశం ఉంది.

‘దిశ’ యాప్ పేరుతో

# ఏదో దందా?

## పురుషుల మొబైల్స్‌లోకి ఎలా వెళ్తోంది?

## టిడిపి కార్యకర్తలపై 60 వేల తప్పుడు కేసులు

## పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్



**అమరావతి, నవంబరు 8, ప్రభాతవార్త ప్రతినిధి:** జగనాసుర పాలనలో మహిళలపై అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ ఆవేదన వ్యక్తం చేవారు.. తెచ్చిన దిశా చట్టానికి దిక్కూమొక్కూ లేదన్నారు. మహిళల భద్రత అంటూ సర్కారు తెచ్చిన దిశ యాప్ పేరుతో ఏదో దందా నడుస్తోందని పేర్కొన్నారు మహిళలు డౌన్‌లోడ్ చేసుకోవాల్సిన దిశ యాప్ పురుషుల మొబైల్‌లో బలవంతంగా డౌన్‌లోడ్ చేయించటం అనుమానాలకు తావిస్తోందని తెలిపారు. ఇదే విషయాన్ని ప్రశ్నించిన అనకాపల్లి జిల్లా రేగుపాలెంకు చెందిన సైనికుడు సయ్యద్ ఆలీముల్లాపై పోలీసులు గూండాల్లా దాడి చేయటం దారుణమని పేర్కొన్నారు. దేశభద్రత కోసం తన ప్రాణాలను ఫణంగా పెట్టే సైనికుడు, ఎపికి వస్తే ఆయన ప్రాణాలకు రక్షణలేని దుస్థితి నెలకొందని లోకేష్ వ్యాఖ్యానించారు.

**సైకో కళ్లల్లో ఆనందం కోసమే తప్పుడు కేసులు:**

తప్పుడు కేసులు బనాయించటంలో కొంతమంది పోలీసులు గిన్నిస్‌బుక్‌లో స్థానం కోసం పోటీ పడుతున్నట్టుగా కన్పిస్తోందని లోకేష్‌పేర్కొన్నారు. రొంపిచర్లకుచెందిన నరసరావుపేట నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాస రెడ్డిని సామాజిక మాధ్యమాల్లో పోస్టుల కేసు విచారణకంటూ తీసుకెళ్లి అక్రమ మద్యం కేసులో ఇరికించారని ఆరోపించారు.

గత నాలుగున్నరేళ్లుగా టిడిపి కార్యకర్తలు, నాయకులపై రాష్ట్రవ్యాప్తంగా 60వేల తప్పుడు కేసులు బనాయించారని దుయ్యబట్టారు. సైకో సిఎం కళ్లల్లో ఆనందం కోసం న్యాయదేవత కళ్లకు గంతలుకట్టి టిడిపి కేడర్‌ను ఇబ్బందుల పాల్జేస్తున్న కొంతమంది పోలీసులు త్వరలో మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని లోకేష్ పేర్కొన్నారు.

బస్సు దుర్ఘటన కేసు

# డ్రైవర్, డిపోమేనేజర్ సస్పెన్షన్

## మృతుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వోద్యోగాలివ్వడానికి హామీ




**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ బస్ స్టేషన్‌లో ఇటీవల జరిగిన ప్రమాద ఘటనలో మృతుల కుటుంబాల్లో ఒక్కొక్కరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించనున్నారు. ప్రభుత్వం ఈ ఘటన విషయంలో బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని నిర్ణయించింది. సిఎం జగన్ ఆదేశాలను అనుసరించి మృతుల కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియాను అందిస్తున్నారు. సిఎం ఆదేశాలకు అనుగుణంగానే మృతుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని విజయవాడ సెంట్రల్ తహసీల్దార్ వెన్నెల శ్రీను ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపారు. ప్రమాద ఘటనలో మృతురాలు మోతాని కుమారి కుమారుడు కిశోర్‌బాబుకు అతని అర్హతలను అనుసరించి క్లాస్-4 ఉద్యోమివ్వాలని ప్రతిపాదించారు.చనిపోయిన మరో చిన్నారి చెర్రీ తండ్రి ఎలిషాను ప్రభుత్వ డ్రైవర్‌గా మార్చాలని తహసీల్దార్ ప్రతిపాదన చేసారు.

ఎలిషా ప్రస్తుతం రాష్ట్రమంత్రి కారుమూరి నాగేశ్వర రావువద్ద ప్రైవేటు డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. ఆర్టీసీలోనే అవుట్ సోర్సింగ్ ≫2

# నేటినుంచి ‘వై ఆంధ్రా నీడ్స్ జగన్’ కార్యక్రమం

## గణనీయంగా పెరిగిన తలసరి ఆదాయం: సజ్జల

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో తలసరి ఆదాయం గణనీయంగా పెరిగిందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు.ఈ విషయంలో గత ప్రభుత్వ హయంలో 17వ స్ధానంలో ఉంటే, సిఎం జగన్ పాలనలో 9వ స్ధానంలో ఉన్నామన్నారు.కరోనా కారణంగా రెండేళ్ల ఆర్థిక సంక్షోభం ఏర్పడినా లక్ష్యాలకు అనుగుణంగా పని చేసామన్నారు.ఏ సంక్షేమ కార్యక్రమాన్ని ఆపలేదన్నారు.ఏపీలో ఈ నెల 9 నుంచి "వైఆంధ్రా నీడ్స్ జగన్" కార్యక్రమం ప్రారంభమవుతుంది. సిఎం జగన్ పాలనలో జరిగిన సంక్షేమం.అభివృద్ధిని ప్రజలకు ప్రజాప్రతినిధులు,ప్రభుత్వ యంత్రాంగం ప్రజల ముందు ఉంచుతుంది.సచివాలయాల ద్వారా జరిగిన అభివృద్ధిని ప్రజల ముందుపెడతారు.ఇది కదా అభివృద్ధి అంటే అని అధికార యంత్రాంగం ప్రజలకు నేరుగా వివరిస్తుంది.ఈ సందర్భంగా బుధవారం సజ్జల మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో గత నాలుగున్నర ≫2



బుధవారం డెహ్రాడూన్‌లోని రాజ్‌భవన్‌లో ఉత్తరాఖండ్ గవర్నర్ గుర్మిత్‌సింగ్, సిఎం పుష్కర్ సింగ్‌తో రాష్ట్రపతి ముర్ము

## ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహం

≫రైతు సాగుపై మరింత ఆసక్తి పెరుగుతుందన్నారు. దీనితో పాటు ఆర్థికంగా పరిపుష్టం కాగలమనే నమ్మకం, గ్యారెంటీని కలుగుతుందన్నారు. రైతుకు ఆ దిశలో భరోసాను ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.వ్యవసాయరంగాన్ని మనం ప్రధాన ఆర్థికవనరుగా భావిస్తున్న దశలో రైతులకు అత్యంత ప్రయోజనాన్ని కలిగించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో తాజా పరిస్థితులు, ఇతరంశాలపైన ఆయన అధికారులనుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు.ఆయా పథకాలను అమలు చేసే క్రమంలో అనుసరించాల్సిన విధానాలపై పలు మార్గదర్శకాలు, సూచనలు చేసారు.రైతులకు అవసరమైన పనిముట్లును రైతుభరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తోందన్నారు.రైతుల అవసరాలకు అనుగుణంగా ఇవి అందుబాటులో ఉంటాయన్నారు. తమ ప్రభుత్వం ఆహారశుద్ధిరంగంలో తీసుకుని వస్తున్న విధానాల వలన టమోటో సహా ఆయా పంటల్లోటులకు నష్టాలు లేని పరిస్థితులు ఏర్పడనున్నాయన్నారు. రైతులు మార్కెట్ ఆటుపోటులను తట్టుకునే దిశలో చర్యలు చేపట్టామన్నారు.ఇందుకు సంబంధించి తాము అమలులోకి తెచ్చిన పాలసీకి మంచి స్పందన లభిస్తుందన్నారు. చిరుధాన్యాలకు మార్కెటింగ్‌ను కల్పించే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా చిరుధాన్యాలను అందించే దిశలో చర్యలు తీసుకున్నామన్నారు.



ఆగ్రాలోని తాజ్‌మహల్ వద్ద యమున ఒడ్డున పేరుకుపోయిన చెత్తా చెదారం. అదే వాయు కాలుష్యానికి కారణం

# రాష్ట్రంలో ఎన్నికల సంఘం ఆదేశాలు బేఖాతరు

## ప్రజల విజ్ఞప్తులు బుట్టదాఖలు

### దొంగ ఓట్లు, అర్హుల పేర్లు తొలగింపుపైనే ప్రభుత్వం దృష్టి

### ఎన్నికల కమిషన్‌ను కలిసిన అనంతరం మీడియాతో అచ్చెన్నాయుడు

**అమరావతి, నవంబరు 8, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్నికల ప్రధానాధికారి ఆదేశాలను కలెక్టర్లు, కిందిస్థాయి అధికారులు ఖాతరుచేయటం లేదని, ప్రతిపక్షాలు, ప్రజల విజ్ఞప్తులను కూడ బుట్టదాఖలు చేస్తున్నారని టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడుతోపాటుపార్టీ శ్రేణులు బుధవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్రఎన్నికల కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అధికార పార్టీ అండతో తప్పులు చేస్తున్న క్రిందిస్థాయి ప్రభుత్వ సిబ్బంది, వాలంటీర్లు, సచివాలయ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల ప్రధానాధికారిని కోరారు. చాలా చోట్ల జిల్లా కలెక్టర్లు, ఎలక్షన్ కమిషనర్ ఆదేశాలను అమలు చేయటం లేదని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఎన్ని ఆదేశాలు ఇచ్చారు. ఎన్ని అమలయ్యాయి.. తప్పుచేసిన వారిపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే అంశాలపై దృష్టిపెట్టి కఠినంగా వ్యవహరించాలని రాష్ట్రఎన్నికల ప్రధానాధికారిని కోరారు. ఈబృందంలో టిడిపి నేతలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎంఎ షరీఫ్, వర్ల రామయ్య, పరుచూరి అశోక్‌బాబు, పిల్లి మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు.. ప్రజలు వైఎస్సార్సీ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని పసిగట్టిన జగన్‌రెడ్డి అతని ప్రభుత్వం ఓటర్ల జాబితాలో అవకతవకలకు తెరలేపిందని, దొంగ ఓట్లుసృష్టించటం, అర్హుల ఓట్లు తొలగించటం అనే తంతుని నిరంతరం కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రత్యేకంగా దొంగఓట్ల కోసమే జగన్‌రెడ్డికి వలంటీర్లు, సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసినట్టు కన్పిస్తోందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటైన్నాటి రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా ఉపాధ్యాయులు, కొందరు ప్రభుత్వాధికారులు ఎన్నికల వ్యవస్థలో కీలకంగా పనిచేసేవారన్నారు. కానీ జగన్‌రెడ్డి ఒక దురుద్ధేశంతో వలంటీర్, సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. ఆ వ్యవస్థలు ఎన్నికల ప్రక్రియలో వేలు పెట్టటం, ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడటం రివాజుగా మారిందన్నారు. ఈ మాట ఏం అనటం లేదని, అన్ని పార్టీలు, ప్రజలే అంటున్నారని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మీడియాలో వచ్చే కథనాలు కూడ ప్రజల అభిప్రాయాన్ని ధృవీకరిస్తున్నాయని తెలిపారు.

**విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో చెట్టుకి ఓటుహక్కు కల్పించారు:** విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ఒక చెట్టుని ఓటర్ల జాబితాలో ఓటు హక్కు ఉన్న వ్యక్తిగా ఈ ప్రభుత్వం చిత్రీకరించిందన్నారు. ఒక్కో వ్యక్తికి మూడు, నాలుగుచోట్ల దొంగఓట్లు కల్పించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. సాధారణ వ్యక్తులకు కాదు, ఏకంగా ప్రభుత్వ పెద్దలు, మంత్రులుగా ఉన్నవారికి రెండు, మూడు చోట్ల ఓట్లు ఉన్నాయన్నారు. అనిల్‌కుమార్ ఎవరో ఈ ప్రభుత్వానికి, అధికారులకు తెలియదా? అనిప్రశ్నించారు. ఇలాంటి అనైతిక పద్ధతుల్లో మరీ ముఖ్యంగా కేవలం దొంగ ఓట్లతోనే వచ్చేఎన్నికల్లో గెలవాలని జగన్‌రెడ్డి విశ్వప్రయత్నాలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

**ప్రతిపక్షాల విజ్ఞప్తులు, ఎన్నికల సంఘం ఆదేశాలు జిల్లా కలెక్టర్లు, అధికారులు బుట్టదాఖలు:** ఎప్పటికప్పుడు ఎన్నికల ప్రక్రియలోజరిగే తప్పులు, ఓటర్ల జాబితాకు సంబంధించిన తప్పుల్ని స్థానికంగా ఉండే జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్తున్నామని, వారు స్పందించకపోతే ఎపుడూ వీల్లేత అపుడు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను కలుస్తున్నామని తెలిపారు. కానీ పైస్థాయి నుండి వచ్చే ఆదేశాలను జిల్లా కలెక్టర్లు బుట్టదాఖలు చేస్తున్నారని తెలిపారు. దొంగ ఓట్లు, అర్హుల ఓట్లు తీసివేత దానికి సంబంధించిన ఆధారాలతోసహా కలెక్టర్లకు ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవటం లేదన్నారు.



**రాష్ట్రవ్యాప్తంగా 11 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో** ఓట్ల సమస్యలకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా 11 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటే,వాటిని పరిష్కరించకుండా మరలా కొత్త ఫామ్6, ఫామ్7, ఫామ్ 8 ఇతర ఇవరాలు అడగటం సరికాదన్నారు. కొత్త ఓటర్ల చేర్పులు, చనిపోయినవారి ఓట్లు తొలగించటం అదేవిధంగా ఓటర్ల జాబితాను సరిచేయటం అనేది ఎన్నికల ప్రక్రియలో చాలా కీలకమని అన్నారు.. గతంలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వెరిఫికేషన్ చేసినపుడు పైన చెప్పిన మూడు అంశాలకు సంబంధించి అధికారులు, బిఎల్ఓలు ఓటర్ల నుంచి సమాచారం సేకరించేవారన్నారు. కానీ గత నెలలో ఎన్నికల కమిషన్ విడుదల చేసిన డ్రాఫ్ట్ఓటర్ లిస్ట్ చూశాక ఆ సమాచారంపై క్షేత్ర స్థాయి సిబ్బంది ఎలాంటి చర్యలు తీసుకోలేదని అర్థమైందన్నారు.. ఫామ్6,ఫామ్7,ఫామ్8 వివరాలు ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో కన్పిస్తున్నాయి గానీ, ఓటర్ల జాబితా సవరణలో వాటికి సంబంధించిన మార్పులు,చేర్పులు కన్పించటం లేదన్నారు.. 2లక్షల 9వేల ఫామ్6 దరఖాస్తు చేస్తే, ఆ వివరాలు ఎన్నికల కమిషనప్ వెబ్‌సైట్‌లో నమోదయ్యాయని అన్నారు.కానీ క్షేత్రస్థాయిలో వాటికి సంబంధించిన ఓటర్ల చేర్పుల ప్రక్రియ జరగలేదన్నారు. అలాగే ఫామ్ 7 దరఖాస్తులు 5.58 లక్షలు ఇచ్చామని, ఓటర్ల జాబితాలో సవరణలుసూచిస్తే, ఫామ్ 8 దరఖాస్తులు 7.18 లక్షల వరకు ఎన్నికల కమిషన్‌కు అందించామన్నారు.

## తుమ్మల ఇంట్లో పోలీస్ సోదాలు

**ప్రభాతవార్త ఖమ్మం, నవంబరు 8 :** ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు నివాసంలో బుధవారం పోలీసులు సోదాలు నిర్వహించారు. నగరంలోని గొల్లగూడెంలో తొలుత పోలీసులు ఈ సోదాలు జరిపారు. అనంతరం బైపాస్‌రోడ్‌లోని శ్రీసిటీలో కూడా ఏకకాలంలో వరుస సోదాల పరంపర కొనసాగింది. ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు ఉదయం తుమ్మల తన నివాసం నుంచి వెళ్లిపోయారు. ఆయన వెళ్లిన అనంతరం పోలీసులు తుమ్మల ఇంట్లోకి వచ్చారు. ఆ సమయంలో ఇంట్లో తుమ్మల సతీమణితో పాటు కొందరు అనుచరులు ఉన్నారు. తుమ్మల ఇంట్లో పెద్ద ఎత్తున డబ్బులు, ఓటర్లను ప్రలోభపెట్టే వస్తువులు ఉన్నట్లు వచ్చినఫిర్యాదు మేరకు ఈ తనిఖీలు చేసినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఎలాంటి డబ్బు, ఇతర వస్తువులు లభించలేదని సమాచారం. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ రాష్ట్ర రవాణాశాఖ మంత్రి, ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రజాస్వామ్యం అంటే మరిచిపోయి చిల్లర పనుల కోసమే ఇలాంటి పనులు చేయిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాజకీయంగా తనను ఎదుర్కోలేక చివరి ప్రయత్నంగా పోలీసులను వాడుకుంటున్నారని మంత్రి హోదాలో డిపాజిట్ కోసమే ఇలాంటి కుయుక్తులు పన్నుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి పువ్వాడ హయాంలో ఖమ్మంలో ప్రజాస్వామ్యం అంతా మరచిపోయారని ఓటమి భయాందోళన ఆవేశంతో ఇలాంటి కుట్రలు కుయుక్తులు ఎత్తుగడలకు పాల్పడుతున్నారని పోలీసులు కూడా ఎందుకు సహకరిస్తున్నారో అంతుపట్టడం లేదన్నారు. కేసీఆర్ లాంటివాడే తన ముందు బచ్చా అని, మంత్రి అజయ్ స్థాయి ఏంటో అర్థం చేసుకోవాలన్నారు. తన ఇంట్లో సోదాలు చేసినంత మాత్రాన తాను తనతోపాటు కార్యకర్తలు కూడా బెదరరని ఈ ఎన్నికల్లో మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు.

## కోటంకలో పరువు హత్య

**గార్లదిన్నె, నవంబరు 8 ప్రభాతవార్త :** అనంతపురంజిల్లా గార్లదిన్నె మండల పరిధిలోని కోటంక గ్రామంలోని కోమల(17) పరువు హత్యకు గురైంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కోమల అదే గ్రామానికి చెందిన రమణ రెండు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. ప్రేమ విషయం తెలియడంతో కోమల తల్లిదండ్రులు అంజప్ప, ఎర్రితాతలు, కూతురు ప్రేమను మానుకోమని హెచ్చరించినా, మానుకోకపోవడంతో మంగళవారం సాయంత్రం కొడుకు రాముతో ముగ్గురు కలిసి ఉరివేసి హత్య చేసినట్లు పోలీసులకు తెలియజేసి స్టేషన్‌లో లొంగిపోయినట్లు తెలియజేశారు. సంఘటనా స్థలానికి సిఐ అస్రార్ బాషా, గార్లదిన్నె పోలీస్ సిబ్బంది చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు వారు తెలియజేశారు.

## తప్పుకొన్న జడ్జి

≫పిటిషన్ నేడు విచారణకు రాగా న్యాయమూర్తి జస్టిస్ రఘునందనరావు విచారణ పరిధి నుంచి తప్పుకున్నారు. రఘురామకృష్ణరాజు ఇంకా వైఎస్సార్సీ లోనే కొనసాగుతున్నప్పటికి విపక్ష టిడిపి సానుభూతి పరునిగా ఉన్నారు.ఈ కేసు విచారణ మరో వారంలోపు నూతన బెంచి విచారించే అవకాశం ఉందంటున్నారు. సిఎం జగన్ ఆయన బంధు గణం ప్రభుత్వపరంగా అవినీతికి పాల్పడుతున్నారని రఘురామ ఆరోపిస్తున్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:08/11/23

DAY - SINGAM SERIES Dr No:212
1st Prize Rs.100000/- 214123
2nd Prize Rs.7000/- 89539
3rd Prize Rs.3500/-
08468 18397 39857 43346 46344
55185 65550 76102 85834 93130
4th Prize Rs.200/-
0207 0592 2000 2275 4361 4372 5342
6121 8330 9315
5th Prize Rs.100/-
0273 0510 2860 5576 5691 6023 7705
7992 9036 9609
6th Prize Rs.50/-
0052 1311 3011 4775 6055 7341 8571
0090 1447 3042 4920 6186 7589 8624
0093 1570 3324 5035 6382 7609 8689
0185 1662 3395 5051 6662 7642 8868
0199 1714 3541 5296 6690 7724 8946
0530 1716 3748 5363 6749 7733 9127
0556 1976 3967 5379 6752 7746 9456
0682 2041 4050 5488 6766 7767 9470
0685 2109 4114 5519 6831 7847 9737
0722 2144 4145 5528 6880 7850 9797
0790 2145 4149 5800 7148 7938
0844 2287 4170 5809 7209 7946
1127 2380 4485 5900 7248 8009
1159 2406 4592 5928 7275 8235
1212 2641 4683 5990 7312 8461

DAY - KUIL SERIES Dr No:212
1st Prize Rs.100000/- 126709
2nd Prize Rs.7000/- 35733
3rd Prize Rs.3500/-
02652 06692 10367 21197 41215
44352 50696 56958 58768 63530
4th Prize Rs.200/-
1185 1423 2347 3036 3460 4331 5342
5486 9234 9458
5th Prize Rs.100/-
3216 3367 4756 5206 5650 6496 7135
8714 9556 9805
6th Prize Rs.50/-
0038 1206 2648 4874 6762 7744 8991
0200 1459 2826 4955 6821 7820 9119
0273 1547 2947 5215 6837 8006 9171
0308 1671 2997 5251 6948 8021 9518
0314 1690 3106 5280 7067 8027 9536
0685 1792 3189 5382 7108 8044 9645
0743 1913 3439 5402 7334 8147 9769
0808 1975 3913 5424 7403 8333 9784
0894 2091 4041 5646 7457 8378 9915
0921 2158 4089 5709 7600 8408 9992
0923 2205 4376 5776 7603 8510
0947 2217 4404 5867 7605 8633
1109 2228 4463 6216 7622 8696
1125 2484 4510 6491 7680 8801
1129 2613 4710 6536 7730 8837

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:08/11/23

DAY - ROSA SERIES Dr No:212
1st Prize Rs.100000/- 325978
2nd Prize Rs.7000/- 56528
3rd Prize Rs.3500/-
00948 01462 06504 23251 29970
31317 41508 59685 86221 87795
4th Prize Rs.200/-
1925 2641 4485 5171 5265 5648 8411
8766 8824 9276
5th Prize Rs.100/-
1618 1945 2502 5103 6853 7600 8565
8951 9231 9941
6th Prize Rs.50/-
0006 1735 3183 4909 6365 7877 8888
0012 1752 3394 5121 6402 7887 8972
0076 1787 3405 5153 6522 7929 8993
0119 1821 3457 5175 6549 8053 9026
0267 1879 3535 5312 6567 8081 9056
0303 1960 4122 5342 6709 8095 9223
0344 2116 4239 5517 7200 8139 9455
0379 2138 4258 5528 7237 8170 9546
0506 2257 4312 5602 7346 8194 9553
0598 2504 4351 5718 7457 8283 9752
1149 2725 4454 5737 7512 8321
1301 2771 4467 6042 7679 8571
1342 2776 4514 6142 7731 8603
1608 2999 4571 6232 7754 8639
1694 3172 4894 6277 7829 8739

DAY - DEAR SERIES Dr No:212
1st Prize Rs.100000/- 273856
2nd Prize Rs.7000/- 70147
3rd Prize Rs.3500/-
03995 04894 05035 28049 37160
50008 59140 80140 96882 97590
4th Prize Rs.200/-
0020 2653 3472 4918 7045 8222 8619
8838 9195 9898
5th Prize Rs.100/-
1087 1268 2125 3642 4054 4094 5702
5916 8213 8438
6th Prize Rs.50/-
0210 1855 3457 4248 5950 8033 9312
0581 1975 3471 4295 5959 8037 9374
0741 2082 3532 4343 5964 8157 9608
0778 2236 3554 4491 6053 8307 9614
0792 2293 3588 4515 6215 8327 9669
1063 2452 3620 4651 6702 8346 9725
1084 2479 3774 4666 6723 8410 9760
1242 2657 3801 5148 6870 8528 9782
1280 2768 3860 5214 6951 8614 9858
1352 2817 3991 5228 7168 8683 9983
1414 2867 4070 5424 7257 8774
1623 2898 4078 5525 7509 8795
1743 2903 4157 5820 7555 9000
1776 3062 4167 5835 7817 9166
1837 3229 4212 5883 7963 9278

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:08/11/23

DAY - THANGAM SERIES Dr No:212
1st Prize Rs.100000/- 542263
2nd Prize Rs.7000/- 99810
3rd Prize Rs.3500/-
05068 09984 11764 11812 18818
36472 48078 53241 76017 99801
4th Prize Rs.200/-
0034 1476 1738 2266 2411 2459 3726
4478 7201 7630
5th Prize Rs.100/-
0294 0873 1399 2534 3057 3370 4692
4825 5286 7220
6th Prize Rs.50/-
0042 1253 2957 4115 6051 7597 8564
0087 1304 3082 4190 6116 7638 8742
0101 1307 3137 4486 6397 7724 8927
0280 1331 3220 4490 6516 7755 9143
0414 1396 3379 4633 6539 7847 9148
0451 1603 3570 4642 6613 7881 9204
0539 1687 3580 4705 6650 8011 9208
0626 1961 3603 4891 6791 8146 9792
0669 1991 3657 4966 6799 8159 9830
0824 2177 3720 5064 6864 8189 9871
1021 2194 3755 5280 7060 8197
1159 2375 3848 5381 7221 8239
1178 2442 3854 5418 7327 8335
1216 2741 4030 5628 7351 8420
1245 2953 4052 5705 7426 8512

DAY - VAIRAM SERIES Dr No:71
1st Prize Rs.50000/- 984260
2nd Prize Rs.7000/- 78656
3rd Prize Rs.3500/-
03804 04114 06490 15254 32205
32923 36431 47938 61040 93105
4th Prize Rs.200/-
0616 2995 3823 5577 6922 7364 8152
8481 9535 9713
5th Prize Rs.100/-
1320 1569 3660 4233 4786 5405 5762
6912 7109 8513
6th Prize Rs.50/-
0196 1933 3247 4956 6443 7792 9256
0730 2033 3249 5097 6466 7933 9280
0797 2160 3710 5146 6662 8070 9351
0811 2281 3726 5193 6762 8211 9358
1002 2290 3735 5194 6811 8229 9414
1017 2418 3979 5227 6887 8298 9544
1032 2498 4144 5323 6888 8319 9577
1144 2605 4169 5340 6891 8623 9740
1168 2610 4249 5437 6941 8726 9881
1176 2744 4277 5452 7076 8937 9930
1255 2954 4391 5721 7106 9086
1541 3080 4407 5767 7407 9137
1581 3112 4556 5971 7588 9154
1755 3175 4878 6167 7589 9165
1781 3203 4952 6417 7629 9236

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:08/11/23

DAY - NALLANERAM SERIES Dr No:212
1st Prize Rs.50000/- 414304
2nd Prize Rs.7000/- 62830
3rd Prize Rs.3500/-
39565 47800 53518 69336 69507
80050 80720 81547 81927 95821
4th Prize Rs.200/-
1680 2182 3039 4249 6306 6527 8571
9692 9863 9865
5th Prize Rs.100/-
0039 1837 4248 4392 4584 4589 4699
7437 7933 8640
6th Prize Rs.50/-
0052 1860 3425 4721 6109 7331 9365
0091 1880 3469 4812 6166 7470 9409
0220 1944 3582 4813 6187 7635 9417
0373 2042 3896 4858 6276 7656 9489
0744 2512 3902 4872 6447 7839 9598
0815 2628 3970 4953 6507 8033 9715
0888 2667 4001 5184 6513 8116 9751
0990 2767 4223 5231 6592 8358 9779
1136 2886 4228 5264 6868 8623 9818
1240 2910 4438 5269 6872 8637 9933
1389 3026 4549 5335 6876 8721
1419 3208 4553 5514 6970 8950
1423 3270 4563 5523 7067 9021
1492 3274 4674 5571 7176 9142
1624 3361 4686 5913 7200 9171

DAY - MANI SERIES Dr No:71
1st Prize Rs.50000/- 816224
2nd Prize Rs.7000/- 84853
3rd Prize Rs.3500/-
01775 13809 15823 16349 28496
42555 46888 61850 66603 76632
4th Prize Rs.200/-
0125 3107 3391 4405 4735 6080 7714
7888 8208 8434
5th Prize Rs.100/-
0897 1727 1786 5078 5163 6620 7484
8012 8086 9599
6th Prize Rs.50/-
0038 2007 3261 4319 5832 7168 8258
0194 2022 3365 4577 5845 7235 8597
0372 2223 3384 4632 5878 7269 8603
0595 2339 3480 4688 5879 7415 8777
0597 2438 3641 4978 5891 7435 9014
0639 2547 3661 5059 5892 7604 9072
1007 2579 3685 5107 6212 7719 9100
1045 2600 3714 5112 6310 7754 9366
1307 2711 3782 5149 6509 7796 9435
1347 2717 3882 5231 6661 7827 9576
1396 2745 4020 5335 6800 7972
1453 2873 4076 5402 6833 8003
1552 3023 4094 5517 6900 8010
1807 3049 4122 5610 7034 8017
1929 3135 4145 5638 7145 8102

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:08/11/23

DAY - KUMARAN SERIES Dr No:212
1st Prize Rs.50000/- 647445
2nd Prize Rs.7000/- 36181
3rd Prize Rs.3500/-
12021 16298 30786 40217 60300
63712 68445 75147 75299 95426
4th Prize Rs.200/-
0533 0594 1701 2617 5421 5935 8039
8728 8770 8911
5th Prize Rs.100/-
0392 1237 1867 2682 3521 4628 4894
7747 8179 9424
6th Prize Rs.50/-
0014 1691 2904 4009 5593 7514 8969
0030 1732 2991 4057 5708 7853 9003
0110 2078 3131 4064 5873 8219 9130
0305 2110 3147 4224 5879 8238 9143
0474 2283 3160 4281 5924 8348 9479
0514 2302 3325 4417 6079 8354 9524
0530 2368 3342 4437 6469 8408 9707
0700 2396 3430 4692 6522 8428 9745
0854 2425 3491 4700 6576 8433 9769
0978 2595 3512 4764 6683 8482 9966
1133 2633 3532 4807 6730 8517
1167 2661 3546 4812 6882 8801
1295 2690 3672 5216 6945 8818
1357 2781 3770 5244 6965 8865
1615 2858 3816 5527 7059 8959

DAY - VISHNU SERIES Dr No:212
1st Prize Rs.50000/- 746897
2nd Prize Rs.7000/- 38175
3rd Prize Rs.3500/-
16514 40904 42850 45849 48673
52296 58665 76435 82652 91326
4th Prize Rs.200/-
3116 3464 3971 4206 4306 4601 5007
5842 7907 8899
5th Prize Rs.100/-
0774 1310 1841 3566 3832 4269 4901
7070 7655 9063
6th Prize Rs.50/-
0271 1078 3191 4549 5871 7344 8460
0287 1082 3277 4606 5893 7347 8547
0337 1342 3394 4664 5969 7506 8572
0386 1652 3571 4702 6168 7520 8949
0395 1718 3593 4759 6184 7597 9214
0411 1746 3606 4846 6197 7682 9393
0473 1776 3694 4857 6230 7835 9777
0518 1879 3961 4895 6292 7884 9908
0608 2031 4077 5240 6304 7954 9982
0630 2174 4110 5312 6423 8035 9997
0654 2351 4153 5363 6564 8217
0687 2445 4155 5369 6786 8227
0837 2848 4156 5488 6915 8339
0851 3035 4397 5511 6931 8418
0991 3095 4476 5553 7177 8422

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:08/11/23

SWARNALAXMI SERIES Dr No:212
1st Prize Rs.50000/- 685310
2nd Prize Rs.7000/- 52632
3rd Prize Rs.3500/-
17334 28211 28968 39145 39702
41567 63122 74606 85816 96217
4th Prize Rs.200/-
4248 4809 6457 6649 6680 7147 7937
9121 9237 9577
5th Prize Rs.100/-
2105 3518 3809 4282 4412 6122 6511
6604 7505 7577
6th Prize Rs.50/-
0055 2038 3161 4286 6458 7870 9681
0362 2087 3225 4321 6508 7882 9704
0386 2117 3245 4481 6524 7911 9717
0629 2268 3408 4990 6756 8019 9752
0662 2467 3511 5017 6774 8193 9773
0769 2578 3533 5083 6854 8204 9874
0890 2597 3593 5400 7204 8566 9878
0944 2651 3614 5401 7330 8614 9915
1203 2690 3630 5655 7425 8639 9922
1256 2818 3636 5713 7464 8887 9986
1322 2829 3774 5791 7517 9234
1340 2830 3911 5928 7601 9483
1411 2837 4080 6083 7605 9564
1706 2838 4139 6345 7655 9608
2035 3103 4165 6422 7794 9625

DAY - LION SERIES Dr No:71
1st Prize Rs.50000/- 816242
2nd Prize Rs.7000/- 27155
3rd Prize Rs.3500/-
16515 27674 38103 49105 49836
51605 62951 73525 84263 95181
4th Prize Rs.200/-
0146 0853 2482 2840 2929 4219 4935
7929 9747 9794
5th Prize Rs.100/-
0985 1396 2677 3848 4784 7920 8285
8436 8984 9245
6th Prize Rs.50/-
0020 1929 3219 4658 6557 8111 9454
0179 2135 3365 4688 6574 8123 9502
0197 2157 3685 4721 6769 8420 9567
0739 2531 3787 4868 6903 8502 9615
0990 2587 3805 4921 6952 8650 9633
1013 2623 4048 4966 6994 8695 9725
1146 2635 4083 5168 7070 8838 9808
1206 2775 4226 5249 7256 8894 9845
1483 2789 4238 5546 7461 8953 9921
1523 2878 4239 5697 7545 9005 9977
1528 2881 4252 5912 7766 9010
1566 2954 4407 6086 7850 9090
1819 2979 4428 6115 7868 9225
1865 3024 4502 6443 8063 9401
1899 3031 4512 6490 8098 9433

## 'వై ఆంధ్రా నీడ్స్ జగన్' కార్యక్రమం

≫ఏళ్ల పాలన గమనిస్తే అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. రాష్ట్రానికి సంపూర్ణ అభివృద్ధి కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు స్వాగతిస్తున్నారన్నారు. వారిని మరింతంగా అభివృద్ధి చేసేందుకు 2019లో ఎపి జిఎస్‌డిపి 22వ స్దానంలో ఉందన్నారు. గత 2021-22 ఆర్థిక సంవత్సరంలో జాతీయస్దాయిలో రాష్ట్రం దేశంలో జీఎస్‌డీపీలో ప్రదమ స్దానంలో చేరిందన్నారు. 22-23 ఆర్థిక సంవత్సరంలోను రాష్ట్రం జాతీయ స్దాయిలో తన ఉనికిని బలీయంగా చాటుకుందన్నారు. విద్య, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. రూ16,500 కోట్లతో ప్రభుత్వ బడుల రూపురేఖలు మార్చామని తెలిపారు. వ్యవసాయంలో ఒకప్పుడు 27వ స్థానంలో ఉంటే ఇప్పుడు దేశంలో 6వ స్దానంలో రాష్ట్రం ఉందన్నారు. వృద్దిరేటు 8శాతం సాధించామన్నారు, తలసరి ఆదాయంలో ప్రస్తుం9వ స్దానంలో ఉన్నామన్నారు.."వైఆంధ్రా నీడ్స్ జగన్" కార్యక్రమం అన్నారు. రాష్ట్రంలోని 87శాతం కుటుంబాలకు సంక్షేమాన్ని అందించామన్నారు. ఎక్కడా లంచాలకు తావులేదన్నారు. వివక్షకు చోటులేదన్నారు. మనం అమలు చేసిన ప్రతీ కార్యక్రమం ఒక విప్లవమన్నారు. దైర్యంగా ప్రతి ఇంటికి వెళ్లి అడగడం ఒక చరిత్ర అన్నారు. ఎన్నికల తరువాత కూడా ఎప్పుడూ ఎమ్మెల్యేలు ప్రజల మధ్య లోనే ఉన్నారు, వైఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని మనం ప్రజలకు మరింత మంచి చేయడానికి తీసుకుని వస్తున్నామన్నారు. నవంబర్ 1 నుంచి వై ఎపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని చేపడతామన్నారు. ఈ కార్యక్రమం డిసెంబరు 10 వరకు కొనసాగుతుంది. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గ్రామస్దాయిలోకి తీసుకు వెళ్ళాలన్నారు,.మండల స్దాయి నేతలు సచివాలయాలను సందర్శించాలన్నారు, రాష్ట్రంలో జరిగిన మంచి గురించి ప్రజలకు చెప్పాలన్నారు. పేదవాడి గురించి ఆలోచించే ప్రభుత్వం సిఎం జగన్‌దన్నారు,,జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అడ్డుకోవాలని విపక్షాలు ప్రయత్నించి బొక్కబోర్లా పడ్డాయ న్నారు. చంద్రబాబు అవినీతి విశ్వరూపం ప్రజలు గుర్తించారన్నారు.

## డిపోమేనేజర్ సస్పెన్షన్

≫ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న మరో మృతుడు యడ్లపల్లి వీరయ్య సోదరీమణులు స్వప్న, విజయరాణిల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగమివ్వాలని తహసీల్దార్ ప్రతిపాదించారు. ఇక ప్రమాద ఘటనపై విచారణ జరిపిన కమిటీ ప్రమాదానికి తగిన శిక్షణ లేకుండా డ్రైవర్ ప్రకాశం బస్సు నడిపినందునే ఈ దుర్ఘటన జరిగిందని ఆరోపించింది. ఆయనకు ఆటోగేర్ సిస్టమ్ బస్సు నడపడంలో తగిన శిక్షణ లేదని ఆరోపించింది. ఈ విషయాన్ని గుర్తించని ఆటోనగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రవీణ్‌కుమార్, అసిస్టెంట్ మేనేజర్ వివి లక్ష్మి నివేదికలో స్పష్టం చేసింది. ఈ నివేదికను అనుసరించి డ్రైవరుతో సహా ఇద్దరు అధికారులు సస్పెండయ్యారు. మరోపక్క ప్రమాద ఘటన రోజు ప్రాథమిక విచారణ ఆర్టీసీ సంస్థ ఎండి ద్వారకా తిరుమలరావు ఈ ప్రమాదానికి గురైన డ్రైవరుకు 62ఏళ్లవారని, అనుభవం కలిగిన వారని ప్రమాదం ఎందుకు జరిగిందో విచారిస్తామని చెప్పడం విశేషం!

## హైకోర్టు నోటీసులు

≫చేసింది. ఇంతకు మునుపు సాంకేతిక కారణాలతో పిల్‌గా పరిగణించలేమని రిజిస్ట్రీ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ విషయమై తుది నిర్ణయం తీసుకోవాలని సిజె ధర్మాసనం ముందుంచింది. ధర్మాసనం సూచించిన సాంకేతిక అంశాలతో మార్పులు చేస్తూ హరిరామజోగయ్య మళ్లీ పిటిషన్ వేశారు. ఈ పిల్‌పై ఈ రోజు విచారణ జరిగింది. జగన్‌పై సిబిఐ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, మరోమారు శాసనసభ ఎన్నికలకు వెళుతున్నారని, ఆయనపై నమోదైన కేసుల విచారణలో జాప్యం జరుగుతోందని విచారణ వేగవంతం అయ్యేలా సిబిఐని ఆదేశించాలని పిల్‌లో జోగయ్య కోర్టుకు నివేదించారు.

ప్రజాప్రతినిధులపై దాఖలైన కేసులను వీలైనంత త్వరగా తేల్చాలని సుప్రీంకోర్టు గతంలో వెలువరించిన కేసుల విషయాన్ని ప్రస్తావించారు. జగన్‌పై నమోదైన కేసులను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.

## న్యాయం తెలుసా?

≫వైద్య కళాశాలల ఏర్పాటు కూడా ఇందులో భాగమేనన్నారు. భోగాపురం విమానాశ్రయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఇది పూర్తయితే వందలాది మంది యువతకి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు.

వైఎస్సార్సీ అరకు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్ రాజు మాట్లాడుతూ సామాజిక న్యాయం సాధించిన ఘనత ఒక్క సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. జగన్ అనుసరించిన సామాజిక న్యాయం వల్లనే వెనుకబడిన వర్గాలకు చెందిన ఎంతో మంది నామినేటెడ్ పదవులు, రాజకీయ పదవులు పొందారని, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులుగా అయ్యారని పేర్కొన్నారు. వైఎస్సార్సీ ఉత్తరాంధ్రా ఇన్‌ఛార్జ్ వైవీ సుబ్బారెడ్డి, కురుపాం, గజపతినగరం ఎమ్మెల్యేలు పాముల పుష్పశ్రీ వాణి, బొత్స అప్పల నరసయ్య తదితరులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**తేది : 09-11-2023, గురువారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం, శరదృతువు, బహుళపక్షం
ఏకాదశి ఉ.10.41, ఉత్తర రా.9.57
వర్జ్యం లేదు, దు.ఉ.9.57-10.42
2) మ.2.30-3.16
శుభసమయం ఉ.5.00-5.40,
స్వాతి కార్తె
రాహుకాలం మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** మీ నడవడికలో మంచి మార్పులు చోటు చేసుకుంటాయి. పొగడ్తలకు ఏమాత్రం లొంగరు.

**వృషభం :** విలాసవంతమైన వస్తువులను కొనుగోలు చేస్తారు. ఆశించిన ఋణాలు లభించవు.

**మిథునం :** అనుకున్న విధంగా పనులను పూర్తి చేయగలుగుతారు. దురభ్యాసాలకు దూరంగా ఉంటారు.

**కర్కాటకం :** వృత్తి, ఉద్యోగాలపరంగా అదనపు బాధ్యతలను స్వీకరిస్తారు. కొత్తదనం కోరుకుంటారు.

**సింహం :** చిరు పరిచయాలు మరింతగా బలపడతాయి. కొత్త వర్గం ఆత్మీయ వర్గంగా పరిణమిస్తుంది.

**కన్య :** కోర్టు వ్యవహారాలు వాయిదాలలో ఉంటాయి. కొనుగోలు అమ్మకాలను సాగిస్తారు.

**తుల :** అధిక ధనవ్యయాన్ని కలిగి ఉంటారు. మీ భావజాలంలో మార్పులు చోటు చేసుకుంటాయి.

**వృశ్చికం :** ఆర్థికంగా మెరుగైన ఫలితాలను సాధించగలుగుతారు. ప్రయోజనాలకు ముప్పువాటిల్లదు.

**ధనుస్సు :** అవరోధాలను అవలీలగా అధిగమించగలుగుతారు. మీ అంతర్యం అర్థం చేసుకోవడం కష్టం.

**మకరం :** విస్తారమైన చర్చలను సాగిస్తారు. కార్యక్రమాలలో స్పష్టత లోపిస్తుంది. లౌక్యం లోపిస్తుంది.

**కుంభం :** వ్యాపారంలో పురోగతికి ఉపకరించే ఒప్పందాలను చేసుకుంటారు. ధనలాభం.

**మీనం :** ధనాన్ని ఇచ్చిపుచ్చుకునే విషయంలో జాగ్రత్తలు పాటించండి. ధన వ్యయ సూచన.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కొం, హైదరాబాద్

# 100మంది రుత్విక్కులతో శివయ్యకు కోటి బిల్వార్చన: అమ్మవారికి కోటి కుంకుమార్చన

## డిసెంబర్ 12న స్వర్ణమ్మకు నదీ హారతులు

**శ్రీకాళహస్తి,నవంబర్ 8 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహణకు బుధవారం జరిగిన అర్చకులు, అధికారులు, ధర్మకర్తల మండలి సమావేశంలో తీర్మానించారు.ధర్మకర్తల



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇఓ కెవి సాగర్‌బాబు, అలయ స్థలపతి డాక్టర్ స్వామినాధన్, ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, సంబంధం గురుకుల్, ఆలయ ముఖ్య అధికారులతో వివిధ అంశాలపై చర్చించారు.

**కార్తీక మాసం ప్రత్యేకంగా ఉండాలి:** సాధారణంగా కార్తీక మాసంలో శివాలయాలకు భక్తులు విశేషంగా వస్తారని అంతేకాక శివాలయంలో దీపం వెలిగిస్తే ఎంతో పుణ్యం వస్తుందని, ప్రయోజనకరంగా ఉంటుందని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అభిప్రాయం వ్యక్తం చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆది నుంచి దీపాలు వెలిగించే సంప్రదాయం ఉందన్నారు.ఈ ఏడాది కార్తీక మాసం పురస్కరించుకొని స్వామి వారికి కోటి బిల్వార్చన, అమ్మవారికి కోటి కుంకుమార్చనలు నిర్వహించాలని సూచించారు.డిసెంబర్ 12న స్వర్ణమ్మకు నదీ హారతులివ్వటానికి సూచించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నదీ హారతులను స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూధనరెడ్డి సూచనలతో అమలు చేస్తున్నామని ఈ ఏడాది భారీ ఎత్తున నిర్వహించుటకు చైర్మెన్ ప్రతిపాదించారు.శ్రీకాళహస్తీశ్వరాలయంలో 2012లో స్వామి వారికి కోటి బిల్వార్చన, అమ్మవారికి కోటి కుంకుమార్చన నిర్వహించినట్లు రికార్డుల్లో ఉందని చైర్మెన్ వివరించారు. అయితే చైర్మెన్ శ్రీనివాసులు ప్రతిపాదనపై స్పందించిన ఆలయార్చకులు, స్థలపతి,ప్రధానార్చకులు సూచిస్తూ ఈ మహత్తర కార్యక్రమం జరగాలంటే కనీసం వందమంది రుత్వికులు కావాలని అలాగే వేదపండితుల సారధ్యంలో పది రోజులు పడుతుందని వివరించగా అందుకు ఇఓ కెవి సాగర్‌బాబు ఆమోదించారు.

**భక్తులకు ఇబ్బంది లేకుండా..** కార్తీక మాసం మహిళా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తెల్లవారు జాము 4గంటల నుంచే దర్శనాలు, మహిళా భక్తులకు కార్తీక దీపాలు వెలిగించుకొనుటకు ప్రత్యేక స్థలం కేటాయించాలని చైర్మెన్ సూచించారు.ఈ నెల 17న నాగుల చవితి సందర్భంగా ఆలయం ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు చైర్మెన్ వివరించారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. నాగుల చవితి నాడు రుద్రపాదాల వద్ద ఉన్న నాగశిలలకు ప్రత్యేకాభిషేకాలు నిర్వహించుటకు చర్యలు తీసుకోవాలని చైర్మెన్ అధికారులకు సూచించారు.కార్తీక మాసంలో ఆలయం నిర్వహించే ఉత్సవాల్లో ప్రత్యేకత చోటు చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో చైర్మెన్ తో పాటు ఇఓ కెవి సాగర్‌బాబు,స్థానాచార్యులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్, ఉప ప్రధానార్చకులు రామనాధన్ గురుకుల్, వరదాగురుకుల్, పౌరోహితులు అర్ధగిరిస్వామి,ఇఇ నూకారత్నం, డెప్యూటీ ఇఓ జె.వెంకటసుబ్బయ్య, ఎఇఓ ఎకె ధనపాల్, డిఇ శ్రీనివాసరెడ్డి, సూపరింటెండెంట్ శ్రీహరి, నాగభూషణంనాయక్,నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# నెలరోజుల పాటు 'విద్యార్థి మేలుకో- భవిష్యత్ కాపాడుకో'

### జగన్‌రెడ్డి విద్యార్థులకు చేసిన మోసంపై అవగాహన కార్యక్రమాలు
### వర్సిటీలను వైఎస్సార్సీ కార్యాలయాలుగా మార్చిన ప్రభుత్వం
### జగన్ మోసాలపై డిసెంబర్ 7న రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు
### తెలుగునాడు విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మానం ప్రణవ్ గోపాల్

**అమరావతి, నవంబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** నాలుగున్నరేళ్ల జగన్‌రెడ్డి పాలనలో విద్యా వ్యవస్థను భ్రష్టుపటించారని, విద్యార్థులకు జరిగిని అన్యాయంపై వారిలో చైతన్యం కలిగిస్తామని తెలుగునాడు విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మానం ప్రణవ్ గోపాల్ అన్నారు. బుధవారం పార్టీ జాతీయ కార్యాలయంలో తెలుగునాడు విద్యార్థి విభాగం పార్లమెంటరీ అధ్యక్షులు, కార్యదర్శులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా భవిష్యత్‌కార్యాచరణపై చర్చించారు. ఆనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నవంబర్ 18న ' విద్యార్థి మేలుకో- భవిష్యత్ కాపాడుకో' కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ జరుగుతుందని తెలిపారు. నవంబర్ 22 నుంచి డిసెంబర్ 22 వరకు నెల రోజులపాటు విద్యార్థులకు జగన్‌రెడ్డి చేసిన మోసంపై వివిధ రూపాల్లో అవగాహన కల్పిస్తామని తెలిపారు.. అదేవిధంగా జగన్‌రెడ్డి విద్యార్థులకు ఇచ్చిన హామీల అమలులోజరిగిన అన్యాయంపై విద్యార్థుల్లో చైతన్యం తీసుకొచ్చేలా కార్యక్రమాలు ఉంటాయన్నారు. పాఠశాలలను ప్రయోగశాలలుగా మార్చి విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్నారని అన్నారు.. నాణ్యమైన విద్యను దూరంచేశారని,



బుధవారం సమావేశంలో మానం ప్రణవ్ గోపాల్ తదితరులు

విశ్వవిద్యాలయాలను వైకాపా కార్యాలయాలుగా మార్చేశారని ఆయన దుయ్యబట్టారు.. మనబడి -నాడు నేడు, విద్యాకానుక, బైజూస్‌వంటి పథకాలను అడ్డంపెట్టుకుని దోచుకుంటున్నారని విమర్శించారు.. పీజీ విద్యార్థులకు ఫీజురీయింబర్స్‌మెంట్‌ను రద్దుచేశారని, విదేశీ విద్య, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌ను నిర్వీర్యంచేశారని దుయ్యబట్టారు.. ఇలాంటి పథకాలను పట్టించుకోకపోవటం బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు విద్యను దూరంచేశారని దుయ్యబట్టారు.. విద్యార్థి లోకానికి జగన్‌రెడ్డి చేసిన మోసాలపై డిసెంబర్7న రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్లలో ఫిర్యాదులు చేస్తామన్నారు. అంతేకాకుండా అనేక అవగాహన ర్యాలీలు , సదస్సులు, సమావేశాలు నిర్వహించి విద్యార్థులందరినీ ఏకతాటిపై తెస్తామన్నారు. ప్రత్యేక హోదా అంటూ విద్యార్థులను రెచ్చగొట్టి తీరా అదికారంలోకి వచ్చాక మాట తప్పి మడమ తిప్పారన్నారు. రాబోయే రోజుల్లో అదే విద్యార్థులు జగన్‌రెడ్డిని ఇంటికి పంపించటం ఖాయమన్నారు.



## ఎస్వీజూలో గాయపడిన ఏనుగు మృతి

**తిరుపతి,నవంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** చిత్తూరుజిల్లాలో ముగ్గురు వ్యక్తులు,కొన్ని పశువులపై దాడిచేసి ప్రాణాలు తీసిన మగ ఏనుగు(16)తిరుపతి ఎస్వీజూలో సంరక్షణలో ఉంటూ గాయాలతో మృతి చెందింది. అడవిలో యధేచ్ఛగా సంచరించే ఈ ఏనుగు తిరుపతి ఎస్వీజూలో నెలన్నరరోజులుగా ఉంటున్నా కోపోద్వితృమైన ప్రవర్తనతో తరచుగా గాయాలు చేసుకుని చికిత్స అందించినా ఫలితం లేకపోయిందని ఎస్వీజూ క్యూరేటర్ వివరించారు. గత ఆగస్టునెలలో చిత్తూరుజిల్లా గుడిపాల మండలం ఆరుల్‌పురం గ్రామ సరిహద్దుల్లో ముగ్గురు వ్యక్తులపై దాడిచేసి హతమార్చడం, కొన్ని పశువులను హతమార్చి పంటలను ధ్వంసం చేసిన మగ ఏనుగును ఆగస్టు 31న బంధించి తిరుపతి ఎస్వీజూకు తరలించారు. ప్రత్యేకంగా కొయ్యతో తయారుచేసిన వసతిలో ఉంచి సంరక్షిస్తున్నామన్నారు. అయితే అది గాయాలకు గురవడంతో ప్రతిరోజూ జూ పశువైద్యులు చికిత్సచేస్తున్నారు. అయితే వైద్యానికి సహకరించక అనారోగ్యంతో ఇబ్బంది పడింది. చివరకు మంగళవారం మధ్యాహ్నం మృతి చెందింది. జూ పార్కు వైద్యుడు డాక్టర్ నవీన్, ఎస్వీపశువైద్యవిశ్వవిద్యాలయం ఆచార్య డాక్టర్ ఆనందరావు సిబ్బంది సమక్షంలో పోస్టుమార్టమ్ నిర్వహించారు.

# సోషల్‌మీడియాలో అనుచిత పోస్టింగ్‌లను తీవ్రంగా పరిగణిస్తాం

### - ఎపి సిఐడి చీఫ్ సంజయ్, సైబర్ క్రైమ్ ఎస్పీ హర్షకుమార్

**విజయవాడ,నవంబరు 8, ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక మాధ్యమాలు(సోషల్‌మీడియా)లో అనుచిత పోస్టుల వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణిస్తామని ఏపీ సీఐడీ చీఫ్ సంజయ్ హెచ్చరించారు..ఈ విషయంలో బాధితులు ఎవ్వరైన వారి పక్షాన సీఐడీ నిలుస్తుందన్నారు.ప్రతిపక్షాలపై అసభ్యకరమైన పోస్టులపై కుడా కఠినంగా వ్యవహరిస్తున్నామన్నారు.సోషల్ మీడియాను దుర్వినియోగం చేసుకుంటే ఎదురయ్యే పరిస్థితులపై విజయవాడ,విశాఖల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు.ఇందులో మీడియా సంస్థలను భాగస్వాములను చేస్తామన్నారు. బుధవారం సాయంత్రం సైబర్ క్రైమ్ ఎస్పీ హర్షకుమార్‌తో కలిసి ఆయన ప్రచార విభాగం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సోషల్ మీడియాలో అనభ్యమైన,అవమానకరమైన,అశ్లీలమైన పోస్టింగులను నియంత్రిస్తూ ఆ రంగంలో సుహృద్భావ వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర సీఐడీ కీలకంగా పనిచేస్తుందన్నారు.ఈ వ్యవహారంపై సైబర్ క్రైమ్ పూర్తి నిఘా పెట్టిందన్నారు.నకిలీ ఖాతాలతో సామాజిక మాధ్యమాలను పెట్టే వారు తమను గుర్తించలేరనే భ్రమతో ఉన్నారన్నారు.అది చాలా సాధారణ ప్రకియ అన్నారు.వారిని తెలికగా గుర్తించి




సమావేశంలో సీఐడీ చీఫ్ సంజయ్, హర్షకుమార్

### -సోషల్ మీడియాను దుర్వినియోగం చేసుకుంటే ఎదురయ్యే పరిస్థితులపై విజయవాడ, విశాఖల్లో అవగాహన సదస్సులు - ప్రతిపక్షాలపై అనుచిత పోస్టింగ్‌లు పెట్టేవారిని వదిలిపెట్టం - న్యాయమూర్తులు, సిఎం కుటుంబసభ్యులపైన పోస్టింగ్‌లు పెట్టిన వారిని గుర్తించాం

చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.సీఎం జగన్‌పైన ఆయన కుటుంబ సభ్యులపైనా అనుచిత పోస్టులను పెడుతున్నారన్నారు.ఇలాంటి వారిని ప్రోత్సహించే వారిపైన కఠిన చర్యలుంటాయన్నారు.హైకోర్టు జడ్జిలపైనా అనుచిత పోస్టులు పెడుతున్నారన్నారు.ఇటీవల మహిళా న్యాయమూర్తిపైన అనుచిత వ్యాఖ్యలు చేసిన అంశంపైనా దృష్టి పెట్టామన్నారు.ఈ మధ్య కాలంలో మంత్రులపైనా అనుచిత పోస్టులను పెట్టినవారిపై కచ్చితంగా చర్యలుంటాయన్నారు.ప్రతిపక్ష నేతలపైనా సామాజిక మాధ్యమాల్లో పెడుతున్న పోస్టులను పరిశీలిస్తున్నామన్నారు.సోషల్ మీడియాను అనుచిత పోస్టులు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. వారిపై కఠిన చర్యలుంటాయన్నారు.గత ఏడాది 1450 పోస్టుల,ఈ ఏడాది 2164 సోషల్ మీడియాలో వచ్చిన అభ్యంతరకర మేసేజ్‌లను తొలిగించామనన్నారు. న్యాయ వ్యవస్థపపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు సాగిస్తే చాలా తీవ్రమైన చర్యలుంటాయన్నారు. అవసరమైతే వారి ఆస్తుల జప్తు చేస్తామన్నారు.ఇతర దేశాలలో ఉండి,అశ్లీల,అసభ్యకరమైన పోస్టులు పెట్టేవారిపై కేసులు నమోదు చేసామన్నారు.ఆయా దేశాల రాయబార కార్యాలయాలతో సంప్రదింపులకు సీఐడీ ప్రత్యేక బృందాలను పంపించామన్నారు. యూకె,అమెరికా దేశాలకు సీఐడీ బృందాలు పంపామన్నారు..ఇప్పటికే 45 కేసుల్లో ఐదిగురిపై ఎల్‌వోసి ప్రోసీడింగ్స్ చేపట్టామన్నారు. రాజకీయ పార్టీలపై ఉన్న అభిమానంతో అసభ్యకరపోస్టులు పెట్టి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దన్నారు.హైకోర్టు న్యాయమూర్తిపైన అనుచిత పోస్టింగ్‌లు పెట్టిన 19మందికి నోటీసులు ఇచ్చామన్నారు.ఇందులో మాజీ ఎంఎల్‌సీ బుద్దా వెంకన్న కుడా ఉన్నారు. గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేరుతో గోరంట్ల రామ్ అకౌంట్‌హ నడుపుతున్నారన్నారు. ఆయనకు నోటీసులు ఇచ్చామన్నారు. సోషల్ మీడియాలో అసభ్యకర మెసేజ్‌లు పెట్టే 2972 మందిపై సైబర్‌బుల్లింగ్ షీట్స్ ఓపెన్ చేసామన్నారు.సీఎం ఆయన కుటుంబ సభ్యులని ఉద్దేశించి అసభ్యకరమైన పోస్టులు పెడుతున్న అకౌంట్లు గుర్తించామన్నారు.సోషల్ మీడియా పేరుతో పరిధి దాటి అసభ్యకరమైన పోస్టులు పెడుతున్న వారిని కఠినంగా శిక్షించే రీతిలో కేసులు నమోదు చేస్తామన్నారు. యువతను రెచ్చగొట్టి మరి పోస్టింగ్‌లు పెట్టిస్తు న్నారని, ఎవ్వరు గుర్తించరు కేసులు ఉండవని నమ్మిస్తున్నారు.

## 'హాస్టళ్ల సమస్యలు పరిష్కరించండి'

### జెఎన్‌టియు గురజాడ విద్యాలయం

**విజయనగరం నవంబర్ 8 ప్రభాతవార్త (ప్రతినిధి):** వసతిగృహాల్లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జెఎన్‌టియు గురజాడ విద్యాలయం విద్యార్థులు ఆందోళన నిర్వహించారు. విద్యార్థులు బుధవారం ఉదయం హాస్టళ్ల నుంచి బయటకు వచ్చారు. విద్యాలయం ప్రవేశ ద్వారం వద్ద బైఠాయించారు. వసతి గృహాల ఇన్‌చార్జిలకు తమ సమస్యలు విన్నవించినా పట్టించుకోకపోవడంతో విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ ఎఐఎస్‌ఎఫ్ఐ తదితర విద్యార్థి సంఘాలు విద్యార్థులకు మద్దతు పలికాయి. తమ డిమాండ్ల పరిష్కారం కోసం విద్యార్థులు ఎండను సైతం లెక్క చేయలేదు. తమ డిమాండ్ల పరిష్కారానికి అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వాలనే డిమాండ్‌తో విద్యార్థులు బైఠాయించారు. మెస్ నిర్వహణ బాగోలేదని వాష్ రూమ్‌లకు తలుపులు లేవని తాగునీటి సౌకర్యం కూడా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో పోలీసుల సమక్షంలో జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల ప్రధానాచార్యుడు శ్రీకుమార్ వచ్చి సమస్యలపై వినతి పత్రం ఇవ్వాలని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు సూచించారు. అయితే విద్యార్థులు అంగీకరించలేదు. ఉపకులపతి రావాలని పట్టుబట్టారు.

ఈ నేపథ్యంలో ఉపకులపతి కె.వెంకట సుబ్బయ్య వచ్చి వసతిగృహాల ఇన్‌ఛార్జిలకు విద్యార్థులకు వినతులు ఇవ్వాలని సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు.

# తిరుమల సమాచారం



## అపురూప భాండాగారాలు తాళపత్రగ్రంథాలు

### - డిజిటలైజ్ సమాచారం పుస్తకరూపంలో: టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,నవంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** మన పూర్వీకులు మనకు అందించిన అపురూప విజ్ఞాన భాండాగారాలైన తాళపత్ర గ్రంధాలను డిజిటలైజ్ చేసి భావితరాలకు అందించాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. ఇందుకు అవసరమైన అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలని అధికారులకు సూచించారు. సాహిత్య, శాస్త్ర,సాంకేతిక తదితర అనేక అంశాలపై మన పూర్వీకులు తాళపత్ర గ్రంధాలలో లిఃంచారని, చాలా సంవత్సరాల క్రితం టిటిడి విలువైన తాళపత్ర గ్రంధాలను ఎస్వీ ప్రాచ్యపరిశోధన సంస్థ (ఓఆర్ఐ)కి ఇచ్చిందన్నారు. మ్యానుస్క్రిప్ట్ ప్రాజెక్టు ద్వారా అనేక విలువైన తాళపత్ర గ్రంధాలను డిజిటైజ్ చేయడానికి ఎస్వీ యూనివర్సిటీ , ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం పరసప్పర సహకారంతో పనిచేయాలన్నారు. అవసరమైన స్కానర్లను టిటిడి సమకూరుస్తుందన్నారు. ఓఆర్ఐ నుండి వచ్చిన తాళపత్ర గ్రంధాలను డిజిటలైజ్ చేసిన తరువాత తాళపత్రాలు, కాఫీలను వారికి తిరిగి అందిస్తామన్నారు. డిజిటలైజ్ చేసిన సమాచారాన్ని టిటిడి పుస్తకరూపంలో ముద్రించి భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తుందన్నారు. బుధవారం మధ్యాహ్నం టిటిడి పరిపాలన భవనంలో జరిగిన సమావేశంలో టిటిడి జెఇఒ సదాభార్గవి, తిరుపతి ఎస్వీయూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య డాక్టర్ రాజారెడ్డి, ఎస్వీవేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రాధేశ్యామ్, ఎస్వీయూ ప్రాచ్చపరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ వేంకటేశ్వర్లు ,టిటిడి పిఆర్ఓ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠద్వార దర్శనమ్ - ఆన్‌లైన్ టిక్కెట్లు కోటా 10న విడుదల

### - శ్రీవాణి బ్రేక్ దర్శనం అదే రోజు

**తిరుమల,నవంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలేశుని ఆలయంలో డిసెంబర్ 23 నుండి 2024 జనవరి 1వతేదీ వరకు వైకుంఠద్వార దర్శనమ్ కోసం ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, శ్రీవాణి బ్రేక్ దర్శనాలు టిక్కెట్లు కోటాను ఈనెల 10వతేదీ శుక్రవారం ఉదయం విడుదల చేస్తున్నారు. ఆ రోజు ఉదయం 10గంటలకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు 2.25లక్షలు, రోజుకు 2వేల టిక్కెట్లు లెక్కన పదిరోజులకు 20వేల శ్రీవాణి దర్శన టిక్కెట్లు అదే రోజు మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేయడానికి తిరుమల తిరుపతి దేవస్థానమ్ ఐటి విభాగం ఏర్పాట్లు చేసింది. అదేరోజు సాయంత్రం 5గంటలకు గదుల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. భక్తులు ఈ విషయాలను తెలుసుకుని ముందుగానే ఆన్‌లైన్‌లో వైకుంఠద్వార దర్శనాల టిక్కెట్లు బుక్‌చేసుకోవాలని టిటిడి కోరింది. ప్రసిద్ధ హిందూ వైష్ణవదేవాలయం తిరుమల వెంకన్న ఆలయంలో అత్యంత పవిత్రమైన ధనుర్మాసంలో వచ్చే ఏకాదశి,ద్వాదశిఘడియల్లో వైకుంఠద్వారదర్శనం ముక్తికి మార్గంగా భక్తులు భావిస్తారు. ఈ ఏడాది డిసెంబర్ 23వతేదీ వైకుంఠ ఏకాదశి ఘడియలు రావడంతో



ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వారాన్ని తెరచి పదిరోజులపాటు దర్శనమ్ కల్పిస్తారు. ఇక ఆఫ్‌లైన్‌లో తిరుపతిలోని 9కేంద్రాలలో 100 కౌంటర్లలో డిసెంబర్ 22వతేదీ నుండి 10రోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు రోజుకు 50వేల లెక్కన 4.25లక్షలు విడుదల చేస్తారు. పదిరోజుల దర్శన టిక్కెట్లు పొందిన భక్తులకు మహాలఘు(జయవిజయులవరకే)దర్శనం మాత్రమే ఉంటుంది.

## అలిపిరిలో విశ్రాంతి మండపంపై పురావస్తు శాఖకు టిటిడి లేఖ

### - పునర్‌నిర్మాణం కోసం పురావస్తుశాఖ అనుమతి కోరాం :టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,నవంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానం పరిధిలో పురాతన మండపాలు శిథిలావస్థకు చేరుకునేస్థాయిలో ఉన్నాయని, అందుకే వాటిని పున:నిర్మించాలని ఆలోచనతో ఉన్నామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. అయితే పురాతన కట్టడాలు తొలగించి మళ్ళీ యధావిధిగా అక్కడి స్థంబాలను, కళాఖండాలను పున:నిర్మాణంలో ఉపయోగిస్తున్నామన్నారు. తిరుమలలో పార్వేట మండపం కూలిపోయే ప్రమాదంలో ఉంటే రాతి మండపాన్ని పున:నిర్మించామని, పాత మండపంలోని శిల్పాలను, కళాఖండాలను అదే రీతిలో కొత్తమండపంలో ఏర్పాటు చేశామన్నారు. కొత్తమండపాన్ని కొద్దిగా ఎత్తు పెంచి ఉత్సవ మూర్తులు వేంచేపునకు, ఉత్సవాలు నిర్వ హించేందుకు అనుకూలంగా ఉండేలా తయారు చేశామని వివరించారు. పురావస్తుశాఖ నిబంధనలు పాటించామని తెలిపారు. అలిపిరి వద్ద విశ్రాంతిమండపం శిథిలావస్థకు చేరుకుందని, కూలిపోయే స్థితిలో ఉందన్నారు. మరమ్మతులు చేయడానికి వీలులేకపోవడం వల్ల పున:నిర్మాణం తప్పనిసరి అని సాంకేతికి నిపుణులు నివేదిక సమర్పించారని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ అలిపిరివద్ద విశ్రాంతిమండపం పున:నిర్మాణం చేపట్టే విష యంలో కొందరు పురావస్తుశాఖ అనుమతి తీసుకుని నిర్మించానలి వ్యక్తీకరించారని చెప్పారు. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియాకు లేఖ రాశామని, పురావస్తుశాఖ అనుమతి అవసరమా లేదా తెలియజేయాలని కోరా మన్నారు. అనుమతి అవసరమైతే అనుమతులు ఇవ్వాలని, లేకపోతే టిటిడినే పున:నిర్మిస్తుందని లేఖలో పేర్కొన్నామని

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
జలవనరుల శాఖ
నెం. 02/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేది: 01.11.2023
పనిపేరు: నాగార్జునసాగర్ లాల్‌బహదూర్ కెనాల్ ఆపరేషన్ నిర్వహణ క్రింద ఉన్న అన్ని కాలువల అండర్ టన్నెల్స్‌పై రంధ్రాలను మూసివేయుటానికి అంచనా ఆన్‌లైన్ టెండర్లు కోరడమైనది. టెండరు షెడ్యూలు లభ్యమగు తేది: 09.11.2023 ఉ.11.00గం.ల నుండి. టెండరు లభ్యమగు చివరి తేది: 23.11.2023, 13.00గం.ల వరకు. సదరు వివరాలను ఈ కార్యాలయంలో పొందగలరు. ఫోన్ నెం. 7893717635.
సం/-, కార్యనిర్వాహక ఇంజనీర్, యస్.యస్.ఎల్.బి.సి. ఓ అండ్ ఎమ్ విభాగము, నూజివీడు, ఏలూరు జిల్లా.
DIPR.No. 11571/CL/Advt/1/1/2022-23 తేది: 08.11.2023

ఇండియా పోర్ట్స్ గ్లోబల్ లిమిటెడ్ (IPGL)
IPGL ఈ క్రింది ఉద్యోగాల కొరకు దరఖాస్తులు కోరుతోంది :

| క్ర. సం. | ఉద్యోగం | ఉద్యోగాల సంఖ్య |
| --- | --- | --- |
| 1 | మేనేజర్ (టెక్నికల్) | 1 (ఒకటి) |
| 2 | మేనేజర్ (ఫైనాన్స్ మరియు అకౌంట్స్) | 1 (ఒకటి) |
| 3 | డిప్యూటీ మేనేజర్ (పరిపాలన & మానవ వనరులు) | 1 (ఒకటి) |

విద్యార్హత, వయస్సు,అర్హత వగైరాల వివరాలకు దయచేసి ఈ క్రింది వెబ్‌సైట్స్‌పై వివరమైన ప్రకటనను సంప్రదించండి.
- www.ipgl.co.in
- www.ipa.nic.in
- www.sdclindia.com

దరఖాస్తు స్వీకరణకు చివరి తేది 30వ నవంబర్, 2023.
మేనేజింగ్ డైరెక్టర్,
IPGL
CBC 37220/12/0006/2324

పాఠకుడు కాకుండా
రచయిత కాలేడు.

- హేరీ గోల్డెన్

# పొల్లుమాటలతో జారుతున్న ప్రతిష్ట


కాలుజారితే వెనక్కి తీసుకోవచ్చు. నోరు జారితే చేయగలిగింది ఏమీ లేదంటారు. కొన్ని సున్నిత సమయాల్లో ఒక్క పొల్లు మాట మాట్లాడినా దాని ప్రభావం విపరీతంగా ఉంటుంది. బాధ్యతలు, అంతస్తులు, అధికారం పెరిగే కొద్దీ మాటలకు కూడా విలువ పెరుగుతుంది. కీలకపదవుల్లో ఉన్నవారు ప్రజాభిమానం పొందిన వారు ప్రతి విషయంలోనూ ఆచితూచి మాట్లాడాల్సిన అవసరం ఉంది. ఇదేదో చోటామోటా నాయకులు, గల్లీ లీడర్లు, పరిణితి చెందని ఆవేశపరులు ఏవరో మాట్లాడితే అంతగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు. కానీ కీలక పదవుల్లో ఉంటూ మంత్రులుగా, శాసనసభ్యులుగా,పార్లమెంటు సభ్యులుగా ఎంతో అనుభవం సంపాదించి సీనియర్ నాయకులమని చెప్పుకుంటూ పెద్దరికం వెలగబెడుతున్నవారే అలా మాట్లాడితే ఏమనుకోవాలి? గతంలో అలా మాట్లాడిన పెద్దలెందరో ఇబ్బందులపాలై కనుమరుగైన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇటీవల తెలుగురాష్ట్రాల్లో కొందరు నేతలు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో వాడుతున్న భాష, వ్యవహరిస్తున్న తీరు అభ్యంతరకరమే కాదు జుగుప్సాకరంగా కనిపిస్తున్నది. తాజాగా తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో కొందరు నేతలు ఉపయోగిస్తున్నభాష, చేస్తున్న విన్యాసాలు చూసి ప్రజలే ముక్కున వేలేసుకుంటున్నారు. ఎందుకు అలా మాట్లాడుతున్నారు? ఏమి ఆశించి అలా వ్యవహరిస్తున్నారు? ఇప్పటికిప్పుడు వారికి అర్థంకాకపోయినా భవిష్యత్‌లో అనుభవంలోకి రాకతప్పదు. విమర్శలు, ప్రతివిమర్శలు ఉండాల్సిందే. అందులో మరోవాదనకు తావులేదు. కానీ అవి నిర్మాణాత్మకంగా ఉండాలి. ఆలోచించదగినవిగా ఉండాలి. గౌరవప్రదంగా ఉండాలి. అంతేకానీ ఆవేశంలోనో లేక మరేదో మనసులో పెట్టుకొని ప్రత్యర్థులను తూలనాడితే వారి గౌరవ ప్రతిష్టలను వారే కోల్పోయే పరిస్థితులు వస్తాయి.కొన్నిసార్లు సొంత పార్టీ నుంచి కూడా ఇబ్బందులు రాకతప్పదు. గతంలో కాంగ్రెస్‌పార్టీలో అత్యంత సీనియర్ నాయకుడిగా చెలామణి అవుతున్న మణిశంకర్ అయ్యర్ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి మోడీని విమర్శించే సమయంలో ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్రదుమారం లేపాయి. కాంగ్రెస్ పార్టీ ఆయనపై చర్యలు తీసుకున్నా ఆ ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. అప్పుడే కాదు ఇప్పుడు కూడా నాయకులు అదుపు తప్పిపోతున్నారు. మాట్లాడే ముందు ఆలోచించడం లేదు. ఆలోచనారహితంగా బాధ్యతలు మరచి ముందువెనుక ఆలోచించకుండా వారి నోటివెంట మాటలు దొర్లుతున్నాయి. అయితే గతంలో తాము అలా మాట్లాడలేదని, పత్రికలే వక్రీకరిస్తున్నాయని సర్దిచెప్పుకునే ప్రయత్నాలు చేసేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఎలక్ట్రానిక్ మీడియా వచ్చిన తర్వాత అలా మాట్లాడలేదని చెప్పే అవకాశాలు లేకుండాపోయాయి. కొందరు నాయకులు నోటివెంట వెలువడుతున్న మాటలు ఆవేదనే కాదు ఆందోళన కలిగిస్తున్నాయి. దీంతో వారి విలువే కాదు పార్టీ ప్రతిష్టకు కూడా భంగం కలుగుతుంది.అలా మాట్లాడడం వల్ల పార్టీపెద్దల నుంచి మంచి మార్కులు సంపాదించవచ్చనే భ్రమలో కొందరు నాయకులు ఉన్నట్లు కన్పిస్తున్నది. ఎంత పరుషపదాలతో ప్రత్యర్థులను తిడుతూ మాట్లాడితే అంత గొప్పగా మాట్లాడినట్లు భావిస్తుండడం దురదృష్టకరం. ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి తారాస్థాయికి చేరిందని చెప్పొచ్చు. ఎన్నికల నాటికి ఏ పరిస్థితికి చేరుతుందోనని ప్రజాస్వామ్యవాదులు ఆందోళన చెందుతున్నారు. పత్రికల్లో రాయలేని, రాయకూడని భాష ఉపయోగిస్తున్నారు. అవన్నీ ఎలక్ట్రానిక్ మీడియాలో యధాతథంగా వచ్చేస్తున్నాయి. ఈ దుస్సంప్రదాయం అంతకంతకు పెరిగిపోతున్నది. వ్యక్తిగత దూషణలకు కూడా వెనుకాడడం లేదు. రాజకీయాల్లో మిత్రత్వం, శత్రుత్వం శాశ్వతం కాదని అందరికి తెలుసు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎప్పుడు, ఎవరు ఏపార్టీ నుండి మరే పార్టీకి గోడ దూకుతారో తెలియని సందిగ్ధపరిస్థితి. కప్పదాట్లు రాజకీయ పరిశీలకుల అంచనాలకు కూడా అందడంలేదు. రాబోయే రోజుల్లో ఈ పరిస్థితులు ఇంకా ఎలా మారిపోతాయో చెప్పలేం. తాము వ్యక్తిగతంగా విమర్శించిన నేతల పంచలో చేరి వారి దయాదాక్షిణ్యాలపై పనిచేయాల్సివస్తే ఎలా ఉంటుందో ఒక్కసారి ఆలోచించాలి. అందుకే విమర్శలు, ఆరోపణలు నిర్మాణాత్మకంగా ఉండాలి. రాజకీయాల్లోనే కాదు బంధుమిత్రులతోనో విడిపోయేటప్పుడు, విమర్శించే టప్పుడు మళ్లీ ఎప్పుడైనా కలుసుకోవలసిన పరిస్థితులు వస్తా యనే ఆలోచన ఉండాలి. అలానే కలుసుకున్నప్పుడు కూడా మళ్లీ ఎప్పుడైనా విడిపోతామనే విషయం కూడా మనసులో ఉంచుకొని ఎవరి హద్దుల్లో వారు ఉండాలి. అప్పుడే విమర్శలు కూడా పరిధిలో ఉంటాయి. ఇక కొందరు నేతలు తమ స్థాయి మరిచి రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో ఉన్నవారిపై ఇష్టానుసారంగా విమర్శలు గుప్పిస్తూ అభ్యంతరకరమైన భాషను ఉపయోగిస్తున్నారు. బహిరంగ సభల్లో అలాంటి భాష వాడినప్పుడు ప్రజలు చప్పట్లు కొట్టొచ్చు.కీలకమైన పదవుల్లో ఉన్నవారి నోటివెంటకూడా కొన్ని సందర్భాల్లో అలాంటి భాష వెలువడుతున్నది. ఈ దుస్సంప్రదాయం రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ప్రజాస్వామ్యంలో నాయకులు అనుకునేవారు ఐదేళ్లకోసారి ప్రజలవద్దకు పోక తప్పదు. అందుకే అంటారు ఎన్ని వంకర్లుతిరిగినా కావడి ఇంటికి చేరక తప్పదని. ప్రజలకు అనుకరణీయంగా, ఆదర్శణీయంగా ఉండాల్సిన నేతలే వ్యక్తిగత దూషణలతో హద్దూపద్దు లేకుండా గీతదాటుతూ మాట్లాడితే తాము కూడా అలా వ్యవహరిస్తే తప్పేంటని ప్రజలు భావిస్తే పరిస్థితులు ఎలా ఉంటాయో ఒక్కసారి నేతలు మనసుపెట్టి ఆలోచించాలి.

ప్రముఖ రాజకీయ పక్షాలు ఫలితాలకుగాక, విధానాలకు ప్రాధాన్యమిస్తాయి.



డి. టోక్విల్లి

ప్రపంచంలో ఎలాంటి సన్నాహం అవసరం లేని వృత్తి రాజకీయాలు ఒక్కటే.



రాబర్ట్ లూయిస్ స్టీవెన్‌సన్

## ప్రజావాక్కు



### పార్టీల తీరు విడ్డూరం!

రాష్ట్రంలో ఎన్నికల ప్రచార హడావిడి కొనసాగుతోంది. ఆయా రాజకీయ పార్టీలు మేనిఫెస్టోను వివరిస్తూ ప్రజల నుంచి ఓట్లు రాబట్టే ప్రయత్నంచేస్తున్నాయి.ఇందులో అధికార పార్టీ నాయకులు పెన్షన్‌వస్తుందా? రైతు బంధు, రైతు బీమా అందుతుందా అని అడుగుతున్నారు. ప్రతిపక్ష, విపక్షాలు మాత్రం గెలిచాక మేము అది చేస్తాం, ఇది చేస్తాం అంటున్నాయి. అదే విధంగా గ్యాస్ రూ.500కే ఇస్తామని ఓ పార్టీ, రూ.400కే అందిస్తామని కొన్ని పార్టీలు ప్రగల్భాలు పలుకుతున్నాయి. కానీ ఇక ఇంట్లో ఎంతమంది విద్యావంతులున్నారు? ఎందరికి ప్రభుత్వ ఉద్యోగం వచ్చింది? రైతులు, చేనేతలు ఉన్నారా? వాళ్ళు ఎవరైనా ఆత్మహత్య చేసుకున్నారా? అని ఎందుకు అడగడం లేదు? అసలు ఇలాంటివి ఏవైనా ఆరా తీస్తున్నారా?

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

### బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్‌లో జరిగిన బస్సు ప్రమాద దుర్ఘటన బాధాకరం. ఫ్లాట్‌ఫాంపై ఉండాల్సిన బస్సు ప్రయాణికులు వేచిఉండే ప్రాంగణంలోకిదూసుకురావడం ఆశ్చర్యం కలిగిస్తుంది. క్షణాల వ్యవధిలో జరిగిన ఈ ప్రమాదంలో ముగ్గురు చనిపోవడంవారిలో ఏడునెలల చిన్నారి కూడా ఉండడం కలిచి వేస్తుంది. శిక్షణ ఎంతో అనుభవం కలిగిన డ్రైవర్లు ఉన్నప్పటికీఇటువంటి ప్రమాదం జరగడం ఆశ్చర్యం కలిగిస్తుంది. బాధిత కుటుంబాలను ఆర్టీసీ అన్ని విధాల ఆదుకోవాలి. ఆర్థిక సాయం అందించడమే కాక కుటుంబంలో ఒకరికి సంస్థలో ఉద్యోగం కల్పించే అవకాశాలను పరిశీలించాలి. ఇటువంటి ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి. ప్రయాణికులకు అన్ని సౌకర్యాల కల్పనతోపాటు భద్రత కూడా ఆర్టీసీ మీదనే ఉందన్న విషయాన్ని గ్రహించాలి.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### పెరుగుతున్న మోసగాళ్లు

తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలలో రెండవ వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయి. వివాహం అయినా కూడా భార్య ఉండగానే మరొక అమ్మాయితో రెండవ వివాహంచేసుకుంటున్నారు. ఈ విషయం స్థానిక పోలీసు స్టేషన్ ఎసిపి జిల్లా స్థాయి పోలీసు అధికారుల దృష్టికి వచ్చినా మోసగాళ్ల పట్టించుకోవడం లేదు. వీరిపై దిశా చట్టం,నిర్భయ చట్టం, గృహహింస చట్టం కింద కుటుంబ సభ్యులపై కేసులు నమోదు చేయాలి.

- రాపాక రవీందర్, జనగాం

### నిబంధనలు పాటించాలి

తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల30వ తేదీన శాసనసభ ఎన్నికలు జరగనున్నాయి.ఎలక్షన్స్‌లో పోటీచేస్తోన్న అభ్యర్థులందరూ నామినేషన్లు వేయడం ప్రారంభించారు. కేంద్రఎన్నికల సంఘం ఈసారి ఒక కొత్త నిబంధనను ప్రవేశపెట్టింది. ఎన్నికల్లో పోటీ చేస్తున్న వారికి నేరచరిత్ర ఏమైనా ఉంటే అందుకు సంబంధించిన పూర్తి వివరాలను అఫిడవిట్‌లో రిటర్నింగ్ అధికారికి సమర్పించాలి.అలాగే అన్ని వార్తాపత్రికల్లో యధాతథంగా ప్రజలందరికి తెలిసే విధంగా వాటిని ప్రచురించాలని పేర్కొంది. దీనివల్ల ఓటు వేసే వారందరికీ ఎన్నికల్లో పోటీ చేస్తోన్న అభ్యర్థుల నేర చరిత్ర తెలుస్తుంది. ఎన్నికల ప్రచారం చేసే వారందరూ ప్లాస్టిక్‌తో తయారు చేసిన జెండాలను, పార్టీ కండువాలను వాడకూడదని సిఈసి తెలిపింది. ఇప్పటికే విపరీతమైన ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యం నిత్యం పెరుగుతూ వస్తోంది. కావునా కేంద్ర ఎన్నికలసంఘం రూపొందించిన ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా అభ్యర్థులందరూ పాటించాలి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### ఎన్నికల సమరం

ఈనెల 30న తెలంగాణలో ఎన్నికలు జరగబోతున్నాయి. అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల హడావుడిలో ఉన్నారు. ఇదివరకు ప్రజలను పట్టించుకోనివారు, వారి ఇబ్బందులను గమనించనివారు ఇప్పుడు విపరీతమైన ప్రేమను ఒలకబోస్తున్నారు. రాష్ట్రంలో ఈసారి పార్టీలన్నీ పోటీలు పడి వాగ్దానాలు చేస్తున్నాయి. రాజకీయ పక్షాలు అట్టహాసంగా తమతమ ప్రచార కోలాహలాన్ని ప్రారంభించాయి. అయితే రాష్ట్రానికి నేడు కావాల్సింది సుస్థిర ప్రభుత్వం. ఏ పార్టీ అయినాసరే నిలకడగా ఉండి, అయిదేళ్లు పరిపాలించే ప్రభుత్వం రావాలి. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా విపరీతంగా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలి. అందుకు దృఢమైన ప్రభుత్వం కావాలి. అందుకు వీలుగా ప్రజలు తమ తీర్పునివ్వాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### క్రీడా స్ఫూర్తి పెరగాలి

ఇటీవల కాలంలో మనదేశంలో ఏ క్రీడలోనైనా మనదేశమే గెలవాలి. ముఖ్యంగా క్రికెట్‌లో అని అభిమానులు ఎదురు చూడడం సబబుకాదు. ఎప్పుడూ మనదేశమే ఎలా గెలుస్తుంది. మనదేశం గెలవాలి అనుకుంటే తప్పులేదు. కాని ఆ అభిమానం వెర్రితలలు వేయరాదు. క్రీడలు ఇతర దేశాల మధ్య స్నేహ సంబంధాలు బలపడడానికే కాని ఏ దేశం గెలిచినా మనం ఆనంద పడాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఒప్పంద అధ్యాపకుల హామీ అమలుకు నోచుకునేనా?

**ప్రస్తుత పరిస్థితుల్లో ఒప్పంద అధ్యాపకులను శాశ్వత అధ్యాపకులుగా పదోన్నతి కల్పించి వారిని పరిశోధనల దిశగా ప్రేరేపిస్తేనే విశ్వవిద్యాలయాలకు మనుగడ ఉంటుందనే అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మేధావుల అభిప్రాయాలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి. ఇప్పటికైనా ప్రభుత్వం విశ్వవిద్యాలయాల ప్రమాణాలను దృష్టిలోపెట్టుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ఒప్పంద అధ్యాపకులను శాశ్వత అధ్యాపకులుగా కొనసాగించడానికి చర్యలు చేపట్టాలని పలువురు భావిస్తున్నారు.**



వేదాంతం హరి కుమార్

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకుల జీవితాలు గాలిలో దీపాలు అయ్యాయి. తెలంగాణ రాష్ట్రం సాధించుకుంటే బతుకులు బాగుపడతాయనే ఉద్దేశ్యంతో 2001నుండి 2014 వరకు జరిగిన మలిదశ ఉద్యమంలో కీలక భూమిక పోషించారు. తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపించిన విశ్వవిద్యాలయాల విద్యార్థులు, ఉద్యోగస్తులు చేసిన పోరాట పటిమ మరువలేనిది. రాష్ట్రం సాధించుకున్నాక ఉద్యమ కేంద్రాలైన విశ్వవిద్యాలయాలు నిర్లక్ష్యానికి గురికావడం శోచనీయం. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఊరూరా తిరుగుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలను చైతన్యవంతులు చేయడంలో విశ్వవిద్యాలయ ఒప్పంద అధ్యాపకులు మొదటి వరసలో ఉన్నారు. రైల్‌రోకో, రాస్తారోకో, వంటవార్పు, సకల జనుల సమ్మె వంటి ఉద్యమాలను తమ భుజనా వేసుకొని జైలు జీవితం కూడా గడిపినారు. రాష్ట్రం సాధిస్తే తమకు ఉద్యోగాలు వస్తాయని భావించిన వారందరికీ నేడు ఎదురుచూపే ఆఖరిచూపు అవుతుంది. రాష్ట్రప్రభుత్వం విశ్వవిద్యాలయ ఒప్పంద అధ్యాపకులను శాశ్వత ప్రాతిపదికన నియమించడానికి అనేక ఆటంకాలను అధిగమించినప్పటికీ ఇప్పటివరకు కార్యరూపం దాల్చకపోవడం విచారించదగ్గ విషయం. గత 25-30 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ భారంగా మారడంతో ఒప్పంద అధ్యాపకులు, తమ అనుభవాన్ని, అర్హతలను పరిశీలించి శాశ్వత ప్రాతిపదికన నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రంలో 1445 మంది ఒప్పంద అధ్యాపకులు పనిచేస్తున్నారు. గతంలో అనేకసార్లు శాసనమండలి, శాసనసభలో ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులను పర్మినెంట్ చేయాలని చెప్పి సభాముఖంగా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2015వ సంవత్సరంలో 1059 లెటర్‌ను తీసి యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సర్టిఫికేషన్ కూడా విశ్వవిద్యాలయాల్లో చేయడం జరిగింది. కానీ అది ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా అడుగు ముందుకుపడలేదు. అసెంబ్లీలో స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించి ఇందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఉన్నత విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రసాధన సమయంలో రాష్ట్రంలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగస్తులు అందరిని శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేస్తామని నాటి ఉద్యమనేత నేటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన విషయం అందరికీ తెలిసినదే. కానీ రాష్ట్రం సాధించి పది సంవత్సరాలు గడిచినప్పటికీ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులను పర్మినెంట్ చేయకపోవడం శోచనీయమని పలువురు మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జూనియర్, డిగ్రీ, కళాశాలలో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులను శాశ్వత ప్రాతిపదికన నియమించుటకు ఏప్రిల్ 30వ తేదీ సచివాలయ ప్రారంభ సమావేశంలో మొదటి ఫైల్‌పై సంతకం చేసిన ముఖ్యమంత్రి రాష్ట్రవిశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న ఒప్పందం అధ్యాపకుల విషయంలో అందులో లేకపోవడం వర్సిటీలలో పనిచేస్తున్న అధ్యాపకులకు బాధకలిగించడంసహజం. రాష్ట్రంలో 12 విశ్వవిద్యాలయాల్లో 69 శాతం ఖాళీలు ఉన్నాయి. ప్రొఫెసర్, అసిసోయేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఈ మూడు కలిపి రాష్ట్రంలోని 11 విశ్వవిద్యాలయాల్లో 2880 పోస్టులకు కేవలం ఈ రోజు 800 మాత్రమే రెగ్యులర్ అధ్యాపకులుగా



పనిచేస్తున్నారు. 69శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సుమారు 2080 పోస్టులవరకు ఖాళీగా ఉంటే ఇప్పుడు యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు మొత్తం కూడా కేవలం 1356 (పివి నరసింహారావు వెటర్నటీ యూనివర్సిటీలో 22 మంది కాంట్రాక్టు అధ్యాపకులుపనిచేస్తున్నారు వీరిని కలుపుకొని) వీరందరినీ రెగ్యులరైజ్ చేసినా, ఇంకా చాలా ఖాళీలు మిగులుతాయి. వీటి ఖాళీలలో పార్ట్‌టైం అధ్యాపకులు కూడా కొనసాగుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో కాంట్రాక్టు అధ్యాపకులని రెగ్యులరైజేషన్ చేస్తామని చెప్పింది. కాబట్టి ఆ హామీని నెరవేరుస్తూ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల అందరిని క్రమబద్ధీకరించాలని, అప్పుడే విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యా ప్రమాణాలు పెరుగుతాయని విద్యావేత్తలు భావిస్తున్నారు. ఉన్నత విద్యకు నిధులు కేటాయింపు తగ్గించి, 25శాతం విద్యార్థుల ప్రవేశాలను పెంచడం, దానికి అనుగుణంగా అధ్యాపకుల సంఖ్య ను పెంచకపోవడం విచారకరం. దీంతో ఆర్థిక భారాన్ని మోయలేక సౌకర్యాల లేమితో యూనివర్సిటీలు కొట్టుమిట్టాడుతున్నాయి. దీనికితోడు పరిశోధనలు వినూత్న ఆవిష్కరణలకు ఎనిమిది శాతం నిధుల కోతను విధించడంతో గోరుచుట్టుపై రోకలిపోటులా యూనివర్సిటీ విద్య,పరిశోధనలు,మౌలిక వసతులు కొరవడి వెలవెలబోతూ,యువతను ఉన్నతవిద్యతో ప్రయోజకులను చేయడంలో విఫలం అవుతున్నాయి. విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో లైబ్రరీ నిధుల కోతలతో జర్నల్స్ /పుస్తకాల కొరత,జీతభత్యాల చెల్లింపులో జాప్యం,సౌకర్యాల కొరత, తరగతి గదుల్లో అతిగా విద్యార్థుల సంఖ్య, వసతులు లేని హాస్టల్స్, పారిశుధ్యలేమి లాంటి అనేక సమస్యలు చుట్టుముట్టి విద్యాబోధన, పరిశోధనలు అంతరించే స్థాయికి చేరడం రాష్ట్ర ప్రగతికే గొడ్డలిపెట్టు కానున్నాయి. రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో 2.7 శాతం మాత్రమే పిహెచ్‌డి ప్రోగ్రామ్‌లను నిర్వహిస్తున్నాయి. విద్యార్థులు,అధ్యాపకుల నిష్పత్తిలో వ్యత్యాసాలు పరిశోధనా నిధుల కోతలు, పిహెచ్‌డి ప్రోగ్రామ్స్ లేకపోవడం, విద్యార్థుల్లో విద్యాప్రమాణాలు తరగడం,కనీస అవసరాలకునిధులు కాకపోవడం లాంటి అనేక తీవ్ర సమస్యల వలయంలో చిక్కుకున్న విశ్వవిద్యాలయాలు యువభారతానికి ఆశించిన స్థాయిలో ఉన్నత విద్యను అందించడంలో విఫలం అవుతున్నాయి. విశ్వవిద్యాలయాల్లో తగ్గిన విద్యాప్రమాణాలు, ప్రయోగశాల సౌకర్యాల లేమి, అధ్యాపకుల కొరత లాంటి పలుసమస్యలకు సమీప భవిష్యత్తులో సమాధానం దొరికే దారులు కనిపించడం లేవు. విశ్వవిద్యాలయ ఉమ్మడి నియామకాలకు సంబంధించిన ఫైలు గవర్నర్ టేబుల్ మీది నుంచి రాష్ట్రపతి భవనానికి చేరి కొన్ని నెలలు గడుస్తున్నా ప్రగతి కనిపించడం లేదు.విశ్వవిద్యాలయ స్వయం ప్రతిపత్తిని కాపాడడం,అవసర నిధులను కేటాయించడం,విద్యను పరిశోధనలకు ముడిపెట్టడం,విద్యాప్రమాణాలు పెంచడం,విద్యార్థులు,అధ్యాపకుల నిష్పత్తిని కాపాడటం,పాలనాసంస్కరణలు తేవడం,క్యాంపస్‌లో విద్య వాతావరణాన్ని నెలకొల్పడం, అధ్యాపకుల నియమకాల్లో రాజకీయ జోక్యాన్ని తగ్గించడం,ఆధునిక డిజిటల్ యుగ మేధోవికాసం ఫలించడం, నైపుణ్య యువత దేశాభివృద్ధిలో భాగస్వామ్యం చేయడమే ఉన్నత విద్యలక్ష్యం.అలాంటి యూనివర్సిటీలనునిర్లక్ష్యం చేయడం సమాజానికి హానికరం. యువత నిర్వీర్యమైతే దేశపురోగాభివృద్ధి కుంటుపడుతుంది.ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం, కాకతీయ యూనివర్సిటీలో జరిగిన మాజీ ఉపకులపతుల సదస్సు, జెఎన్టీయూహెచ్ హైదరాబాద్‌లో జరిగిన సదస్సులలో అనేకమంది మేధావులు,పూర్వపు ఉపకులపతులు,ప్రస్తుతపరిస్థితుల్లో ఒప్పంద అధ్యాపకులను శాశ్వత అధ్యాపకులుగా పదోన్నతి కల్పించివారిని పరిశోధనల దిశగా ప్రేరేపిస్తేనే విశ్వవిద్యాలయాలకు మనుగడ ఉంటుందనే అభిప్రాయాలనువ్యక్తం చేశారు. మేధావుల అభిప్రాయాలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి.ఇప్పటికైనా ప్రభుత్వం విశ్వవిద్యాలయాల ప్రమాణాలను దృష్టిలోపెట్టుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యనుఅందించాలనే సంకల్పంతో ఒప్పందఅధ్యాపకులను శాశ్వతఅధ్యాపకులుగా

# సమ్మిళిత వృద్ధిలో దివ్యాంగుల పాత్ర పెరగాలి

ఐ.పి.రావు

భారతదేశంలో సుమారు 21 మిలియన్ల మంది అనగా రెండు శాతం జనాభా దివ్యాంగులుగా ఉన్నట్లు తెలుస్తోంది. దేశ సమ్మిళిత అభివృద్ధిలో వీరిపాత్ర కూడా సముచితంగా ఉండాలని పలు నివేదికలు చెబుతున్నాయి. చిన్న చిన్న లోపాలు, అంగవైకల్యం ఉన్నంత మాత్రాన వీరిపట్ల ఎవరూ వివక్షత చూపరాదు. నేరం అని కూడా గ్రహించాలి.అంతెందుకు ఇటీవల చైనాలో జరిగిన పారా ఆసియన్ గేమ్స్‌లో వీరు క్రీడా నైపుణ్యాలు, సామర్థ్యాలు ద్వారా మనదేశానికి 111 పతకాలు సాధించి దేశ గౌరవాన్ని కీర్తి ప్రతిష్టలు ఇనుమడింప చేశారు. ఇకదేశ ఆర్థికాభివృద్ధికి కేంద్రాలు అయిన పరిశ్రమలు, ఆఫీసులు, ఉద్యోగ ఉపాధి కేంద్రాల్లో అనగా 'వర్క్‌ఫోర్స్'లో వీరికి అవకాశాలు బహు తక్కువగా ఉంటున్నాయి. మొత్తం దివ్యాంగుల్లో కేవలం 36 శాతం మాత్రమే పనిలో భాగస్వామ్యం ఉండుట గమనార్హం. ఈ 36 శాతంలో పురుషులు 47 శాతం కాగా, మహిళలు కేవలం 23 శాతంగా ఉన్నారు. ఇక్కడ కూడా లింగ వివక్షత స్పష్టంగా కనిపిస్తుంది. అంతేకాకుండా దివ్యాంగుల్లో గ్రామీణ ప్రాంతాల్లో 25 శాతం ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందుతుండగా, పట్టణ ప్రాంతాల్లో కేవలం 16 శాతం మంది మాత్రమే ఉపాధి అవకాశాలు పొందుతున్నారు అని నివేదికలు చెబుతున్నాయి. కార్పొరేట్, ప్రైవేట్ రంగాల్లో దివ్యాంగులకు సరైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం లేదు. ప్రతి వంద మంది దివ్యాంగుల్లో నలుగురు ప్రభుత్వ రంగంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందుతుండగా కార్పొరేట్ రంగంలో ఒక్క శాతం మందికి మాత్రమే ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించుట అత్యంత బాధాకరమైన విషయం. భారతదేశంలో



దివ్యాంగుల హక్కుల పరిరక్షణ కోసం 'రైట్స్ ఆఫ్ పెర్సన్స్ విత్ డిజెబిలిటీస్ యాక్ట్ 2016' ఏర్పాటు చేశారు. అయినప్పటికీ ప్రైవేట్ రంగంలో సమాజంలో దివ్యాంగులకు సరైన సదుపాయాలు అందుబాటులోకి రాలేదు. 2019 ఆక్స్ఫామ్ నివేదిక ప్రకారం అవిద్య, నైపుణ్యాలు లేమి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో వెనుకబాటుతనం, చిన్నచూపు, వివక్షత లాంటి కారణాల వల్ల దివ్యాంగులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోలేకపోవుతున్నారు. వీరికి పని ప్రదేశాలు అందుబాటులో లేకపోవడం, రవాణా సౌకర్యాలు లేకపోవడంతో వర్క్‌ఫోర్స్‌లో భాగస్వామ్యం కాలేకపోతున్నారు. కార్పొరేట్ వ్యక్తులు తమతమ కంపెనీల సియస్ఆర్ నిధులు కూడా సరిగ్గాప్రాధాన్యత క్రమంలో ఖర్చు చేయడంలేదు. విద్యాసౌకర్యాలు కూడా అంతంత మాత్రంగానే ఉన్నాయి.మరిభవిష్యత్తులో మనదేశాన్ని మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందించుటకు చర్యలు తీసుకుంటున్న ప్రస్తుత సమయంలో,దేశంలో రెండుశాతంగా ఉన్న దివ్యాంగుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా చదువుతోపాటు నైపుణ్యాలు అభివృద్ధికి శిక్షణ ఏర్పాటు చేయాలి. ప్రభుత్వరంగంలో వలే ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్ అమలు జరిగేటట్లు చూడాలి. బడ్జెట్లో నిధులు ఎక్కువగా కేటాయించాలి. స్టార్టప్, చిన్నచిన్న పరిశ్రమల స్థాపనలో దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఒకేషనల్ కోర్సులు అందుబాటులోకి తేవాలి. వీరికి అనుకూలంగా పని గంటలు ఏర్పాటు చేయాలి. చట్టాలు సక్రమంగా అమలు చేయాలి. మీడియా, సమాజం కూడా దివ్యాంగులకు బాసటగా నిలవాలి. దేశాభివృద్ధిలో దివ్యాంగులకు సముచిత స్థానం కల్పించడం ద్వారా సమ్మిళిత అభివృద్ధి మరింత మెరుగ్గా ఉంటుంది. ●

# వినియోగదారుల హక్కులపై అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగనభట్ల

ప్రతి సంవత్సరం నవంబర్ 9వ తేదీన భారతదేశం అంతటా జాతీయ న్యాయసేవల దినోత్సవం జరుపుకుంటారు. 1995లో భారతదేశంలో తొలిసారిగా జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని జరుపుకున్నారు. భారత సర్వోన్నత న్యాయస్థానం ఈ వేడుక దినోత్సవాన్ని ప్రారంభించింది. సమాజంలోని బలహీనవర్గాలకు ఉచిత న్యాయ సేవలను అందించడానికి నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఏర్పాటు చేయబడింది. చట్టపరమైన అవగాహనను వ్యాప్తిచేయడం, నేర బాధితులకు పరిహారం అందించడం, లోక్ అదాలత్‌లను నిర్వహించడం దీని ఇతర లక్ష్యాలు. ఇది ప్రత్యామ్నాయ వివాద పరిష్కారం. విధానాల ద్వారా వివాదాల పరిష్కారాన్ని ప్రోత్సహించడంపై కూడా దృష్టి సారిస్తుంది. సమాజంలో ప్రతివ్యక్తి వినియోగదారుడే. ప్రతిరోజు ఎన్నో వస్తువులు కొంటాం, సేవలు పొందుతుంటాం. మనం పొందేవన్ని మేలు చేసేవిగా ఉండాలి. మేలు చేసేవి పొందడం ప్రతి ఒక్కరి హక్కు. అందుగాను ప్రభుత్వం వినియోగదారులకు రక్షణను కల్పిస్తుంది. వినియోగదారుల వివాదాల పరిష్కార కేంద్రాలు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి వినియోగదారుల రక్షణ మండళ్లు, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి సలహా సంఘాలు వినియోగదారుల సంరక్షణ కేంద్రాలు తదితర వేదికలు వినియోగదారునికి విన్నవించుకోవడానికి అందుబాటులో ఉన్నాయి. వినియోగదారుల రక్షణ మానవ ప్రాణాలకు, ఆస్తికి ప్రమాదకారక వస్తువులు, సేవల నుంచి రక్షణ పొందే హక్కుతో అవసరాలు తీర్చడమే కాకుండా దీర్ఘకాలం మన్నే వస్తువులు, సేవలను పొందాలి. సమాచారం పొందే హక్కుతో అవాంచిత వ్యాపార కార్యకలాపాల నుంచి వినియోగదారులకు రక్షణ కల్పించేందుకు వస్తు నాణ్యత, బరువు, స్వచ్ఛత, పుష్టి, ప్రమాణం గురించి తెలియ చేయాలి. నాణ్యమైన సేవలు పొందే సమాచారాన్ని తెలుసుకునే హక్కు కూడా ఉంది. వస్తువులను, సేవలను ఎంపిక చేసుకునే హక్కు, వివిధ రకాల వస్తువులు, సేవలు పొందేటప్పుడు వాటి మధ్య రేటు తెలుసుకోవడం మంచిది. సముచిత రేటులో నాణ్యత, సేవలు పొందడం ప్రాతినిధ్యం వహించే హక్కు, వినియోగదారుల ఆసక్తిని వారి అవసరాలను సరైన వేదికలు, ఫోరంలలో వినిపించడం, వినియోగదారుల సంక్షేమార్థం ఏర్పాటు చేసిన వివిధ వేదికలలో ప్రాతినిధ్యం వహించడం. వినియోగదారుల ఫోరంలో విజ్ఞప్తి చేయడం ద్వారా సేవా లోపాలు, వస్తులోపాల నుండి పరిహారం పొందే హక్కు, వినియోగదారులు మోసానికి గురైనప్పుడు ఫోరంలో కేసులు వేసి, తగిన పరిహారాన్ని పొందడం, వినియోగదారుల విద్యాహక్కుతో వినియోగదారులు నిరంతరం తమ హక్కులను తెలుసుకుంటూ తమ జ్ఞానాన్ని పెంచుకోవడం, నైపుణ్యాలను పెంపొందించుకోవడం ఎంతో అవసరం. గ్రామీణ ప్రాంతాలలో వినియోగదారుల హక్కుల పట్ల అవగాహన లేక ఎంతో మంది మోసపోతున్నారు. నూతన వ్యాపారాభివృద్ధి సంస్కరణల వల్ల ప్రస్తుత ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో, ఈకామర్స్‌లో, టెలిషాపింగ్ విధానంలో వస్తువుల్ని కొనుగోలు చేస్తున్నారు. ప్రజలను మోసగించే సైబర్ నేరాలు దీనివల్ల చోటుచేసుకుంటున్నాయి. వినియోగదారులను తప్పుడు ప్రకటనలు, సందేశాలతో మోసగించడం పెరిగిపోతున్న




ది. దీంతో వినియోగదారుల హక్కురక్షణ కోసం కొత్తచట్టాల అవశ్యకత ఏర్పడింది. 1986 నాటి చట్టం స్థానంలో 2019లో మరో చట్టాన్ని రూపొందించారు. అది ఈ2020 సంవత్సరంలో అమలులోకి వచ్చింది. వాణిజ్య వ్యాపారాల్లో ప్రభుత్వ యంత్రాంగంలో, సేవా సంస్థల్లో పనిచేసేవారు నిర్లక్ష్యంగా, మోసపూరితంగా వ్యవహరించినప్పుడు కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రపంచంలోని చట్టాలన్నింటి కన్నా మెరుగ్గా భారత దేశంలో తొలిసారి 1986లో వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని రూపొందించారు. తక్కువ సమయంలో అతి తక్కువ రుసుముతో దళారుల ప్రమేయం లేకుండా జిల్లా,రాష్ట్ర జాతీయ వినియోగదారుల ఫోరాల్ని, కమిషన్లను ఆశ్రయించి వ్యక్తిగతంగా సత్వర న్యాయం పొందే సౌలభ్యం దీని ద్వారా లభించింది. ఇప్పుడు సైబర్ నేరాల కారణంగా దానిస్థానంలో కొత్త చట్టాన్ని తెచ్చారు. ఈ నూతన చట్టాన్ని 2020జులై 20 నుంచి దేశవ్యాప్తంగా అమలు పరుస్తున్నారు. వినియోగదారులకు తక్కువ ఖర్చులో, ఇబ్బందులకు తావులేని రీతిలో శీఘ్రంగా ఫిర్యాదులను పరిష్కరించే వెసులుబాటు కల్పించాలనే సంకల్పంతో దేశవ్యాప్తంగా వేర్వేరుస్థాయిల్లో వినియోగదారు వేదికలను నెలకొల్పడం జరిగింది. వినియోగదారు రక్షణ చట్టంలోని 9వ సెక్షన్ మూడు అంచెల వివాద పరిష్కారం సంస్థ ఏర్పాటుకు మార్గం సుగమంచేసింది. (ఎ) కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసి జాతీయ వినియోగదారు వివాదాల పరిష్కార సంఘం,ఈ కోర్టునే జాతీయ సంఘంగా వ్యవహరిస్తారు. కేంద్ర ప్రభుత్వం ముందస్తుఅనుమతితో రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటుచేసే రాష్ట్ర వినియోగదారు పరిష్కార సంఘం.ఈ కోర్టునే రాష్ట్రసంఘంగా కూడా వ్యవహరిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఆ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ ఏర్పాటు చేసి వినియోగదారు వివాదాల పరిష్కార వేదిక. ఈ కోర్టునే డిస్ట్రిక్ట్ ఫోరమ్‌గా కూడా వ్యవహరిస్తారు. ఈ ఏజెన్సీలన్నీ వాటి స్వభావం,అధికారాల పరంగా క్వాసీ- జ్యుడీషియల్ యంత్రాంగంగా పనిచేస్తాయి. జాతీయ స్థాయిలో సెంట్రల్ కన్స్యూమర్ అథారిటీ అనే ప్రత్యేక వ్యవస్థను రూపొందించి తగిన విచారణాధికారాలు,విచక్షణాధికారాలు కల్పించారు.ఇందులో డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారితో కూడిన కమిటీ ఉంటుంది. నేరాలకు పాల్పడినట్లు నిరూపితమైన వ్యక్తులపై, సంస్థలపై అవసరమైన చర్యలు తీసుకుంటారు.నూతన చట్టం ప్రకారం అరెస్టులు చేయించి అధికారం, మూడు సంవత్సరాల వరకు జైలుశిక్షను, పది లక్షల రూపాయల వరకు జరిమానాను విధించే అధికారం సెంట్రల్ అథారిటీకి ఉంటుంది. జిల్లా కమిషన్లు ఇచ్చిన తీర్పులపై ఉన్నత రాష్ట్ర స్థాయి కమిషన్‌ను ఆశ్రయించేందుకు వ్యతిరేక పార్టీ కనీసం యాభై శాతం లేదా రూ. 25వేలు రాష్ట్ర కమిషన్‌లో డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. గతంలోఉన్న 30రోజులకు బదులుగా 45 రోజులుగా కాలవ్యవధిని నిర్ణయించారు. రాష్ట్ర కమిషన్‌లో ప్రెసిడెంట్‌తోపాటు విధిగా నలుగురు సభ్యులుండాలి. రెండు బెంచీలు నిర్వహించి వినియోగదారులకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేయాలి. ఈ మేరకు రాష్ట్రాలను కేంద్రం ఆదేశించింది. భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అధ్యక్షులు, సభ్యుల నియామకం కాలాన్ని ఐదేళ్లకు బదులు నాగేళ్లకు కుదించారు. గరిష్ట వయస్సు 65 ఏళ్లుగా నిర్ణయించారు. రాష్ట్ర లీగల్ సెల్ ఆథారిటీ ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కులపరిరక్షణ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలి. నూతన వినియోగదారుల హక్కు పరిరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో, కళాశాల, విశ్వవిద్యాలయాల్లో పాఠ్యపుస్తకాల్లో, పాఠ్యాంశాల్లో వినియోగదారుల విద్య,చట్టం,ప్రాధాన్యం,అమలుపై గురించి తెలియ చేయాలి. ●

## గ్యార్వీ షరీఫ్ వేడుకల్లో పీఠాధిపతి ఖాజా మొహియుద్దీన్

ఎ కొండూరు, నవంబరు 8, ప్రభాతవార్త : భద్రాది కొత్తగూడెం మొహమ్మద్ పాషా భాయ్, మొహమ్మద్ ఈసూఫ్‌లు సోమవారం ఘనంగా నిర్వహించిన గ్యార్వీ వేడుకలకు వారి ఆహ్వానం మేరకు ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్ దర్గా ఆధ్యాత్మిక వారసుడు, పీఠాధిపతి పీర్‌జాదా బాబా ముహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ పాల్గొని అక్కడ నఖీబుల్ ఔలియా అలుపెరుగని అన్నదాత శాంతి ప్రదాత హజరత్ అతావుల్లా బాబా వారి దివ్య ఆశీస్సులతో హజరత్ గౌసెపాక్ మహాత్ముల ప్రసాదాన్ని కులమతాలకతీతంగా భక్తులకు



వితరణ గావించారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది గ్యార్వీ షరీఫ్ నెల సందర్భంగా బడేపీర్ మహాత్ముల వారి పేర ప్రసాదం జెండా గంధ మహోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించి భక్తి ప్రపత్తులను చాటుకుని వారిపేర మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం ప్రజలు బాబా వారి భక్తులు మొహమ్మద్ పాషాభాయ్ మొహమ్మద్ ఈసూఫ్‌లు దర్గా అండ్ దర్బార్ సాంప్రదాయం ప్రకారం పీఠాధిపతి పీర్‌జాదా ముహమ్మద్ ఖాజా మొహియుద్దీన్‌ను ఘనంగా సత్కరించి, సన్మానించారు. పెనుగంచిప్రోలుకు చెందిన యేరువ వెంకటేశ్వరరావు (ఎర్రబ్బాయ్) జానీబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిఎస్ఐ నూతన చర్చి ప్రతిష్ఠాపన

ఎ కొండూరు, నవంబరు 8, ప్రభాతవార్త :ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు నూతన సిఎస్ఐ చర్చి ప్రతిష్టా మహోత్సవం ఈ నెల 9న గురువారం ఉదయం 11 గంటలకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ప్యారిస్ గురువులు శాయంపాలెం రెవ.నల్లగంగుల శుభాకరరాజు, కొచ్చెర్ల క్రీస్తు భూషణం తెలిపారు. ఈ కార్యక్రమంలో దిరైట్ రెవ.డా॥ తండేపూడి జార్జి కొర్నేలియస్ (బిషప్



కృష్ణా గోదావరి అధ్యక్ష ఖండం) ప్రెసిడెంట్ ఉమెన్ ఫెలోషిప్ కృష్ణా గోదావరి డయాసిస్ తండేపూడి జాషువా కుమారిచే నూతన చర్చిలో ప్రతిష్ట నిర్వహిస్తున్నట్లు అదే రోజు మధ్యాహ్నం 12 గంటలకు ప్రేమ విందు ఏర్పాటు చేసినట్లు, చీమలపాడు సిఎస్ఐ సంఘం వారు తెలిపారు.

## సమస్యల చట్రంలో కోమటికుంట

ఎ కొండూరు, నవంబరు 8, ప్రభాతవార్త :ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామ పంచాయతీ శివారుకోమటికుంట గ్రామంలో మెయిన్ రోడ్డుకు డ్రైనేజి సౌకర్యం లేకపోవడంతో కొద్దిపాటి వర్షానికే ఈ మెయిన్‌రోడ్డు చిత్తడిపుత్తడిగా మారుతుండడంతో ప్రజలు, పాదచారులు, ద్విచక్రవాహన చోదకులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి ఈ రహదారి బురద కయ్యగా మారింది. ఈ రహదారి విషయమై గ్రామ పంచాయతీ సర్పంచ్‌కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపించారు. ఈ కోమటికుంట గ్రామం మెయిన్ గ్రామ పంచాయతీ నుండి 5 కి.మీ దూరంలో శివారు గ్రామంగా అడవుల్లో గుట్టల్లో ఏకాంత ద్వీపంగా ఉంది. ఈ



గ్రామానికి నేటివరకు ఆర్టీసి బస్సు సౌకర్యం లేదు. అత్యవసరంగా ఏదైనా అసుపత్రికి వెళ్లాల్సి వస్తే ట్రాక్టర్ పైనో, ఆటోల పైనో ప్రయాణించాల్సి ఉంది. ఈ గ్రామంలో విద్యార్థులు కూడా పది ఇంటర్, డిగ్రీ చదివే విద్యార్థులు 5 కి.మీ దూరం వచ్చి విజయవాడ - తిరువూరు జాతీయ రహదారి-30పై రామచంద్రాపురం వెళ్ళి బస్సుల్లో ప్రయాణించాల్సి వస్తుంది. ఈ గ్రామానికి పోస్టల్ సౌకర్యం లేదు. అలాగే సచివాలయ పనులకు 5 కి.మీ రావాల్సి ఉంది. ఈ గ్రామం ఏర్పడి సుమారు 80ఏళ్లు అవుతుంది. స్వాతంత్ర్య వచ్చి 75 సంవత్సరాలు దాటినా ఈ గ్రామానికి నేటివరకు బస్సు సౌకర్యం పోస్టల్ సౌకర్యం ప్రభుత్వ వైద్య సౌకర్యం, ఉన్నత పాఠశాల, సరైన రహదారులు లేకపోవడం శోచనీయం. ఇకనైనా ఈ కోమటికుంట గ్రామానికి సరైన రహదారులు సిసిరోడ్లు డ్రైన్‌లు, పోస్టల్ లాంటి సౌకర్యాలు ఏర్పాటు చేసి ఇబ్బందులు తొలగించాలని ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ గ్రామంలో ప్రజలకు ఫ్లోరైడ్ వ్యాధి సోకి అనేక మంది డయాలసిస్ రోగులు మృత్యు వాతపడ్డారు. మరికొందరు డయా లసిస్ పేషెంట్లు డయాలసిస్ చేయించు కుంటూ ప్రభుత్వ వైద్య సౌకర్యాలు పొందుతున్నారు.

## పాలస్తీనా సంఘీభావ సమావేశం


గుంటూరు కల్చరల్,నవంబర్ 8,ప్రభాతవార్త : తక్షణమే కాల్పుల విరమణ,స్వతంత్ర పాలస్తీనా,స్వేచ్ఛ గాజా వంటి నినాదాలు అమెరికా,బ్రిటన్,జర్మనీ వంటి పశ్చిమదేశాలతో సహా ప్రపంచవ్యాప్తంగా హోరెత్తుతున్నాయని ఆసంఘీభావ ఉద్యమంలో భారతీయులందరం భాగస్వాములం అవుదామని అవగాహన సంస్థ సభ్యులు సమావేశం విజ్ఞప్తి చేస్తుంది.సంస్థ కార్యాలయంలో పాలస్తీనా సంఘీభావ సమావేశం జరిగింది.సమావేశంలో విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ గత నెలరోజులుగా ఇజ్రాయేల్ సేనలు సాగిస్తున్న కార్పెట్ బాంబింగ్‌లో పదివేలమందికి పైగా పాలస్తీనీయులు మరణించారని వారిలో నాలుగువేల మంది పిల్లలేనన్నారు.ఆహారం,మందులు,విద్యుత్‌ను బంద్‌చేసిన ఇజ్రాయేల్ అమానుషత్వానికి ఆకలితో మరింతమంది బలికానున్నారన్నారు.సీనియర్ సిటిజన్ నాయకులు ఆర్.వెంకటరత్నం మాట్లాడుతూ ప్రపంచ ప్రజానీకం మొత్తం వ్యతిరేకిస్తున్నా పశ్చిమదేశాల మద్దతుతో ఇజ్రాయేల్ పాలస్తీనాకు వ్యతిరేకంగా కుట్రలు నిరంతరం సాగిస్తూనే ఉందన్నారు.పాలస్తీనా సంఘీభావ ఉద్యమాన్ని బలోపేతం చేయడం ద్వారా యూదు దురంహాకార ఇజ్రాయేల్ కుట్రలను తిప్పికొట్టాలన్నారు.కార్యక్రమంలో ఇ.చంద్రయ్య,భావన్నారాయణ,ప్రసాద్‌లు ప్రసంగించారు.

## 'అవినీతి అవకాశవాదాలే ఆదర్శాలుగా సాగుతున్న పార్టీలు'

గుంటూరు కల్చరల్,నవంబర్ 8,ప్రభాతవార్త : ప్రజలను కులమతాల వారీగా విభజించి పాలిస్తూ తాయిలాలతో వారి కళ్ళు గప్పుతూ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ సమాజంలో భయభ్రాంతులు సృష్టిస్తున్న పార్టీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.అనైతిక నేతలతోనే ఇప్పుడు భారత ప్రజాస్వామ్యం విరాజిల్లుతుందని మంచినీళ్ళు తాగినంత సులభంగా మెడలో కండువాలు మార్చేసే నేతలతో దేశం లుకలుక లాడుతుందని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది. అవినీతి, అవకాశవాదాలే ఆదర్శాలుగా అఘోరిస్తున్న పార్టీ స్వామ్యం అంతమైన నాడే రాజ్యాంగ లక్ష్యాలు నెరవేరుతాయి,జన జీవన ప్రమాదాలు మెరుగుపడతామని సభ్యులు పేర్కొన్నారు.

# అమరావతి వార్త

## విజిలెన్స్ డిజితో తారక ప్రసాద్ మర్యాదపూర్వక కలియిక



విజయవాడ, నవంబర్ 8, ప్రభాతవార్త :ఎన్‌టిఆర్ భవన్‌లోని విజిలెన్స్ ఛాంబర్‌లో నూతనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ చైర్మన్ దావులూరి తారక ప్రసాద్ పలువురి ఉన్నతాధికారులని కలిశారు. అందులో భాగంగా ఏపి విజిలెన్స్ డి.జి కుమార్ విశ్వజిత్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన చైర్మన్ దావులూరి తారక ప్రసాద్‌కి అభినందనలు తెలిపారు. ఛాంబర్లో రాష్ట్ర పరిస్థితులు గురించి చర్చించిన అనంతరం ప్రస్తుత విజిలెన్స్ యందు ప్రభుత్వ అధికారులు బాధ్యతాయుతంగా ప్రజలకు జవాబుదారితనంగా ఉండాలని తారక ప్రసాద్ ప్రస్తుత డిజి విశ్వజిత్ కోరడం జరిగింది.

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా హైస్కూల్ బంద్

వీరులపాడు, నవంబరు 8, ప్రభాతవార్త :ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజన సంఘాలు విశాఖ పట్నం ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ప్రైవేటీకరణ నిరసిస్తూ బుధవారం విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చాయి. ఆ క్రమంలో వీరులపాడు హైస్కూలు బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగిపోయిందని చాలా మంది విద్యార్థులు చదువుకొని ఉద్యోగ అవకాశాలు లేక కూలీ పనులకి ఆటోలు నడుపుకునే పరిస్థితిలో దిగజారిందని అన్నారు. చాలామంది విద్యార్థులు చదువుకొని ఉద్యోగ అవకాశాలు లేక కూలీ పులకి ఆటోలు



నడుపుకునే పరిస్థితిలో దిగజారిందన్నారు. రాష్ట్రానికి వెన్నెముకగా ఉన్న ఏకైక విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం దోబూచులాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమ్మేందుకు కుట్ర పన్నిందని అన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని విద్యార్థులంతా ఐక్యంగా పోరాడి పరిరక్షించుకుంటామని అన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం కావాలంటే కడపలో ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణం జరపాలని రాష్ట్ర యువతకుఉద్యోగ అవకాశాలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని కడపలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలని అన్నారు. కార్యక్రమంలో చాట్ల రవి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## 17న సిఎం జగన్ రాక: పిఆర్కే

మాచర్ల, నవంబర్ 8 ప్రభాతవార్తః ఈనెల 17వ తేదీన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాచర్ల నియోజకవర్గానికి విచ్చేసి 1.20 ఎకరాలకు సాగునీరు అందించే వరికపూడిశెల ఎత్తిపోతల పథకంకు శంకుస్థాపన చేయనున్నారని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మాచర్ల నియోజకవర్గ పరిధిలో గురువారం నుంచి ఈ రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. గ్రామాల్లోని నేతలు, ప్రజాప్రతినిధులు, గృహసారధులు ఈ



కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తారన్నారు. అలాగే గ్రామంలోనే బస చేసి పొద్దునే వైసీపీ జెండాను ఆవిష్కరిస్తారని చెప్పారు. కరోనా వంటి మహమ్మారి వచ్చినప్పుడు కూడా భయపడకుండా సంక్షేమ పథకాలను అమలు చేశామన్నారు. గత టీడీపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో రూ. 371 కోట్లు దోచుకొని అడ్డంగా దొరికిపోయారన్నారు. ఈ రాష్ట్రంలో అభివృద్ధి లేదని చెబుతున్న టీడీపీ నేతలకు రాష్ట్రానికి కొత్తగా వచ్చిన నాలుగు ఓడరేవులు, 10 షిప్పింగ్ హార్బర్లు, 17 మెడికల్ కళాశాలలు, రెండు విమానాశ్రయాలు కనపడడం లేదా అంటూ ప్రశ్నించారు. నియోజకవర్గ ప్రజలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించనున్న వరికపూడిశెల శంకుస్థాపనలో పాల్గొని ఆయనకు కృతజ్ఞతలు తెలపాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ తురకా కిషోర్, జడ్పీటీసీ మల్లుస్వామి, మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పనిలో ఒత్తిడిని హాస్యం తగ్గిస్తుంది

గుంటూరు కల్చరల్,నవంబర్ 8,ప్రభాతవార్త : దైనందిన జీవితంలోని హాస్యం వ్యంగ్యం జీవితంలోని అనేక విషయాలను ఆహ్లాదకరంగా మారుస్తాయని హాస్యరసం లేని జీవితం నిస్సారం,నిర్జీవమని అవగాహన సంస్థ నిర్వహించిన హాస్యవల్లరి కార్యక్రమంలో పాల్గొన్న హాస్యప్రియులు అభిప్రాయపడ్డారు.హాస్యవల్లరి నవ్వు నవి ్వంచు కార్యక్రమంలో నాటక రచయిత కావూరి సత్యనారాయణ మాట్లాడుతూ హాస్యం దివ్య ఔషదమని ఇది మనస్సును ఆనందింపచేస్తుంది,ఉల్లాసపరుస్తుంది,ఒత్తిడి నుంచి బయట పడటానికి మనో వికాసానికి తోడ్పడుతుందన్నారు.ప్రముఖ హాస్యరచయిత బి.వి.రామ్‌కుమార్ మాట్లాడుతూ సాహిత్యంలోని సినిమాల్లో,సమాజంలోని హాస్య సంఘటనలు మనసారా నవ్వుకునేలా చేస్తాయన్నారు.పది నిమిషాలు హాయిగా,గట్టిగా నవ్వితే అది ఎలాంటి నొప్పులు,బాధలు లేని రెండు గంటల గాఢనిద్రతో సమానమన్నారు.ఈ సందర్భంగా పిసినారులూ వర్ ్ధ ల్ ్లండి,ఆనందోబ్రహ్మ,హాస్యవ్రతల్పం కామెడీ కిట్స్ అందర్ని నవి ్వంచాయి.కార్యక్రమంలో హాస్యవల్లరి కోఆర్డినేటర్ వివి రావు,హాస్యప్రియులు కోటేశ్వరరావు,భాగ్యలక్ష్మి,రాజశేఖర్, సాయిబాబు, మొగిలి,మల్లేశ్వరరావులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పద్మజ్యోతి విస్తృత పర్యటన

ఎ కొండూరు, నవంబరు 8, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు మాజీ ఎమ్మెల్యే దిరిశం పద్మజ్యోతి (వైసిపి) నియోజకవర్గంలోని మల్లేల, కోదూరు, చీమలపాడుగ్రామాల్లో బుధవారం విస్తృతంగా పర్యటించారు. మల్లేలలో వైసిపి సీనియర్ నాయకుడు,మల్లేల పిఎసిఎస్ చైర్ పర్సన్ కలకొండ రవికుమార్‌ను కలుసుకుని స్థానిక హైస్కూల్లో జగనన్న గోరుముద్ద నాడు నేడు మన బడి పనులను పరిశీలించారు. అలాగే కబాడి, ఖోఖోఆటల పోటీల్లో రాష్ట్ర, జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారులను కలుసుకుని అభినందించారు. కోదూరులో వైసిపి సీనియర్ నాయకుడు గుడిపూడి



మల్లిఖార్జునరావును చీమలపాడు హరిజనవాడలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మొక్కలకత్తి ఏసురత్నం కుటుంబాన్ని పరామర్శించారు. తిరువూరు స్వగృహంలోని క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని అనేక మంది సీనియర్ వైసిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే దిరిశం పద్మజ్యోతిని మర్యాదపూర్వకంగా కలుసుకోగా ఆమె వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దిరిశం పద్మజ్యోతి వెంట రామిశెట్టి మూర్తి కుమ్మగిరి రవీంద్ర, సూరిశెట్టి సాంబశివరావు, కొచ్చెర్ల విజయరావు మాజీ సర్పంచ్ మొక్కల కత్తి రాములమ్మ, మాజీ ఎంపిటిసి మెంబర్ మొక్కలకత్తి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## బాల్య వివాహాలను అంతం చేద్ధాం'

విజయవాడ, నవంబర్ 8, ప్రభాతవార్త: దళిత బహుజన రిసోర్ సెంటర్ (డిబిఆర్‌సి) ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్ రమాదేవి ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లా కలెక్టర్ మరియు ఐపిఎస్ అధికారులచే బుధవారం విడుదల చేయబడిన 'బాల్య వివాహాలు అంతంచేదా ్దం' పోస్టర్‌లో బాల్య వివాహ చట ్టం ఏమి చెబుతోంది. ఎవరెవరు శిక్షార్హులు, మీ ప్రాంతంలో ఎవరిదైనా బాల్య వివాహం జరిగితే ఏమి చేయాలి అనే అంశాలను వివరిస్తూ, డిబిఆర్‌సి అవగాహన ప్రతిజ్ఞ మరియు ముగింపుగా 1098 లేదా 100 నెంబరుకు ఫోన్ చేయాల్సిందిగా తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, సబ్ కలెక్టర్ అదితి సింగ్, రీజనల్ డిబిఆర్‌సి కోఆర్డినేటర్ రమాదేవి, ఓఎల ్‌సి డిబిఆర్‌సి కోఆర్డినేటర్ అన్నామని, ఎన్‌టిఆర్ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉమాదేవి పాల్గొన్నారు.

## ప్రజా రక్షణభేరి బహింంగ సభ

వీరులపాడు, నవంబరు 8, ప్రభాతవార్త :ప్రజా రక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని వీరులపాడు మండలం వీరులపాడు గ్రామంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ



ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు కోట కళ్యాణ్ మండల కార్యదర్శి చాట్ల రవి, వట్టికొండ రమేష్ భగీరథరావు, చంద్రమోహన్, వాసిరెడ్డి రాధాకృష్ణ, మహబూబ్ సుభానీ, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## 'బతుకు వర్ణం'వచన కవితా సంపుటి ఆవిష్కరణ

### --జిల్లా రచయితల సంఘం అధ్యక్ష కార్యదర్శులు సోమేపల్లి వెంకటసుబ్బయ్య,ఎస్ఎం సుభాని

గుంటూరు కల్చరల్,నవంబర్ 8,ప్రభాతవార్త : ఈనెల 11వ తేది శనివారం సాయంత్రం సంఘం ఆధ్వర్యంలో స్థానిక బ్రాడీపేట హోటల్ సింధూరి సమావేశ మందిరంలో బొమ్మ ఉమామహేశ్వరరెడ్డి రచించిన వచన కవితా సంపుటి "బతుకు వర్ణం" ఆవిష్కరణ సభ జరుగుతుందని అధ్యక్ష కార్యదర్శులు సోమేపల్లి వెంకటసుబ్బయ్య,ఎస్ఎం సుభాని లు పేర్కొన్నారు.ముఖ్యఅతిథిగా శాసనమండలి సభ్యులు కెఎస్ లక్ష్మణరావు పాల్గొంటారని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ పుస్తకావిష్కరణ చేస్తారన్నారు.ఆత్మీయ అతిథులుగా అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ,రమ్య భారతి సాహిత్య పత్రిక సంపాదకులు చెలపాక ప్రకాష్,పద్మజ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ కనిగల్పుల కృష్ణమోహన్,సోషలిస్ట్ నాయకులు మోదుగుల పాపిరెడ్డి పాలొ ్గంటారని తెలిపారు.నగరంలోని సాహితీ ప్రియులు,కవులు,రచయితలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా వెంకటసుబ్బయ్య,ఎస్ఎం సుభానీ లు తెలియజేశారు.

## సంపద సృష్టించి సంక్షేమాన్ని పంచడం చంద్రబాబుకే సాధ్యం: ఆలపాటి



తెనాలి, నవంబర్ 8, ప్రభాత వార్త : రాష్ట్రంలోని పాలకులు అట్టహాసంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసే విషయంలో జిమిక్కులు చేస్తున్నారని అందిన కాడికి అప్పులు తెచ్చి సంక్షేమం పేరుతో దోపిడి జరుపుతున్నారని ఈ విధానాలను చరమగీతం పాడి సంపద సృష్టించి సంక్షేమాన్ని పంచే సత్తాగల నేత నారా చంద్రబాబునాయుడేనని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. పార్టీ కార్యాలయంలో బుధవారం పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్ అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్లు, యూనిట్ క్లస్టర్, ఇన్‌చార్జిల ముఖ్య సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేసుకునేందుకు అవసరమైన కార్యచరణపై దిశా నిర్ధేశం చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక పాలన ప్రశ్నించిన ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయించే విధానం ప్రజల్లోకి తీసుకువెళ్ళాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రతిపక్షం పట్ల వ్యక్తిగత కక్షతో ముఖ్యమంత్రి తీసుకునే విపరీత నిర్ణయాలు ప్రజలు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. అదే విధంగా మహానాడు సభలో చంద్రబాబునాయుడు ప్రకటించిన మినీ మ్యానిఫెస్టో సూపర్ 6అంశాలను ప్రతి గడపకు చేరేలాగ కరపత్రాలు పంపిణీ చేస్తూ వాస్తవ పరిస్థితులను వివరించాలన్నారు. అదే సమయంలో ఓటరు వెరిఫికేషన్ విషయంలో కూడా చురుకుగా ఉండాలన్నారు. ఇదే సమావేశంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు ఖుద్దూస్, టెలిగ్రాం బాట్ గురించి, ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి మల్లవరపు విజయ్ బాండ్లు ఆన్‌లైన్ చేసే విధానం గురించి వివరించారు. కార్యక్రమంలో నన్నపనేని సుధాకర్, జిల్లా పార్టీ మహిళా విభాగం నాయకురాలు అన్నాబత్తుని జయలక్ష్మీ, దేవినేని రమాదేవి, రమ్య, బిసి నాయకులు జొన్నాదుల మహేష్, వసంతం అశోకవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## వినుకొండలో సామాజిక సాధికార యాత్రలో మంత్రి విడదల రజనీ

చిలకలూరిపేట, నవంబర్8, ప్రభాతవార్త: వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సామాజిక సాధికార యాత్ర బుధవారం వినుకొండ లో నిర్వహించారు. ఈ సామాజిక సాధికార యాత్ర స్థానిక శాసనసభ్యుడు బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం జరిగిన సామాజిక సాధికార యాత్రలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు, పల్నాడు రీజనల్ కో ఆర్డినేటర్ విజయసాయిరెడ్డి మరియు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

చిలకలూరిపేట, నవంబర్8, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్దిదారులకు మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పంపిణీ చేశారు. బుధవారం ఉదయం పట్టణంలోని తన నివాసంలో అవంతి సుబ్బారావుకి రూ 1,30,000, షేక్ మహబూబ్ సుభానికి రూ1,20,000లు విలువగల ఈ చెక్కులను ఆయన అబ్దిదారులకు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గారికి, శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ గారికి లబ్దిదారులు కృతజ్ఞతలు తెలియచేశారు.



## వెంకటేష్ 6వ వర్ధంతి పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు

చిలకలూరిపేట, నవంబర్8, ప్రభాతవార్త: టిడిపి సీనీయర్ నాయకుడు మద్దిబోయిన శివ కుమారుడు వెంకటేష్ 6వ వర్ధంతిని పురస్కరించుకొని మద్దిబోయిన శివ పట్టణంలోపలు సేవాకార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని రైతుబజార్ ఎదురుగా ఉన్న మదర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాలవేసి



ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సేవా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆర్కే హస్పటల్ అధినేత డాక్టర్ రామకృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు, మాజీ జెడ్‌పిటిసి మానం వెంకటేశ్వర్లు పాల్గొని 500మంది నిరుపేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమం అనంతరం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టి పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈకార్య క్రమంలో పలువురు సీనియర్ టిడిపి నాయకులు, మద్దిబోయిన వెంకటేష్ మిత్రమండలి, మద్దిబోయిన శివ బంధుమిత్రులు పాల్గొని వెంకటేష్‌కు ఘనంగా నివాళులు అర్పించారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు సిద్ధమైన ఉమ్మడి గుంటూరుజిల్లా స్కూల్ గేమ్స్, నెట్‌బాల్ జట్టు

చిలకలూరిపేట, నవంబర్8, ప్రభాతవార్త: రాష్ట్ర స్థాయి స్కూల్‌గేమ్స్, నెట్‌బాల్ పోటీలకు ఉమ్మడి గుంటూరు జిల్లా బాల, బాలికల జట్లు సిద్ధమయ్యాయి. బుధవారం ఎయంజిలో జరిగిన కార్యక్రమంలో ఎఎంజి సంస్థ ఎ మాసిలమని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లాకు మంచి పేరు, ప్రతిష్టలు తేవాలని కోరారు. అనంతరం పోటీలలో పాల్గొనే



క్రీడాకారులకు పలు సూచనలు చేశారు. అండర్ 17 విభాగంలో ఎఎంజి పాఠశాల ప్రాంగణంలో ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు కొద్దిరోజుల క్రితం శిక్షణ నిచ్చారు. అదేవిధంగా గడచిన 4 రోజులుగా వరుసగా ఈ జట్టులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఎంజి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె కృపాదానం, కోచ్‌లు షేక్ ఖాసింబుడే, కె రాజు, మేనేజర్ సుధాకర్, మనోహర్‌లతో పాటు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం గౌరవ అధ్యక్షులు పాల్ సుధాకర్, పిఈటిలు కపిల్ తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాల్లో నిఘా కెమేరాలు ఏర్పాటుచేయాలి : 'నవతరం' సుబ్రహ్మణ్యం

చిలకలూరిపేటటౌన్, నవంబర్8, ప్రభాతవార్త: పట్టణంలోని 52 ఎకరాలలో మంచినీటి చెరువు వద్ద ఉన్న టిడ్కో గృహలలో నిఘా కేమేరాలు ఎర్పాటు చేయాలని నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం మున్సిపల్ కమీషనర్‌ను కోరారు. ఈమేరకు బుధవారం కమీషనర్‌కు వినతిపత్రాన్ని ఆయన అందచేశారు. ఈ సందర్భంగా రావు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ టిడ్కో గృహలలో అసాంఘీక శక్తులు సంచారం పెరిగిందన్నారు. ఇటీవల ముంతాజ్ అనే మహిళ హత్యకు గురైన విషయం గుర్తుచేశారు. నవతరం పార్టీ చేపట్టిన నేనున్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా ఈ వినతిపత్రాన్ని అందించినట్లు రావు సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు షేక్ షమ్మీ, బాపట్ల జిల్లా అధ్యక్షుడు నలమాల తిరుపతిరావు, యద్దనపూడి మండల అధ్యక్షుడు మద్దిరాల బుచ్చియ్య తదితరులు పాల్గొన్నారు.



## బిఎల్‌ఒల పనితీరుపై తహశీల్దార్ సమీక్ష

యడ్లపాడు, నవంబర్ 8, ప్రభాతవార్త : మండలంలోని అన్ని బూత్‌లకు సంబంధించిన బూత్ లెవల్ అధికారుల సమావేశం నిర్వహించి ఇప్పటి వరకు నిర్వహించిన నిర్వహించుతున్న వాటిపై తహశీల్దార్ వైవిబి కుటుంబరావు సమీక్ష నిర్వహించారు. యడ్లపాడు గ్రామం ఒకటవ సచివాలయంలో బుధవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో నూనత ఓటర్ల నమోదు, డెత్‌లు, షిఫ్ట్ ఓట్లు, జంక్ క్యారెక్టర్, జీరో డోర్ నెంబర్లు, పది కంటే ఎక్కువ ఓట్లు కలిగిన డోర్ నెంబర్లు తదుపరి ఈ వారం నియోజకవర్గ ఎన్నిక లధికారి చిలకలూరిపేటలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలోని విషయముల గురించి బిఎల్‌వోలకు తగు సూచనలు తెలియజేసారు. ఎన్నికల విధులపట్ల బిఎల్‌వోలు అప్రమత్తంగా ఉండాలని, పెండింగ్ ఉన్న ప్రతి దరఖాస్తు డోర్ ఎంక్వయిరీ చేసి నివేదిక అందించాలని, ఎన్నికల సంఘము వారి అదేశాల మేరకు విధులు నిర్వహించాలని సూచించారు. బిఎల్‌వోల సమస్యల గురించి అడిగితెల్సుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సూపర్‌వైజర్లు, బిఎల్‌వోలు పాల్గొన్నారు.



## వాటర్ ట్యాంక్‌పై పడిన పిడుగు



యడ్లపాడు, నవంబర్ 8, ప్రభాతవార్త : మండల పరిధిలోని జగ్గాపురం గ్రామంలో భవనం పై ఉన్న వాటర్ టా ్యంకుపై పిడుగు పడిన సంఘటన బుధవారం సాయంత్రం చోటుచేసు కుంది. గ్రామానికి చెందిన పోపూరి వెంకటేశ్వరరావు భవనం పై ఉన్న వాటర్ ట్యాంక్ అంచున పడటం జరిగిందని, దీని వలన భవనానికి గాని, వ్యక్తులకు గాని ఎటువంటి ఇబ్బంది కలుగలేదని తెలుపుతున్నారు. మండలంలోని పలు గ్రామాలలో సాయంత్రం సమయంలో ఉరుములతో కూడిన వర్షం భారీగా పడటం జరిగింది.

# పల్నాడు జిల్లా వార్త



## అభివృద్ధికి కేరాఫ్‌గా చంద్రబాబు నిలిచారు : డాక్టర్ అరవింద్‌బాబు



నరసరావుపేట, నవంబర్ 8 ప్రభాతవార్త : చంద్రబాబు అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా నిలిచారని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. పట్టణంలో ఆయన బాబు ష్యూరిటీ – భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం మండలంలోని అగ్రహారం గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశంపార్టీ సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించి కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళా లోకాన్ని గౌరవించే విధంగా మహాశక్తి కార్యక్రమం ఉంటుందన్నారు. రైతులను ఆదుకోవడమే లక్ష్యంగా అన్నదాత సుఖీభవ కార్యక్రమం జరుగుతుందన్నారు. యువత కోసం యువగళం కార్యక్రమంలో నిరుద్యోగ భృతి, ఉద్యోగ అవకాశాలను ప్రకటించారని తెలిపారు. రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరవింద్‌బాబుతో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎంఏఆర్ హాస్పటల్‌లో ప్రథమ చికిత్సపై శిక్షణ

నరసరావుపేట టౌన్, నవంబర్ 8 ప్రభాతవార్త : రెడ్‌క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఎంఏఆర్ సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పటల్‌లో సిబ్బందికి ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ ఏవివి రామలింగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంఏఆర్ హాస్పటల్ ఎం.డి. మేకల చంద్రకిరణ్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, డాక్టర్ నవులూరి క్రాంతికుమార్‌రెడ్డి, డాక్టర్ వంశీనాథ్‌రెడ్డి శిక్షణ ఇచ్చారు. శిక్షణలో పాల్గొన్న వారికి ధృవపత్రాలను అందజేశారు. కళాశాలలు, కర్మాగారాలు, హాస్పటల్స్, గ్రామాలలో సిపిఆర్ శిక్షణను ఇచ్చారు. ప్రథమ చికిత్స ప్రాణాలను కాపాడేందుకు దోహదపడుతుందని తెలియజేశారు. ప్రాక్టికల్‌గా అవగాహనను ఎంఏఆర్ హాస్పటల్ సిబ్బందికి చేసి చూపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ఛైర్మన్ డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు వైస్ ఛైర్మన్ పి.వి.ఎం.శరత్‌బాబు, కోశాధికారి మురళీకృష్ణ, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశం

నరసరావుపేట, నవంబర్ 8 ప్రభాతవార్త : ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. షాదీఖానా మసీదులో ఉల్మాలు, మౌలానాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముస్లింలందరిని జాగృతం చేయడమే సమావేశ లక్ష్యమని మత పెద్దలు తెలిపారు. ఈ నెల 11వతేదీన షాదీఖానాలో భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. సభకు ముఖ్యఅతిథిగా తమిళనాడుకు చెందిన మత పెద్దలు, ముఫ్తీ సాబిల్ సాహెబ్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. ముస్లింలందరిని ఓటర్ లిస్టులో చేర్చడం, యువత చెడు దారి పట్టకుండా మంచి మార్గంలో నడిచేందుకు ఈ కార్యక్రమంలో మత బోధన ఉంటుందన్నారు. మైనార్టీ సోదరులు ఈ సభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## బాస్కెట్ బాల్ పోటీలలో వాగ్దేవి విద్యార్థుల విజయభేరి

నరసరావుపేట, నవంబర్ 8 ప్రభాతవార్త : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల మహిళా బాస్కెట్ బాల్ పోటీలలో వాగ్దేవి డిగ్రీ విద్యార్థులు మంచి ప్రతిభ చూపారు. ఈ నెల 6,7 తేదీలలో గుంటూరులో బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. వాగ్దేవి డిగ్రీ విద్యార్థులు పాల్గొని 3వ స్థానంలో నిలిచారు. విద్యార్థులకు ప్రథమ సంవత్సరం నుండి ఆటలలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని ఈ సందర్భంగా సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు తెలియజేశారు. విద్యార్థుల అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కపలవాయి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌లో డి.అమూల్య, టి.త్రివేణి, కె.వి.కృష్ణవేణి, కె.భాగ్యలక్ష్మి, వి.అనూష, పి.సాయిలక్ష్మి, ఆర్.వాణి కోటేశ్వరమ్మ, టి.భారతీ పాల్గొని అద్భుత ప్రతిభ చూపారని తెలిపారు. అభినందన కార్యక్రమంలో డైరెక్టర్లు కె.కోటేశ్వరరావు, ఓగూరి నాగేశ్వరరావు, ఎస్.సురేష్‌బాబు, ఇస్కెపల్లి కృష్ణకిషోర్, పాశం కృష్ణారావు, బాజీ తదితరులు పాల్గొన్నారు.

## రొంపిచర్లలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పర్యటన



నరసరావుపేట, నవంబర్ 8 ప్రభాతవార్త : మండల కేంద్ర మైన రొంపిచర్లలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి బుధవారం పర్యటించారు. మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ గెల్లి సుబ్బారెడ్డి పెద్ద ఖర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొ న్నారు. సుబ్బారెడ్డి చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుబ్బారెడ్డి పార్టీకి, వ్యక్తిగతంగా తమకు విలువైన సూచనలు, సలహాలు అందించారని తెలిపారు. ఆయన మృతి చాలా బాధాకరమన్నారు. గ్రామ అభివృద్ధిలోనూ ఆయన కీలకపాత్ర పోషించారని తెలిపారు. అదే విధంగా గ్రామంలో పర్యటించి పార్టీ నాయకులు, కార్యకర్తలను ఆయన కలిశారు. వివిధ అంశాలను వారితో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వెంట వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## నరసరావుపేటలో వై ఏపి నీడ్స్ జగన్

నరసరావుపేట, నవంబర్ 8 ప్రభాతవార్త : నియోజకవర్గంలో వైఏపి నీడ్స్ కార్యక్రమాన్ని గురువారం నుండి ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఈ అంశంపై మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేకంగా ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ ప్రతి రోజూ ఒక సచివాలయంలో ప్రభుత్వం ద్వారా జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలన్నారు.



ఆయా సచివాలయాల పరిధిలో ఎంత మందికి ఏఏ మేలు జరిగిందో వివరించాలన్నారు. అదే విధంగా ఏఏ పథకం ద్వారా ఆ కుటుంబాలకు మేలు జరిగిందో స్పష్టంగా తెలియజేయాలన్నారు. గ్రామంలోనూ, పట్టణాలలోనూ టిడిపి హయాంలో ఏం జరిగింది, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చాక ఎంత మంచి జరిగింది ఖచ్చితంగా తెలపాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో లబ్దిదారుల వివరాలను ప్రదర్శించాలన్నారు. సంక్షేమమే అభివృద్ధి అని ప్రభుత్వం రుజువు చేసిందన్నారు. 2019లో జిడిపిలో ఏపి 22వ స్థానంలో ఉంటే ఇప్పుడు ఒకటవ స్థానంలో ఉందన్నారు. వాలంటీర్ల ద్వారా ప్రతి పథకాన్ని గడప ముంగిటకే ప్రభుత్వం తీసుకెళ్తుందన్నారు. పూర్తి పారదర్శకంగా ఎటువంటి అవినీతికి అవకాశం లేకుండా లక్షల కోట్ల రూపాయలు పేద ప్రజల ఖాతాలలోకి చేరాయన్నారు. వాస్తవాలను ప్రజలకు ఈ కార్యక్రమం ద్వారా తెలియజేయాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి నాయకులకు, కార్యకర్తలకు సూచించారు.

## 14 నుండి గ్రంథాలయ వారోత్సవాలు

నకరికల్లు, నవంబర్ 8 ప్రభాతవార్త : మండల కేంద్రమైన నకరికల్లు శాఖా గ్రంథాలయంలో ఈ నెల 14 నుండి 20వతేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి కేసరి రమణారెడ్డి తెలియజేశారు. వారోత్సవాలలో పుస్తక ప్రదర్శన, డ్రగ్స్‌పై అవగాహన, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం పోటీలు, మహిళలకు మ్యూజికల్ ఛైర్స్ వంటి పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. చివరి రోజైన 20వతేదీ ముగింపు రోజున పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం జరుగుతుందన్నారు.

## ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం

మాచర్ల, నవంబర్ 8 ప్రభాతవార్తః టీడీపీ, జనసేన నేతలమంతా ఐక్యంగా ఉండి ప్రభుత్వ ప్రజా వ్యతిరేఖ విధానాలు ప్రజల్లోకి తీసుకెళ్దామని జనసేన నేతలు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలో టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డిని ఆయన నివాసంలో జనసేన నేతలు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డిని దుశ్శాలువలతో



సన్మానించారు. వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కలిసికట్టుగా ఉండి సమావేశాలు నిర్వహించుకొని ఏకతాటిపై నడుద్దామన్నారు. ఈ కార్యక్రమంలో పులిహరి, బూసా రామాంజినేయులు, గుండెబోయిన సాంబశివరావు, గంధం మల్లయ్య, కేశనపల్లి కృష్ణబాబు, బీమా అమరయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా గురువారం మాచర్ల పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ, జనసేన ఉమ్మడి సమావేశం నిర్వహించనున్నారు.

## పంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వకుంటే పని ఎలా చేస్తారు?

కారంపూడి, నవంబరు 8 ప్రభాతవార్త: గ్రామ పంచాయతీలలో నిధుల్లేవు. సిబ్బందికి జీతాలు ఇవ్వకుంటే పనులు ఎలా చేస్తారని పేటసన్నెగండ్ల ఎంపీటీసీ గాడిపర్తి పూర్ణయ్య రమాదేవి, ఒప్పిచర్ల, కాచవరం సర్పంచులు ప్రశ్నించారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మేకల శారదాశ్రీనివాసరెడ్డి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. సిబ్బంది జీతభత్యాలు సర్పంచ్ చెల్లించాలనడం, ఎక్కడ నుండి తీసుకురావాలని కాచవరం సర్పంచ్ అన్నారు. గ్రామపంచాయతీలకు మంజూరైన 15వ ఆర్థిక సంఘం నిధులు జాగ్రత్తగా వినియోగించుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి అన్నారు. ఉపాధిహామీ, జలజీవన్ మిషన్ ద్వారా మాత్రమే నిధులు మంజూరవుతున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తాగునీటి అవసరాల కోసం మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. గ్రామ పంచాయతీల నుండి ఖర్చు పెట్టే నిధులు అధికారులు రికార్డెడ్‌గా ఉండాలన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బంది వారి విధుల జాబితాను కార్యాలయం ముందు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ ఆదేశాల మేరకు ఈ నెల 20వ తేదీలోపు అన్ని కార్యాలయాల్లో ఉద్యోగుల జాబితా ఉండాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆచితూచి పనిచేయాలని కోరారు. ఇష్టానుసారంగా పనిచేస్తే కష్టాలు తప్పవన్నారు. నాగులేరు పరివాహక గ్రామాల్లో నీటి నిల్వలు చేసేందుకు కారంపూడి, పెదకొదమగుండ్ల, భట్టువారిపల్లె, కాచవరం, ఇనుపరాజుపల్లె గ్రామాల్లో చెక్‌డ్యాంల నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ కింద నిధులు మంజూరవుతున్నట్లు తెలిపారు. జలజీవన్ మిషన్ కింద ప్రతి గ్రామంలో బోరు పైపులైన్ల ద్వారా నీరు అందించడం జరుగుతుందని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్ తెలిపారు. 2015 నుండి నీటి ఎద్దడి ఏర్పడలేదని, ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా నీటి సమస్య తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి ఇంట్లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం తగిన నిధులు విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. సర్పంచులు, కార్యదర్శులు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునే విధంగా చూడాలన్నారు. సంపద సృష్టి కేంద్రాలను పూర్తి చేసి సంపద తయారయ్యే విధంగా చూడాలన్నారు. 2023–24 ఆర్థిక సంవత్సరం అంచనా బడ్జెట్, బంగారుతల్లి, స్వచ్ఛసంకల్పంపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ షేక్ షఫి, డిప్యూటీ తహశీల్దారు కీర్తిసుధాస్రవంతి, ఈఓపీఆర్‌డీ సత్యప్రసాద్, పీఆర్ఏఈ సురేంద్ర, విద్యుత్ ఏఈ కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామసర్పంచులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా పట్టు సాధించాలి: ప్రిన్సిపల్ నయోమి

కారంపూడి, నవంబరు 8 ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా పట్టు సాధించాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కె.నయోమి అన్నారు. బుధవారం పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు క్రీడలను ప్రారంభించారు. నవంబరు 14న బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, త్రోబాల్, క్రికెట్ పోటీలు నిర్వహించారు. 6 నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు ఈ నెల 14న జరగనున్న కార్యక్రమంలో బహుమతులు అందించనున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఛైర్మన్ ఏరువ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ శుభశ్రీ, పీఈటీ రమేష్ పాల్గొన్నారు.

## రైల్వే లెవల్ క్రాసింగ్ పై ప్రజలకు అవగాహన

రాజుపాలెం, నవంబర్ 8 ప్రభాతవార్త : మండలంలోని రాజుపాలెం గ్రామంలో బుధవారం రైల్వే అధికారులు లెవల్ క్రాసింగ్ పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైల్వేగేటు మూసి ఉంచినప్పుడు, తెరిచేటప్పుడు పట్టాలు దాటకూడదని నుక్కడ్ – నాటక్స్ డ్రామా కార్యక్రమం ద్వారా వివరించారు. పశువులు రైల్వే ట్రాక్ దాటేతప్పుడు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. రాళ్ల దాడి




సంఘటనల గురించి వివరించారు. రైళ్ళలో టపాసులు, ఇతర అగ్ని ప్రమాదం సంభవించే వస్తువులు తీసుకెళ్ళరాదన్నారు. చట్టాన్ని అతిక్రమించి కార్యకలాపాలకు పాల్పడితే రైల్వే చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు కె.సత్యహరప్రసాద్, విజయ్ కీర్తి, పి.నాగార్జునరావు, సాయిరాం, గంగాధర్, కృపాకర్, రూరల్ సి.ఐ. ప్రేమయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కథా రచనలో పోటీలు



పెదకూరపాడు, నవంబర్ 8 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పెదకూరపాడు మండల స్థాయిలో కథల పోటీలను నిర్వహిస్తోంది. 9వతేదీ గురువారం ఉదయం 10 గంటలకు స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో కథ చెప్పండి, కథ రాయండి రెండు విభాగాలుగా పోటీలు ఉంటాయి. ఉన్నత పాఠశాల, కళాశాల స్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నారు. విజేతలకు నవంబర్ 14న జరిగే సభలో విలువైన పుస్తకాలు బహుమతిగా అరసం నాయకులు అందజేస్తారు. ఈ మేరకు అరసం జిల్లా నాయకులు, కార్యక్రమ సమన్వయకర్త డి.వినోద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## భారీ ఉరుములతో కూడిన వర్షం



యడ్లపాడు, నవంబర్ 8, ప్రభాతవార్త : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం వల్ల కురుస్తున్న వర్షంతో పంటపొలాలు ఊపిరిపీల్చుకుంటున్నాయి. మండలంలో గత నాలుగు రోజుల నుండి ఒక మోస్తరు నుండి అధిక జల్లులు పడుతున్నాయి. పడుతున్న భారీ వర్షానికి రైతులు బిక్కుబిక్కుమన్నారు. భారీగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం భయభ్రాంతులకు గురిచేసేవిధంగా ఉన్నాయి. గడచిన రెండు మాసాలలో ఇదే అతిపెద్ద వర్షమని అంటున్నారు రైతులు. ప్రత్తిపంటలు దెబ్బతినే అవకాశాలు ఉన్నాయని, రోజువారీ వర్షం వల్ల తొలకరి అశాజనకంగా ఉంది అనుకుంటే చివరికి అల్పపీడనాలవల్ల పడుతున్న వర్షాలు పంటలకు ఇబ్బందులు రానున్నాయని, త్వరితగతిన పొలాలకు ఎరువులు అందజేయవలసి ఉందని అంటున్నారు.

# ప్రజాధనాన్ని లూటీ చేయడమే అభివృద్ధా?

## మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్

పొన్నూరు, నవంబరు 8,ప్రభాతవార్త: ప్రజా ధనాన్ని లూటీ చేయడమేనా ఎమ్మెల్యే కిలారి, వైకాపా నాయకులు చెప్పే అభివృద్ధి అంటే అని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ధ్వజమెత్తారు. పట్టణంలోని పలు వార్డుల్లో బుధవారం నరేంద్రకుమార్ పర్యటించి ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో వేసిన రోడ్లు, డ్రెయిన్లను పరిశీలించారు. వైకాపా ప్రచార ఆర్భాటాలకు తప్ప మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. నియోజకవర్గంలో నిర్వహించే ప్రతి ఒక్క పనిని ఎమ్మెల్యే కిలారి తన అనుమాయులకు కట్టబెట్టి



ప్రజాధనాన్ని దోచుకొంటున్నారన్నారు. పట్టణంలో చేస్తున్న అభివృద్ధి పనులు వైకాపా నాయకుల దోపిడీ కేంద్రంగా మారాయన్నారు. పలు వార్డుల్లో వైకాపా ప్రభుత్వం నాసిరంగా అభివృద్ధి పనులు చేపట్టి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు. పట్టణంలోని 26వ వార్డులో ఆరు నెలల క్రితం డ్రెయిన్ నిర్మాణం చేపట్టారన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో నిర్మాణం చేసిన మరుసటి రోజునే కూలిపోయిందన్నారు. అంటే ఏ విధంగా నాణ్యతా ప్రమాణాలు పాటించారో అర్దమవుతుందన్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ఆ వైపు నాయకులు కన్నెత్తి చూడలేదన్నారు. దీంతో స్థానిక గృహాల వాసులు మురునీటి కాలువ దాటాలంటే ఇబ్బందులు పడుతున్నారన్నారు. మూడవ వార్డు తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్మించిన సీసీ రోడ్డు నాలుగు నెలలకే గుంతలు పడి రాళ్ళు పైకి లేచి దెబ్బతిందన్నారు. రోడ్డు ప్రమాదకరంగా ఉందని హెచ్చరిక పేరుతో ఎర్ర రంగుతో ప్రమాదమని స్వయంగా నరేంద్రకుమార్ వ్రాసినట్లు చెప్పారు. ఎస్టీ కాలనీలో అసంపూర్ణంగా వదిలేసిన ఎస్టీ కమిటి నిర్మాణాన్ని పరిశీలించారు. అక్కడే అపార్టుమెంట్ వద్ద వైకాపా నాయకుడికి చెందిన కుమారుడు వేసిన నాసిరకం సిమెంట్ రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ నాసిరకం నిర్మాణాలతో వైకాపా నాయకుల జేబులు నిండితే ప్రజాధనం వృధా అయిందన్నారు. సీసి రోడ్లు, నాడు-నేడు పేరుతో చేసిన పాఠశాల అభివృద్ధి పనులు కూడా నాసిరకంగానే ఉన్నాయని, వీటిన్నంటిపై విచారణ చేసి కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నరేంద్రకుమార్ వెంట బండ్లమూడి బాబూరావు, ఆకుల సాంబశివరావు, మాదల వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణచౌదరి, షేక్ బాజిసాహెబ్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, కామంచి సుబ్బారావు, పిన్నమనేని కోటేశ్వరరావు, చలమశెట్టి సీతారామయ్య,బండారు వంశీకృష్ణ, నిమ్మగడ్డ ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉనికి కోసమే నరేంద్ర పాట్లు

## -వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల

పొన్నూరు, నవంబరు 8,ప్రభాతవార్త: వైకాపా ప్రభుత్వ పాలనలో ప్రస్తుత ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఉనికి కోసమే మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పాట్లు పడుతున్నారని వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత లేదని నరేంద్రకుమార్ చెప్పడంలో వాస్తవం లేదన్నారు.



టిడిపి ప్రభుత్వ హయాంలో పట్టణంలోని 20వ వార్డులో కాలువ కూలిపోతే, దాన్ని పున : నిర్మాణం చేయకుండా సంబంధిత కాంట్రాక్టర్‌కు నిధులు ఇచ్చిన చరిత్ర టిడిపిదేనన్నారు. 26వ వార్డులో కూలిపోయి కాలువకు ఇంత వరకు సంబంధిత కాంట్రాక్టర్‌కు నిధులు ఇవ్వలేదన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తేనే బిల్లులు చెల్లించడం జరుగుతుందన్నారు. తమ ప్రభుత్వం పారదర్శకతకు నిదర్శనమన్నారు. 25 ఏళ్ళగా రోడ్ల విస్తరణ చేపట్టని నరేంద్రకుమార్, తమ ఎమ్మెల్యే ఆ కార్యక్రమాన్ని చేపడితే ఓర్చుకోలేకే విమర్శలు చేస్తున్నారన్నారు. భవనాల రిపేర్ల కోసం రూ.3.80కోట్లు ప్రత్యేక నిధులు తెచ్చి ఇచ్చిన ఘనత ఎమ్మెల్యే కిలారిదేనన్నారు. త్వరలో కాలువలు, రోడ్ల నిర్మాణాలు చేపట్టి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ పనుల కోసం ప్రభుత్వం రూ.7కోట్లు మంజూరు చేసిందన్నారు. ఇప్పటికే టెండర్లు కూడా పిలవడం జరిగిందన్నారు. రోడ్ల విస్తరణ పనులను కూడా నరేంద్రకుమార్ రాజకీయం చేస్తున్నారన్నారు. భవన యజమానులకు అబద్దాలు చెప్పి నిజం చేయాలని చూస్తున్నారని, ఇది సరైన విధానం కాదన్నారు. మాజీ కౌన్సిలర్ మూకిరి అనీల్‌కుమారి మాట్లాడుతూ నరేంద్రకుమార్ 25సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫమలయ్యారన్నారు. పట్టణ వైకాపా అధ్యక్షుడు ఎంఎ మహమ్మద్ మాట్లాడుతూ ముస్లీంలకు న్యాయం జరిగిందంటే నాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వల్లేనన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు రుద్రపాటి ఆదిశేషు, యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యందేటి వెంకటసుబ్బయ్య మాట్లాడారు. సమావేశంలో ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు వట్టిప్రోలు రంగారావు, సర్పంచి భవనం వంశీరెడ్డి, నాయకులు గోపిశెట్టి వాసు, షేక్ వలిబాష, గేరా సంజీవ్, మూర్తి రాజు, పల్లిక శ్యామ్‌బాబు, దేవరకొండ గోపి తదితరులు పాల్గొన్నారు.

# రికార్డులు సక్రమంగా నిర్వహించాలి



పొన్నూరు, నవంబరు 8,ప్రభాతవార్త: విద్యార్థులకు సంబంధించిన అన్ని రికార్డులను సక్రమంగా నిర్వహించాలని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ ఆదేశించారు. మండల పరిధిలోని వెల్లలూరు ఎంపిపిఎస్ పాఠశాలను బుధవారం ఆయన సందర్శించి తనిఖీ చేశారు. విద్యార్థులకు సంబంధించిన హాజరపట్టీని, ఇతర రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు సంబంధించిన రికార్డుల్లో ఎలాంటి తపొ ్ఫప్పులు లేకుండా చూడాలన్నారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. మెనూ అమలవుతుందా..?లేదా..?అనే విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకొన్నారు.

# మహాకుంబాభిషేకానికి భక్తులు సహకరించాలి

పొన్నూరు, నవంబరు 8,ప్రభాతవార్త: పట్టణంలో కొలువై వున్న సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయంలో ఈ నెల 27,28,29తేదీలలో జరిగే మహా కుంబాభిషేకంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని సహకరించాలని మహా కుంబాభిషేక నిర్వహణ కమిటి సభ్యుడు పులిపాక వెంకట సత్యసాయి



వరప్రసాద్ కోరారు. స్థానిక భావనారాయణ స్వామి దేవాలయ ప్రాంగణంలో బుధవారం కమిటి సభ్యులు సమావేశమయ్యారు. మహాకుంబాభిషేక నిర్వహణపై పలువురు సభ్యులతో చర్చించారు. భక్తుల నుంచి విరాళాలు సేకరించేందుకు స్వర్ణపురి భావదేవ మహా కుంబాభిషేక నిర్వహణ కమిటి పేరున బ్యాంకు ఖాతాను తెరిచారు. విరాళాలు ఇవ్వదలచుకొన్న దాతలు ఎకౌంట్ నెం:18732101000079, ఐఎఫ్ఎస్‌సి కోడ్:యుబిఐఎన్918733కు జమ చేయవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో సభ్యులు సిహెచ్‌ఎల్ఎన్ ప్రభాకర్, కారుమూరి శ్రీనివాస్, గోపాలం రామనారాయణ్, ఇనగంటి సుబ్బారావు, కొల్లిపర శ్రీనివాస్ ఉన్నారు.

# 'వై ఏపి నీడ్స్ జగన్' విజయవంతం

మంగళగిరి,నవంబర్ 8,ప్రభాతవార్త : మంగళగిరి నగరంలోని వైదేహి కళ్యాణమండపంలో బుధవారం సాయంత్రం జరిగిన వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా భారీగా వైఎస్సార్ సిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా పార్టీ రీజనల్ కోఆర్డినేటర్స్ రాజ్యసభ సభ్యులు ఆళ్ళ



అయోధ్యరామిరెడ్డి,ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్,జిల్లా పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్,పార్టీ నియోజకవర్గ పరిశీలకులు నిమ్మకాయల రాజ నారాయణ యాదవ్,ఆప్కో ఛైర్మన్ గంజి చిరంజీవి నగర,పట్టణ,మండల వైఎస్సార్‌సిపి అధ్యక్షులు జెసిఎస్ కన్వీనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు ప్రసంగిస్తూ ఇచ్చిన హామీలను అమలుపరిచిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కి చెందుతుందని అన్నారు.పేదవాడి సంక్షేమం కోసం రానున్న ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించాలన్నారు.దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయనన్ని సంక్షేమ పథకాలు ఎస్సీ,ఎస్టీ బిసి మైనార్టీ వర్గాలకు అందించిన గొప్ప మనస్సున్న ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో నిలిచిపోతారని అన్నారు.సంక్షేమం,అభివృద్ధి వైసీపీ గెలుపుకు కారణాలు అవుతాయన్నారు.

# ఓటర్ల జాబితాలో తప్పులు సరిదిద్దండి

సత్తెనపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త : గత నెల 27న ప్రచురించిన ఓటర్ల జాబితాలో తప్పులను సరిదిద్దాలని టిడిపి నాయకులు అన్నారు. ఈ మేరకు బుధవారం తహశీల్దార్ సురేష్‌కు టిడిపి



నాయకులు వినతిపత్రం అందజేశారు. ఓటర్ల జాబితాలో జీరో డోర్ నెంబర్ ఉన్న, అసలు డోర్ నెంబర్ లేకుండా ఓటర్ల జాబితాలో కొన్ని పేర్లు ఉన్నాయన్నారు. జాబితాలో అవకతవకలను సరి చేసి పారదర్శకంగా తుది జాబితాను ప్రచురించాలని వారు కోరారు. వినతిపత్రం అందించిన వారిలో టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి నూర్‌బాషా జానీబాబు, ఉపాధ్యక్షులు శిఖా ఏడుకొండలు, జిల్లా తెలుగుయువత కార్యదర్శి జొరిగే శ్రీనివాస్ ఉన్నారు.

# చిల్లర దుకాణంలో అగ్ని ప్రమాదం



సత్తెనపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త : మండలంలోని మాదల గ్రామంలో అగ్ని ప్రమాదం సంభవించింది. దుకాణ నిర్వాహకుడు పొట్టి శ్రీను తెలిపిన వివరాల ప్రకారం ఇంటిలోని గ్యాస్ లీకై మంటలు చెలరేగాయన్నారు. ఈ ప్రమాదంలో ఇంటి ఆవరణలో ఉన్న చిల్లర దుకాణానికి మంటలు వ్యాపించి పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందన్నారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం చేరవేయడంతో అక్కడకు చేరుకున్న అగ్నిమాపక వాహనం మంటలను అదుపులోకి తెచ్చింది.

# పల్నాడు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులుగా సుబ్బారావు నియామకం



సత్తెనపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులుగా బుడగాల సుబ్బారావు బుధవారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ తనను ఉపాధ్యక్షునిగా నియమించిన జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పట్ల అంకితభావంతో పని చేసి పార్టీ విజయానికి కృషి చేస్తానని సుబ్బారావు తెలియజేశారు. నూతనంగా నియమితులైన సుబ్బారావును పలువురు టిడిపి నాయకులు అభినందించారు.

# ప్రతి మహిళ రాజకీయ చైతన్యంతో ముందుకు నిలవాలి

అమరావతి, నవంబర్ 8 ప్రభాతవార్త : స్వాతంత్ర్యం శాంతి అభ్యుదయం ఆశయ సాధనే లక్ష్యంగా 1938లో ఆవిర్భవించిన ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య ఉద్యమ స్ఫూర్తితో ప్రతి మహిళ రాజకీయ చైతన్యంతో ముందుకు నిలవాలని ఏపి మహిళా సమైక్య జిల్లా నాయకురాలు చెరుకుపల్లి నిర్మల అన్నారు. బుధవారం మండల కేంద్రమైన అమరావతిలోనే సిపిఐ కార్యాలయంలో పెదకూరపాడు



నియోజకవర్గ మహిళా సమైక్య ప్రథమ మహాసభ నిర్వహించారు. సభకు బైరాపట్నం వరలక్ష్మి అధ్యక్షత వహించారు. సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని నిర్మల మాట్లాడుతూ సామ్యవాద స్త్రీ విముక్తి స్త్రీ పురుష సమన్వయం హక్కుల కల్పన కోసం నిరంతరం ఉద్యమిస్తూ వాడవాడలా మహిళ హక్కులపై ఉద్యమిస్తుందన్నారు. పరాయి పాలన వ్యతిరేకంగా బ్రిటీష్ సామ్రాజ్యవాదులు సాగించిన నియంత పాలన మారణ హోమానికి వ్యతిరేకంగా సాగిన పోరాటంలో మహిళలు ప్రథమ స్థానంలో నిలిచి స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగిన చరిత్ర గల ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య నీ ప్రతి వాడల్లో విస్తరింపచేసే విధంగా చర్యలు చేపట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుమారి, బైరాపట్నం రామకృష్ణ, మునగోటి శ్రీనివాసరావు, కె.చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారు.

# అభిమానుల మధ్య ముంతాజ్ పుట్టిన రోజు వేడుకలు

పెదకూరపాడు, నవంబర్ 8 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని అంకమ్మ తల్లి దేవాలయ సమీపంలో టిడిపి జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి షేక్.ముంతాజ్ పుట్టిన రోజు వేడుకలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. ప్రజా సమస్యలు తన సమస్యలుగా ఫీలై వారి కోసం వారి



సమస్యలు తీర్చడం కోసం అహర్నిశలు పని చేసే వ్యక్తి ముంతాజ్ అని వారన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా టిడిపి కార్యదర్శి ముంతాజ్ కు కేక్ తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియమ నిబద్ధతకు మారుపేరు ముంతాజ్ అనే పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసే వ్యక్తి ముంతాజ్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు, వెంకాయమ్మ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండువగా శ్రీషిర్డిసాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు



కొల్లిపర,నవంబరు 8 ప్రభాతవార్త: మండల కేంద్రం కొల్లిపరలోని షిర్డినగర్‌లో కొలువైఉన్న శ్రీషిర్డి సాయిబాబా 21 వ వార్షికోత్సవ వేడుకలు కన్నుల పండువగా జరుగుతున్నాయి.వేడుకల్లో భాగంగా స్వామివారికి కాగడహారతి, పుణ్యాహ వచనం, అఖండదీపారాధన, మండ పారాధన,మహన్యాస పారాయణ,విశేష అర్చనలతో పాటు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.కోరిన కోర్కెలు తీర్చే శ్రీసాయిబాబా కావటంతో భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి బాబాను భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తున్నారు.బాబా భక్తులతో పాటు భజన బృందాలు ఉదయం నుంచి సాయంత్రం వరకు తాళాల భజనలు నిర్వహించారు.అర్చకులు కొల్లిపర కుమారస్వామి సాయిబాబా విశిష్టతను వివరించారు.వార్షికోత్సవం పురస్కరించుకుని బాబా మందిరాన్ని విద్యుత్‌దీపాలతో సుందరంగా తీర్చిదిద్దారు.కమిటీ సభ్యులు భక్తుల సౌకరా ్యర్థం తగిన ఏర్పాట్లు చేసారు.

# గర్భిణీలు ఆరోగ్యసూత్రాలను పాటించాలి: లక్ష్మీసుధ

కొల్లిపర,నవంబరు 8 ప్రభాతవార్త: గర్భిణీలు ఆరోగ్యసూత్రాలను తప్పనిసరిగా పాటించాలని మండల వైద్యాధికారి లక్ష్మీసుధ అన్నారు.బుధవారం మండల పరిధిలోని వల్లభాపురంలో డాక్టర్ వైఎస్సార్ కుటుంబ వైద్యవిధానం కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారులు ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేసారు.గర్భిణీలకు,బాలింతలకు జాగ్రత్తలు



తగిన సూచనలు,సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా లక్ష్మీసుధ మాట్లాడుతూ గర్భిణీలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవటం మంచిదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వైఎస్సార్ కుటుంబ వైద్య విధానాన్ని గ్రామీణ ప్రజలు సద్వినియోగించుకోవాలన్నారు.కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంటు నాగమల్లీశ్వరరావు,ఆరోగ్య సిబ్బంది,అంగన్‌వాడీ,ఆషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంగంలో నూతన ఉత్పత్తులు ఆవిష్కరణ

పొన్నూరు, నవంబరు 8,ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమూడి సంగం డెయిరీలో పదమూడు రకాల నూతన బేకరి ఉత్పత్తులు, స్వీట్లను బుధవారం సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ



నరేంద్రకుమార్, డైరెక్టర్లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఛైర్మన్ నరేంద్రకుమార్ మాట్లాడుతూ సంగం డెయిరీ పాల పదార్థాలను కంపెనీ వివిధ దశలలో 114రకాల పరీక్షలు నిర్వహిస్తుందని చెప్పారు. ఎనిమిది వేలకుపైగా డిస్ట్రిబ్యూటర్లు, ఏజెంట్ల ద్వారా 82రకాల పాలు, పాల ఉత్పత్తులను, 160 వివిధ పరిమాణాల్లో లక్షలాది గృహాలకు సరఫరా చేస్తున్నామన్నారు. ఏపిలో 6,720గ్రామాల్లో విస్తరించి 1.50లక్షల మంది పాడి రైతుల నుండి సంగం డెయిరీ ప్రతి రోజు 7.80లక్షల లీటర్ల పాలను సేకరిస్తుందన్నారు. సాంకేతిక అధునాతన పాంట్లలో ఉత్పత్తులను తయారు చేస్తున్నామన్నారు. డెయిరీలో అత్యాధునిక టెక్నాలజీతో యాంత్రీకరణ ద్వారా ఆటోమేషన్ ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందన్నారు. పాడి రైతుల ఆర్థిక ప్రగతే డెయిరీ ప్రథమ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. డెయిరీ ఉత్పత్తిదారులు, వినియోగదారులు రెండు కళ్ళవంటి వారన్నారు. పంపిణీదారుల, ఏజెంట్ల ఆదాయాలను పెంచడం కోసమే వివిధ రకాల కొత్త ఉత్పత్తులను తయారు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సంగం డెయిరి డైరెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

# భక్తుల కొంగు బంగారం కనకపుట్టమ్మ తల్లి



పొన్నూరు, నవంబరు 8,ప్రభాతవార్త: భక్తుల కొంగుబంగారమై పెద్ద కొండూరు శ్రీ కనకపుట్లమ్మతల్లి విరాజిల్లుతోందని వైకాపా నాయకుడు అంబటి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం అంబటి దంపతులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకొన్నారు. అమ్మవారు అత్యంత మహిమాన్వితమై, భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరుగాంచినట్లు చెప్పారు. అమ్మవారిని దర్శించుకొని కష్టాలు చెప్పుకొంటే పరిష్కారం అవుతాయని భక్తులు విశ్వసిస్తారని చెప్పారు. తాను కూడా భార్యా సమేతంగా అమ్మవారిని దర్శించుకొని లోకం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు పండాలని కోరినట్లు చెప్పారు.

# యానాదులకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలి

## -ఎంపి మోపిదేవిని కలిసిన సంఘం సభ్యులు



పొన్నూరు, నవంబరు 8,ప్రభాతవార్త: యానాదులకు చట్ట సభల్లో ప్రాతినిధ్యం కల్పించే విధంగా నాయకులు ఆలోచన చేయాలని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యందేటి వెంకటసుబ్బయ్య ప్రభుత్వాన్ని కోరారు. యానాదుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపి మోపిదేవి వెంకటరమణరావును బుధవారం కలిశారు. గత రెండేళ్ళుగా బాపట్ల జిల్లా, చెరుకుపల్లి మండలం, గుళ్ళపల్లి యానాది కాలనీలో స్కూల్ ఏర్పాటు చేయాలని కోరడం, దాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు. త్వరలో స్కూల్ ప్రారంభించేందుకు మోపిదేవి వెంకటరమణారావు చొరవ తీసుకోవాలని యందేటి కోరారు. యానాదుల సంక్షేమానికి ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. నియోజకవర్గంలోని ఎస్టీల సమస్యలను ఎంపి దృష్టికి తీసుకెళ్ళారు. అందుకు స్పందించిన మోపిదేవి వెంకటరమణరావు సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం నాయకులు బాపట్ల బ్రహ్మయ్య, చౌటూరి రమేష్, కృష్ణకుమారి, తలపల రామకృష్ణ, గోపి,తదితరులున్నారు.

# బంద్ విజయవంతం



పొన్నూరు, నవంబరు 8,ప్రభాతవార్త: విశాఖ ఉక్కు పరిరక్షణ, కడప ఉక్కు ఏర్పాటు వంటి వాటికోసం బుధవారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ పూర్తిగా విజయవంతమైంది. ఎస్ఎఫ్ఐ, డిఐఎఫ్ఐ సంయుక్త ఆధ్వర్యంలో నాయకులు బంద్‌కు పిలుపునిచ్చారు.నాయకులు ముందుగానే పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లి బంద్‌కు సహకరించాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు ముందుగానే పాఠశాలలకు సెలవు ప్రకటించి పూర్తిగా బంద్‌కు సహకరించారు. ఇక పోతే ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు యధావిధిగా తెరుచుకోగా విద్యార్థి సంఘాల నాయకులు ర్యాలీగా వెళ్ళి బంద్‌కు సహకరించాలని కోరి ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను మూసివేయించారు. దీంతో బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా కొందరు విద్యార్థులు తలచుకొంటే ఏదైనా విజయవంతం అవుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని పలువురు తమలోని భావనను వ్యక్తం చేశారు. ఏదైనా సాధించాలంటే విద్యార్థుల ద్వారానే అవుతుందని చెప్పారు.

# విజయ్‌కుమార్‌కు పొన్నూరులో ఘన స్వాగతం



పొన్నూరు, నవంబరు 8,ప్రభాతవార్త: రిటైర్డ్ ఐఎఎస్ అధికారి జిఎస్‌కెఆర్ విజయ్‌కుమార్ నిర్వహిస్తున్న ఐక్యతా విజయ పథం యాత్ర బుధవారం పొన్నూరుకు చేరుకొంది. విజయ్‌కుమార్ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఎలాంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. వారి జీవన స్థితి గతులు ఏంటి. ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు ఏ మేరకు ఉపయోగపడుతున్నాయనే విషయాలను తెలుసుకొనేందుకు సుమారు 60రోజుల నుంచి పాదయాత్ర చేస్తున్నారు. ఈ పాదయాత్రలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను వారి కష్టాలను దగ్గరగా చూస్తున్నారు. నాడు ఆచార్య వినోబాబావే కూడా వివిధ రకాల ప్రయాణ మార్గాల ద్వారా ప్రయాణించే స్తోమత ఉన్నప్పటికీ కాలి నడకన ప్రయాణిస్తే ప్రజలను దగ్గరగా చూడవచ్చని, పేదల సాదకబాధలు తెలుసుకోవచ్చని పాయాత్రను ఎంచుకొన్నారు. అదే విధంగా విజయ్‌కుమార్ కూడా పేదల ఆర్థిక స్థితిగతులను తెలుసుకొని తమ వంతుగా వారికి ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చవచ్చో తెలుసుకొనేందుకు ఈ యాత్రను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విజయ్‌కుమార్ పుట్టిరోజు బుధవారం కావడంతో ఆయన అభిమానులు పెద్ద ఎత్తున పట్టణంలోని రేపల్లె బస్టాండ్ సెంటర్‌లో ప్రత్యేకంగా వేదికను ఏర్పాటు చేసి వేడుకలను నిర్వహించారు. ఒక పక్క జోరున వాన కురుస్తున్నా విజయ్‌కుమార్ అభిమానులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికేందుకు పోటీ పడ్డారు. ఈ కార్యక్రమంలో మాల మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు, అన్నవరపు కృష్ణచైతన్య, కుల నిర్మూలనా పోరాట సమితి అధ్యక్షుడు విద్యాసాగర్, బీసి నాయకుడు కేశన శంకరరావు, బిఎస్పీ యాతాటి కిషోర్, మౌలానా అల్తాఫ్ మురాది, వీకేసి పార్టీ రాష్ట్ర నాయకులు విల్సన్, జంగా రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన సుధీర్‌కుమార్



పెదకూరపాడు, నవంబర్ 8 ప్రభాతవార్త : జిడిసిసి బ్యాంక్ మేనేజర్‌గా సుధీర్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. వారు గతంలో అమరావతి జిడిసిసి బ్యాంక్‌లో మేనేజర్‌గా విధులు నిర్వహించి బదిలీపై పెదకూరపాడు మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు తక్కువ వడ్డీతో జిడిసిసి బ్యాంక్‌లో రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి రైతు జీడీసీసీ బ్యాంక్ అకౌంట్ కలిగి ఉండాలని కోరారు. అనంతరం బ్యాంక్ సిబ్బంది సుధీర్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు.

# వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ మానుకోవాలని డిమాండ్



పెదకూరపాడు, నవంబర్ 8 ప్రభాతవార్త : రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో సిపిఐ యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలనాడు జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంటా గోపి, పెదకూరపాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ 32 మంది విద్యార్థులు, యువకుల ప్రాణత్యాగం, అనేక మంది రైతులు తక్కువ ధరకి భూమిని అందించి నిర్మించుకున్న విశాఖ ఉక్కును కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్‌పరం చేస్తుంటే రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు చూస్తూ కూర్చోవటం బాధాకరమన్నారు. కేంద్రం చర్యలను ఈ పార్టీలు అడ్డుకోక పోగా కేంద్ర బిజెపి కి వంత పాడుతూ ఉన్నాయని విమర్శించారు. విభజన హామీల ప్రకారం ప్రభుత్వ రంగంలో నిర్మించాల్సిన కడప ఉక్కు పరిశ్రమను ప్రైవేట్ రంగంలో నిర్మించడం రాష్ట్రానికి పాలకులు చేస్తున్న ద్రోహం అన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ వ్యతిరేక విధానాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రజలు, విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విద్యాసంస్థలు పెదకూరపాడులో బంద్ పాటించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్పర ఉదయశంకర్, అబ్దుల్ రహీం, షేక్.అస్ఫాక్, షేక్.హాలీ శివాజీ, గోపి, వెంకట్రావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.

# విశాఖలో సేనాపతి వేట

విశ్వనటుడు కమల్‌హాసన్-ప్రముఖ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో భారీ అంచనాల మధ్య 'భారతీయుడు 2' తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే.. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలు పెంచేశాయి.. కమల్ సేనాపతి లుక్, నాటి సేనాపతికి ఏమాత్ర తీసిపోకుండా ఉంది.. లుక్ తోనే సినిమాకు సగం హైప్ వచ్చేసిందని అంటున్నారు.కాగా స్టోరీతో ఎలాంటి మ్యాజిక్ క్రియేట్ చేస్తున్నారు? అనేది ఆసక్తిగా మారింది.తాజాగా ఈసినిమా నుంచి ఓ వర్కింగ్ స్టిల్‌ను శంకర్ అభిమానులతో పంచుకున్నారు. సెట్స్‌లో శంకర్ , కమల్‌కు సీన్ వివరిస్తున్న



సమయంలో తీసిన ఫొటో ఇది..ఇందులో సేనాపతి లుక్‌లో కమల్ కన్పిస్తున్నారు. తెల్లటి పంచె, చొక్కా భుజాన టవల్ ధరించి ఉన్నారు. పక్కనే శంకర్ సీన్‌ను వివరిస్తున్నారు. ఫొటోతోపాటు శంకర్ ఓ ఆసక్తికరమైన పోస్ట్ పెట్టారు. సేనాపతిని తిరిగి తీసుకురావటానికి మీతో మళ్లీ పనిచేసే అవకాశం రావటం అద్భుతంగా ఉందన్నారు. మీరు మమ్మల్ని అలరిస్తూనే ఉంటారని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఈచిత్రానికి సంబంధించిన కొత్త షెడ్యూల్ వచ్చేవారం నుంచి మొదలు కానుందని తెలిసింది.. విజయవాడ, విశాఖ ప్రాంతాల్లో రెండు వారాలపాటు ఈ షెడ్యూల్ జరగనుంది. ఇందులో కీలకసన్నివేశాలను చిత్రీకరించనున్నారు. కమల్‌తోపాటు ప్రధాన తారాగణ మంతా ఇందులో పాల్గొననుంది. ఏడాది చివరికి షూటింగ్ పూర్తిచేయటానికి ప్లాన్ చేస్తున్నారు.. వచ్చే ఏడాదిలో రిలీజ్ చేయాలని మేకర్స్ భావించారు.

# సంక్రాంతికి ధనుష్ కెప్టెన్ మిల్లర్

నేషనల్ అవార్డు విన్నర్ సూపర్‌స్టార్ ధనుష్, హై బడ్జెట్ మూవీ కెప్టెన్ మిల్లర్. అరుణ్ మాణేశ్వరన్ దర్శకత్వం వహిస్తునాననరు. ఈచిత్రం ధనుష్ కెరీర్‌లోనే అత్యంత భారీచిత్రం . ఇప్పటికే విడుదలైన ఈసినిమా టీజర్ నేషనల్ వైడ్ గా ట్రెండ్ అయ్యింది.. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ పాన్‌ఇండియా చిత్రాన్ని 2024 సంక్రాంతికి విడుదల చేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో గుబురుగడ్డం, మ్యా సీ హెయిర్ షేడ్స్‌తో టెర్రిఫిక్‌గా కన్పిం చారు ధనుష్.. 1930-40 బ్యాక్‌డ్రాప్‌లో పెద్ద బడ్జెట్‌తో ఈచిత్రం





రూపొందుతోంది.. డాక్టర్ శివరాజ్‌కు మార్, సందీప్‌కిషన్ పవర్‌ఫుల్ రోల్స్‌లోనటించారు. ప్రియాంక అరుళ్‌మోహన్ హీరో యిన్‌గా నటిస్తోంది.. టిజి త్యాగరాజన్ సత్యజ్యోతి ఫిల్మ్స్, సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగ రాజన్ నిర్మిస్తున్నారు. టి.శరవణన్, సాయి సిద్ధార్థ సహనిర్మాతలు., ఈచిత్రం తెలుగు, తమిళ, హిందీ, భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.

ఆన్‌లొకేషన్ పిక్: విష్ణు మంచు



న్యూజిలాండ్‌లోని అందమైన లొకేషన్లలో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్టు 'కన్నప్ప' మూవీని చిత్రీకరిస్తున్నారు. ఈసందర్భంగా లొకేషన్ నుంచి తీసిన విష్ణు మంచు ఫొటో ఇది.




# ఫ్యాషన్ ఐకాన్

టాలీవుడ్ తాజా సంచలనం శ్రీలీల.. ఆమె ఇటీవల భగవంత్ కేసరి చిత్రంతో బ్లాక్‌బస్టర్ అందుకుంది.. దీంతో ఆమె స్టార్ హవా కొనసాగిస్తోంది.. ఈచిత్రం అపారమైన పశంసలను అందుకుంది.. అంతేకాదు ఇపుడుఈ భామ దాదాపు అరడజను కొత్త ప్రాజెక్టులను దక్కించుకుంది.. ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. భగవంత్ కేసరి విజయంవెలుగులోశ్రీలీల ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్ ఫొటోతో అందరి దృష్టికి ఆకర్షించటంతో చర్చనీయాంశమైంది. ఆమె అందం, ఆలంకరణ శైలి, ఆమె అభిరుచిని చాటేలా ఉన్నాయనే కామెంట్లు వచ్చాయి. ఆధునిక, ప్రేమగల చక్కదనం ఆకర్షణీయమైన సమ్మేళనాన్ని సృష్టిస్తోది.. ఆమె యవ్వల ఉల్లాసాన్ని నిజమైన బబుల్ గర్ల్‌గా కన్పిస్తోంది. అంతేకాదు మేకింగ్‌లో ఫ్యాషన్ ఐకాన్‌గా వెలుగుతోంది.

# 'రౌద్ర రూపాయనమ:..'

విభిన్నమైన టైటిల్‌తోఆకట్టుకుని, వినసొంపైన పాటలతో అంచనాలు రేకెత్తిస్తున్న చిత్రం రౌద్ర రూపాయనమ:.. బాహుబలి ప్రభాకర్ ప్రధాన పాత్రలోనటించారు. ఈచిత్రాన్ని రావుల రమేష్ క్రియేషన్స్ పతాకంపై పాలిక్ దర్శకత్వంలో రూపొందుతోంది.. రావుల రమేష్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్స్ పనులు జరుగుతున్నాయి. ఈచిత్రం నుంచి పబ్ సాంగ్‌ను తెలంగాణ



మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ లాంచ్ చేశారు.. అనంతరం తలసాని మాట్లాడారు . టైటిల్ చాలా పవర్‌ఫుల్‌గా ఉందన్నారు. పాటలను కూడ చూశానని, యువతను ఉర్రూతలూగించే విధంగా ఉందన్నాయని తెలిపారు. ఈచిత్రం విజయం అందుకోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ శివ ప్రకాష్, నిర్మాత రావుల రమేష్, నటుడు వెంకట్, దర్శకుడు పాలిక్, మోహన సిద్ధిఖి తదితరులు మాట్లాడారు.

# గోవాలో సంతోషం అవార్డుల ప్రదానం



ఈఏడాది గోవాలో సంతోషం ఫిలిం అవార్డుల ప్రదానం జరుగుతుందని అధినేత సురేష్ కొండేటి తెలిపారు. డిసెంబర్2న గోవాలో ఈ వేడుక జరుగుతుందన్నారు. ఈఏడాది తొలిసారిగా ఓటిటి అవార్డులను ప్రవేశపెట్టింది సంతోషం..అని ఈ వేడుక కూడ ఈనెల 18న జరుగుతోందని తెలిపారు.తమ సంస్థ 20 సంవత్సరాలు అవార్డులు కొనసాగిద్దామని అనుకున్నామని, 20 సంవత్స రాలు దగ్గర అయ్యిందన్నారు. ఇంకో మూడు సంవత్సరాలు కచ్చితంగా అవార్డులను అందిస్తామన్నారు. నాగార్జున, చిరంజీవి, బాలకృష్ణవంటి స్టార్ హీరోలు ఇచ్చిన ప్రోత్సాహం మరువలేనని తెలిపారు.

# స్వీట్ మెలొడీగా 'స్పార్క్'



'స్పార్క్ ది లైఫ్..అన మూవీకి సంబంధించి అప్‌డేట్స్ గత కొద్దిరోజులుగా సోషల్ మీడియా లో హడావుడి జరుగుతోంది.. రాబోయే సినిమాల్లో మంచి హైప్ క్రియేట్ చేస్తున్న మూవీస్‌లో ఇదొకటి.. ఈనెల 17న ఈచిత్రం రాబోతోంది.. టీజర్‌ను కూడ ఇటీవల విడుదల చేశారు. పోస్టర్స్‌తోనే కాకుండా సాంగ్స్‌తోకూడ సినిమాకు బజ్ పెంచే ప్రయత్నం చేస్తున్నారు. గ్లామరస్ బ్యూటీ మెహ్రీన్ ఫిర్జాదా, రుక్సార్ హీరో యిన్లుగా నటిస్తున్నారు.. రీసెంట్‌గా ఈసినిమాకు సంబంధించిన మరోసాంగ్‌ను విడుదల చేశారు. రాధేశా... అనే ఈ పాటను హేషమ్ అబ్దుల్‌వహాబ్‌కంపోజ్ చేశారు. హీరో, హీరోయిన్లపై చూపించే ప్రేమతో ఆటు ఆమె కృష్ణుడి కోసం వెతికే గోపికల కన్పిస్తోంది. లిరికల్ సాంగ్‌లో మెహ్రీన్‌తో పాత్ర హైలెట్ అయ్యింది. సినిమా టీజర్‌తోనే స్పార్క్ సినిమా ఒక డిఫరెంట్ కంటెంట్‌తో రాబోతున్నట్టు తెలుస్తోంది.. విక్రాంత్ ఇందులోపూర్తి స్టైలిష్ పాత్రలో కన్పించనున్నారు. కాలేజీ విదానయర్థి నుంచి ప్రత్యేక ఏజెంట్‌గా అతను ఎలా మారా డు.. అనే కాన్సెప్ట్‌తో సినిమా ఉంటుందని సమాచారం.. యాక్షన్‌తోపాటు మెహ్రీన్ ఫిర్జాదా , రుక్సార్‌లతోచేసిన మ్యాజికల్ రొమాన్స్ హైలెట్ అవుతుందని తెలిసింది. .

# బాలకృష్ణ కొత్త చిత్రం ప్రారంభం

నటసింహ నందమూరి బాలకృష్ణ తన అద్భుతమైన 46 ఏళ్ల సినీ ప్రయాణంలోయాక్షన్ ఎంటర్‌టైనర్‌లు, భారీ బ్లాక్‌బస్టర్ విజయాలకు పర్యాయపదంగా మారారు.. తనదైన విలక్షణ శైలితో ఎన్నో గుర్తుండిపోయే అత్యంత శక్తివంతమైన పాత్రలకు ప్రాణం పోశారనాయన. ఆయన తెరపై గర్జించినపుడల్లా చిరకాలం నిలిచిపోయే బాక్సాఫీసు రికార్డులు ఆయన సొంతమయ్యాయి.. ఇపుడు బాలకృష్ణ, బ్లాక్‌బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వంలో మరో భారీ యాక్షన్ చిత్రంతోరాబో




తున్నారు.ఇటీవల సంవత్సరాల్లో తెలుగు పరిశ్రమలో వరుస సినిమాలు నిర్మిస్తూ దూసుకుపోతున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈయాక్షన్ చిత్రాన్ని భారీస్థాయిలో నిర్మించాలని నిర్ణయించింది. ఎన్‌బికె 109 చిత్రీకరణ బుధవారం నుంచి ప్రారంభమైనట్టు తెలుపుతూ మేకర్స్ ఒక పోస్టర్‌ను విడుదల చేశారు.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ ఈచిత్రాన్ని సమర్పిస్తోంది.. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# 'అలా నిన్నుచేరి' ప్రీరిలీజ్ ఈవెంట్


దినేష్ తేజ్, హెబ్బాపటేల్, పాయల్ రాధాకృష్ణలు ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన చిత్రం అలా నిన్నుచేరి.. ఈమూవీని విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పిస్తున్నారు. అన్నిరకాల అంశాలను జోడించి ఈ మూవీని మారేష్ శివన్ తెరకెక్కించారు. కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మించారు.. చంద్రబోస్ పాటలు రాశారు. సుభాష్ ఆనంద్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 10న విడుదల కానుంది. ఈనేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. నిర్మాత కొమ్మాలపాటి సాయిసుధాకర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యే కథ అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో జరిగే కథ అన్నారు. లక్ష్యం, ప్రేమమధ్య జరిగే సంఘర్షణ




ఉంటుందన్నారు. అవుట్‌పుట్ బాగా వచ్చిందన్నారు. దర్శకుడు చక్కగా తెరకెక్కించారని తెలిపారు. కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ, సాయిసుధాకర్‌కు ఇదితొలి చిత్రమన్నారు. సినిమా చూశానని బాగా వచ్చిందన్నారు. తప్పకుండా హిట్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు. సాయి రాజేష్ మాట్లాడుతూ, మొదటి సినిమాకే ఇంత మంచి టీం దొరికిందన్నారు. నవంబర్ 10న ఈచిత్రం రాబోతోందని, అందరూ చూసి సక్సెస్ చేయాలని కోరారు. కార్యక్రమంలో సృజన , దర్శకుడు మారేష్ శివన్, దినేష్ తేజ్, హెబ్బాపటేల్, పాయల్ రామకృష్ణ, ఆండ్రూ, సంగీత దర్శకుడు సుభాస్ ఆనంద్ తదితరులు మాట్లాడారు.

# 'జపాన్' నుంచి టచ్చింగ్.. టచ్చింగ్. ఫుల్‌సాంగ్ రిలీజ్

హీరో కార్తీ తన 25వ చిత్రం 'జపాన్'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.. రాజు మురుగన్ దర్శకత్వం వహిస్తున్నారు. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్‌ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ ఆర్ ప్రభు నిర్మించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం నుంచి టచ్చింగ్, టచ్చింగ్.. పూర్తి వీడియో సాంగ్‌ను విడుదల చేశారు..ఈ పాటలోకార్తీ, అనుఇమ్మాన్యుయేల్ కెమిస్ట్రీ ఫ్యాషనేటింగ్‌గా ఉంది..



వీరిద్దరి డ్యాన్స్ మూమెంట్స్ మెస్మరైజ్ చేశాయి.. గ్రాండ్ సెట్స్, విజువల్స్ చాలా ఎట్రాక్టివ్‌గా ఉన్నాయి.. ఈచిత్రం కార్తీకి క్రేజీక్యారెక్టర్, ఎక్స్‌ట్రార్డినరీ మేకోవర్‌తోకార్తి పూర్తి భిన్నమైన అవతార్‌లో అలరించనున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ ఈచిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తోంది. దీపావళి కానుకగా ఈనెల 10న ఈచిత్రం ఘనంగా విడుదలకానుంది.

# 50 వేల మందికి నాలుగే టాయిలెట్లు



## గాజా శిబిరాల్లో దీనస్థితి!

**టెల్‌అవీల్, నవంబరు 8:** గాజాపై ఇజ్రాయెల్ చేస్తోన్న ప్రతిదాడులతో పాలస్తీనియన్లు విలవిల్లాడిపోతున్నారు. ఇప్పటికే 10వేల మంది మృత్యువాత పడగా వేల మంది తీవ్ర గాయాలతో కొట్టుమిట్టాడుతున్నారు. లక్షల మంది నిరాశ్రయులతో దక్షిణ గాజాలోని శిబిరాలు నిండిపోతున్నాయి. ఈ క్రమంలో తమ ప్రాణాలు పోతాయని తెలిసినా పాలస్తీనా వైద్యులు, నర్సులు అక్కడే ఉంటూ యుద్ధక్షేత్రంలో సేవలందిస్తున్నారని, వారే నిజమైన హీరోలని అమెరికాకు చెందిన ఓ నర్సు పేర్కొన్నారు. గాజాలో మొన్నటి వరకు సేవలందించిన ఆమె అక్కడ ఎదురవుతోన్న సవాళ్లు, పౌరుల దీనస్థితి గురించి ఓ ఇంటర్వ్యూలో వివరించారు. దక్షిణ గాజాలో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలోని ఖాన్ యూనిస్ కేంద్రంలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. దాదాపు 50 వేల మంది ఉంటే నాలుగు టాయిలెట్లు మాత్రమే ఉన్నాయి. రోజుకు నాలుగు గంటలు మాత్రమే నీటిని సరఫరా జరుగుతోంది. ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. పిల్లల్ని వెంటనే డిశ్చార్జి చేయాల్సి వస్తోంది. దాంతో కాలిన గాయాలు, స్వల్పంగా కాళ్లు, చేతులు విరిగిన చిన్నారులు అటూ ఇటు తిరుగుతుండటం కలచివేస్తోంది. సాయం కోసం వారి తల్లిదండ్రులు వేడుకుంటున్నప్పటికీ వైద్య పరికరాల సరఫరా లేకపోవడంతో ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. నీరు, ఆహారం ముప్పు మాకూ ఏర్పడింది. స్థానిక సిబ్బంది రక్షించకపోతే మేముచనిపోయేవాళ్లం. మేమున్న ప్రాంతాల మీద కూడా దాడులు జరుగుతున్నాయి. గాజాలో సురక్షిత ప్రదేశమంటూ ఏదీలేదు. ప్రతిచోట బాంబులు కురిపిస్తున్నారు. ఆసుపత్రులు మొత్తం నిండిపోతున్నాయి. అయినప్పటికీ పాలస్తీనా సిబ్బంది మాత్రం అక్కడే ఉంటూ విధులు నిర్వర్తిస్తున్నారు. భీకర దాడుల్లో చనిపోయే ప్రమాదం ఉందని తెలిసినా సాధ్యమైనంత మంది ప్రాణాలు కాపాడేందుకే మొగ్గుచూపుతున్నారు. వాళ్లే నిజమైన హీరోలు అని అమెరికన్ నర్సు వివరించారు. అమెరికాకు చెందిన ఎమిలీ కల్లాహన్ సంక్షోభ సమయాల్లో మానవతా సేవలందించే డాక్టర్స్ విత్‌ఔట్ బార్డర్స్ అనే అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థలో మేనేజర్‌గా పనిచేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం సంక్షోభం నెలకొన్న గాజాలోని అనేక ప్రాంతాల్లో 26 రోజులపాటు సేవలందించారు. తాజాగా అక్కడ పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారడంతో వారిని అక్కడ నుంచి తరలించారు. దీంతో ఆమె తిరిగి అమెరికాకు చేరుకున్నారు. ఈ క్రమంలోనే సిఎన్‌ఎన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె గాజాలోని దీనస్థితిని వివరించారు. ఇదిలా ఉంటే దాదాపు 23 లక్షల జనాభా కలిగిన గాజాలో ప్రస్తుతం 70శాతం మంది ఐక్యరాజ్యసమితి శిబిరాల్లో తలదాచుకున్నారని, సరైన సదుపాయాలు లేక అక్కడి పరిస్థితులు దారుణంగా ఉన్నాయని ఐక్యరాజ్యసమితి శరణార్థి విభాగం వెల్లడించింది.



## ఢిల్లీలో తీవ్ర వాయుకాలుష్యం

### పాఠశాలలకు శీతాకాల సెలవులు ప్రకటించిన ప్రభుత్వం

**న్యూఢిల్లీ, నవంబరు 8:** దేశరాజధాని ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుంది. చుట్టుపక్కల రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగులబెట్టడంతో పాటు ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఢిల్లీలో గాలి నాణ్యత ప్రమాదకర స్థాయికి పడిపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం తాజాగా కీలక ప్రకటన చేసింది. రాజధానిలో తీవ్ర వాయుకాలుష్యం నేపథ్యంలో ఢిల్లీలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు శీతాకాల సెలవులు ప్రకటించింది. నవంబరు 9 నుంచి 18వ తేదీ వరకు అన్ని పాఠశాలలకు ముందస్తు శీతాకాల సెలవులు ప్రకటించింది. నవంబరు 9 నుంచి 18వ తేదీ వరకు అన్ని పాఠశాలలకు ముందస్తు శీతాకాల సెలవులు ప్రకటిస్తున్నట్లు విద్యాశాఖ ప్రకటన విడుదల చేసింది. సాధారణంగా ఢిల్లీలో పాఠశాలలకు శీతాకాల సెలవులు జనవరిలోఇస్తుంటారు. అయితేఈసారి తీవ్ర వాయు కాలుష్యం కారణంగా ముందుగానే ప్రకటించారు. ఢిల్లీలో వాయు కాలుష్యం కొనసాగుతోంది. కాలుష్యానికి తోడు పెద్ద ఎత్తున పొగమంచు నగరాన్ని కమ్మేస్తోంది. దీంతో నగరంలో గాలి నాణ్యత భారీగా పడిపోయింది. పంజాబీ బాగ్‌లో గాలి నాణ్యత సూచీ 460కి చేరింది. ఆనంద్ విహార్‌లో 452, ఆర్‌కెపురంలో 433గా నమోదైందని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ పేర్కొంది. ఢిల్లీ అంతటా గాలి నాణ్యత అధ్వాన్నంగా కొనసాగుతోందని పేర్కొంది.

కాలుష్యం నేపథ్యంలో ఢిల్లీతో పాటు నేషనల్ క్యాపిటల్ రీజియన్ పరిధిలోని గౌతమ్ బుద్ధానగర్, ఘజియాబాద్‌లో ఉన్నత పాఠశాలలను ప్రభుత్వం ఇప్పటికే మూసివేసింది. రాబోయే ఆరురోజులపాటు ఢిల్లీలో వాతావరణం మరింత అధ్వాన్నస్థాయికి చేరుకుంటుందని అంచనా. ఉష్ణోగ్రతలు పడిపోయే అవకాశం ఉందని దాంతోకాలుష్యం స్థాయి మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే నవంబర్ 10న ఢిల్లీలో తేలిక పాటి వర్షం కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం పేర్కొంది. 13వ తేదీ వరకు ఉదయం వేళల్లో పొగమంచు పేరుకుపోతుందని పేర్కొంది.

## అమెరికా ప్రతినిధుల సభలో అరుదైన ఘటన

### తోటి సభ్యురాలి ప్రకటన సెన్సార్!

**వాషింగ్టన్, నవంబరు 8 :**పాలస్తీనా మూలాలున్న అమెరికా కాంగ్రెస్ సభ్యురాలు ఒకరు చేసిన వ్యాఖ్యలను ప్రతినిధులు సెన్సార్ చేసింది. ఇందుకోసం ఓటింగ్ నిర్వహించారు. అమెరికా ప్రతినిధుల సభలో పాలస్తీనా మూలాలున్న ఏకైక సభ్యురాలు రషీదా త్లైబ్ ఇజ్రాయెల్ హమాస్ వార్‌పై మాట్లాడుతూ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. ఓ దశలో 'నదులనుంచి సముద్రాలవరకు' అనేపదం వాడారు. ఇజ్రాయెల్ నిర్మూలనను సూచించే విధంగా దీనిని వాడారంటూ చాలా మంది సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆమె ప్రసంగాన్ని సెన్సార్ రిపబ్లికన్లు పూర్తితీర్మానానికి అనుకూలంగా ఓటు వేయగా .. 22 మంది డెమోక్రాటిక్ పార్టీ సభ్యుల మద్దతు కూడా లభించింది.

## కర్ణాటకలో కాలువలో పడిన కారు

### అయిదుగురు మృతి

**బెంగళూరు, నవంబరు 8:** కర్ణాటకలో ఘోర ప్రమాదం జరిగింది. మాండ్య జిల్లాలోని పాండవపుర సమీపంలోని కాలువలో కారు పడిపోవడంతో వాహనంలో ప్రయాణిస్తున్న అయిదుగురు మరణించారు. విశ్వేశ్వరయ్య కాలువలో బుధవారం కారు పడిపోవడంతో వాహనంలో ప్రయాణిస్తున్న అయిదుగురు వ్యక్తులు మరణించారని పోలీసులు తెలిపారు. ఘటనాస్థలానికిచేరుకున్న సహాయ సిబ్బంది కాలువ నుంచి మృతదేహాలను వెలికితీశారు. మృతులందరూ తుముకూరు జిల్లాలోని తిప్తూర్‌కు చెందిన వారని పోలీసులు వెల్లడించారు.

మైసూర్‌లో జరి గిన ఓ ఫంక్షన్‌లో పాల్గొని తిరిగి వస్తుండగా వారు ప్రయాణిస్తున్న కారు ప్రమాదవశాత్తు కాలువలో పడిపోయింది. బాధితుల స్వస్థలం తుమూకూరు జిల్లాలోని తిపతూర్ కాగా, వారంతా ప్రస్తుతం భద్రావతిలో నివసిస్తున్నారని పోలీసులు తెలిపారు.

## పాలస్తీనా అధినేత అబ్బాస్ కాన్వాయ్‌పై దాడి

### ఆ వార్తలు అవాస్తమన్న పాలస్తీనా దళాలు



**రఫా,నవంబరు 8 :** పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్ కాన్వాయ్‌పై వెస్ట్ బ్యాంక్ ప్రాంతంలోని మిలిటెంట్ గ్రూపు దాడి చేసినట్లుగా అంతర్జాతీయ వార్తా కథనాలు పేర్కొన్నాయి. అయితే, ఆ కథనాలు అవాస్తమని పాలస్తీనా దళాలు తెలిపాయి. సోమవారం వెస్ట్ బ్యాంక్‌లో పర్యటిస్తున్న అబ్బాస్ కాన్వాయ్‌పై 'సన్స్ ఆఫ్ అబు జందాల్ అనే మిలిటెంట్ గ్రూపు దాడి చేసిందని పలు అంతర్జాతీయ వార్తా కథనాలు పేర్కొన్నాయి. ఈ క్రమంలో దాడికి సంబంధించిన దృశ్యాలు అంటూ ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై పాలస్తీనా దళాలు స్పందించాయి. సోమవారం వెస్ట్ బ్యాంక్‌లో డ్రగ్స్ ముఠాకు, పాలస్తీనా దళాలకు మధ్య కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ క్రమంలో అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్‌తో భేటీ అనంతరం.. కాల్పులు జరుగుతున్న ప్రాంతం గుండా మహమూద్ అబ్బాస్ కాన్వాయ్ వెళ్లడంతో ఆయనపై దాడి జరిగిందనే వార్తలు వెలువడ్డాయి. ఈ కథనాలు అవాస్తమని పాలస్తీనా దళాలువెల్లడించాయి. గతవారం గాజాలో పరిస్థితులపై చర్చించేందుకు పాలస్తీనా అధ్యక్షుడితో అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ భేటీ అయ్యారు. ఈసమావేశంలో గాజపైదాడులను ఇజ్రాయెల్ తక్షణ ఆపాలని అబ్బాస్ కోరారు. అయితే, హమాస్‌ను నాశనం చేసేంతవరకు దాడులను అపేది లేదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజినమణన నేతన్యాహు స్పష్టం చేసిన తెలిసిందే.

## 'లాఫింగ్ గ్యాస్'పై యుకె నిషేధం!



**యూకే, నవంబరు 8 :**యూకే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా లాఫింగ్ గ్యాస్‌గా పిలిచే నైనరటస్ ఆక్సైడ్‌ను వినోదభరిత కార్యకలాపాల కోసం వినియోగించడంపై బ్రిటన్ ప్రభుత్వం బుధవారం నిషేధంవిధించింది. ఆ డ్రగ్‌ను ఉత్పత్తిచేయడం, సరఫరా లేదా విక్రయించడం వంటివి చేస్తే.. జైలు శిక్షను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఆ గ్యాస్ కారణంగా ప్రజల ఆరోగ్యానికి ముప్పు పొంచి ఉన్న నేపథనయంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బహిరంగ ప్రదేశాల్లో సుదీర్ఘ కాలం ఈ పదార్థాన్ని (నైట్రస్ ఆక్సైడ్) వినియోగించడం.. సంఘం వ్యతిరేక ప్రవర్తనకు కారణమయ్యే అవకాశముంది. ఇది కమ్యూనిటీలకు, ప్రజలార్యోనికి ముప్పు దీన్ని మేం అంగీకరించం అని నరబిటన్ పోలీసింగ్ మినిస్టర్ క్రిస్ ఫిలిప్ తన అధికారిక ప్రకటనలో వెల్లడించారు. వాస్తవం నుంచి దూరం చేసి ఓ భ్రమలో ఉండే అనుభూతినిచ్చే ఈ పదార్థం ఇబ్బందికర ప్రవర్తనలకు ఆజ్యం పోస్తుంది. ప్రజల ఆరోగ్యానికి కూడా ఇది ముప్పుగా మారుతోంది అని యూకే సర్కారు మరో ప్రకటనలో వెల్లడించింది. ఈ నిషేధం తక్షణమే అమల్లోకి వచ్చింది. అయితే, ఆరోగ్య సంరక్షణ కోసం, ఇతర పరిశ్రమల్లో చట్టబద్ధంగా నైట్రస్ అక్సైడ్‌ను వినియోగించడంపై ఈ నిషేధం నుంచి మినహాయింపు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. కొత్త నిబంధనల కింద ఎవరైనా ఈ లాఫింగ్ గ్యాస్‌ను దుర్వినియోగం చేస్తే జరిమానాతో పాటు జైలు శిక్షను ఎదుర్కోవాల్సి ఉటుంది. కనిష్టంగా ఒండేళ్ల నుంచి గరిష్ఠంగా 14 ఏళ్లవరకు జైలు శిక్ష పడే అవకాశముంది. బ్రిటన్ ఆరోగ్యశాఖ గణాంకాల ప్రకారం.. యూకేలో 16-24 ఏళ్ల వయసు వారు అత్యధికంగా వినియోగిస్తున్న మూడో డ్రగ్ నైట్రస్ ఆక్సైడ్ దీని ఎక్కువగా ఉపయోగించడం వ్లల రక్తహీనత బారిన పడే అవకావమున్నట్లు ఆరోగ్యనిపుణులు వెల్లడించారు. దీని తీవ్రత ఎక్కువైతే నరాలు దెబ్బతినడంతో పాటు పక్షవాతానికి దారితీసే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు. ఈ ఏడాది మార్చిలోనే లాంఫింగ్ గ్యాస్‌ను నిషేధించాలని రిషి సునాక్ ప్రభుత్వం ప్రతిపాదించగా..తాజాగా దీన్ని అమల్లోకి తెచ్చారు. వచ్చే ఏడాది యూకేలో సాధారణ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈనిర్ణయం కీలకంగా మారింది.



## మహువాపై సిబిఐ విచారణ

### - బిజెపి ఎంపి ట్వీట్

**న్యూఢిల్లీ, నవంబరు 8:** రాజకీయంగా తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటోన్న తృణమూల్ కాంగ్రెస్ ఎంపి మహువా మొయిత్రాపై దర్యాప్తుకు రంగం సిద్ధమవుతోంది. వచ్చిన ఆరోపణలపై విచారణ జరపాలని అవినీతినిరోధకసంస్థ లోక్‌పాల్ కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐని ఆదేశించింది. ఈ విషయాన్ని బిజెపి ఎంపి నిశికాంత్ దూబే ట్విటర్ వేదికగా వెల్లడించారు. నా ఫిర్యాదు ఆధారంగా మహువా పాల్పడిన అవినీతిపై లోక్‌పాల్ సిబిఐ విచారణకు ఆదేశించింది అని దూబే వెల్లడించారు. అదానీ గ్రూప్‌ను, ప్రధాని మోడీని లక్ష్యంగా చేసుకునేందుకు ప్రముఖ వ్యాపారవేత్త దర్శన్ హీరానందాని నుంచి మహువా రూ.2 కోట్లతోపాటు ఐఫోన్ వంటి ఖరీదైన బహుమతులు తీసుకున్నారని ఇటీవల దూబే లోక్‌సభ స్పీకర్‌కు లేఖ రాసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారం లోక్‌సభ ఎథిక్స్ కమిటీకి చేరడంతో ఆమె కొద్ది రోజుల క్రితం దానిముందు హాజరయ్యారు. అలాగే ఆమె లోక్‌సభ ఐడీని దుబాయ్ నుంచి మరొకరు ఉపయోగించారని దూబేఆరోపించగా ఆ లాగిన్ వివరాలు తానేఇచ్చినట్లు మహువా అంగీకరించారు.

## ఇండోనేసియాను వణికించిన భూ ప్రకంపనలు

**జకర్తా,నవంబరు 8 :** శక్తిమంతమైన భూ ప్రకంపనలు ఇండోనేసియా దీవులను మరోసారి వణికించాయి. వీటిలో కొన్ని రిక్టర్ స్కేలుపై 6.9, 7.0 తీవ్రతతో నమోదు కాగా.. మరో రెండుసార్లు 5.1 తీవ్రతతో సంభవించాయి. ఇలా వరుసగా తీవ్ర స్థాయిలో భూమికంపించినప్పటికీ.. సునామీ ప్రమాదం లేదని ఇండోనేసియా వాతావరణ, భూభౌతిక విభాగం వెల్లడించింది. అయితే మరిన్ని ప్రకంపనల వచ్చే అవకాశం ఉందని హెచ్చరించింది. భూ కంపం నేథ్యంలో అక్కడ అస్తి, ప్రాణనష్టానికి సంబంధించిన వివరాలు తెలియరాలేదు. అమెరికా జియోలాజికల్ సర్వే ప్రకారం, మలుకు ప్రావిన్సు లోని తువాల్ పట్టణానికి 341కి.మీ. దూరంలో 6.9 తీవ్రతతో భూకంపం సంభవించింది.

భూకంప కేంద్రం 10కి.మీ లోతులో ఉన్నట్లు అంచనా. అదే ప్రాంతంలో మరోసారి 7.0 తీవ్రతతో శక్తివంతమైన భూకంపం వచ్చింది. అనంతరం 5.1 తీవ్రతతో మరో రెండుసార్లు ప్రకంపనలు వచ్చాయి. ఈ ప్రకంపనల కొన్ని నిమిషాల పాటు వచ్చినట్లు తనింబర్ దీవుల్లోని గ్రామాల ప్రజలు తెలిపారు. అయినప్పటికీ ఎటువంటి ప్రమాదం లేదని స్థానిక జాతీయ విపత్తు నియంత్రణ సంస్థ వెల్లడించింది. తనింబర్ దీవులకు సమీపంలో బందా సముద్రంలో భూకంప కేంద్రం ఉన్నట్లు తెలిపింది. ఇదిలా ఉంటే సుమారు 27కోట్ల జనాభా కలిగిన ఇండోనేషియాను భూకంపాలు, సునామీలు, అగ్నిపర్వత విస్ఫోటాలు వెంటాడుతూనే ఉంటాయి. రింగ్ ఆఫ్ ఫైర్‌గా పిలిచే అగ్ని పర్వతాల జోనల్‌లోఈ ప్రాంతం ఉంటుంది. 2004లో 9.1 తీవ్రతతో ఏర్పటిన భూకంపంతో హిందూ మహాసముద్రంలో వచ్చిన సునామీ అనేక దేశాల్లో తీవ్రవిషాదంనింపింది. ఒక్క ఇండోనేషియాలోనే 2.3 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు.

## వందే సాధారణ్ ఎక్స్‌ప్రెస్ ట్రయల్ రన్ సక్సెస్




**ముంబయి,నవంబరు 8 :** దేశంలోని పలు నగరాల్లో త్వరలో 'వందే సాదారణ్ ఎక్స్‌ప్రెస్'లు పరుగులు తీయనున్నాయి. తాజాగా నిర్వహించిన ఈ రైలు ట్రైల్ రన్ విజయవంతమైంది. భారతీయ రైల్వే నూతనంగా ప్రవేశపెట్టబోతోన్న వందే సాధారణ్ ఎక్స్‌ప్రెస్ ట్రయల్ రన్ విజయవంతమైంది. ముంబయి నుంచి బయలుదేరి రైలు ఎటువంటి ఆటంకాలు లేకుండా అహ్మదాబాద్ చేరుకుందని అధికారులు ప్రకటించారు. ఈట్రయల్ రన్‌కు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరలైంది. పలువురు రైల్వే ప్రయాణికులు ఆసక్తిగా తిలకించారు. ఇప్పటికే దేశంలోని పలు రాష్ట్రాల్లో పూర్తిగా ఎయిర్ కండిషన్డ్ బోగీలతో కూడిన వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. వాటితరహాలోనే వందే సాధారణ్ ఎక్స్‌ప్రెస్‌లను రూపొందించారు. కాకపోతే ఇవి పూర్తిగా నాన్ ఏసీ బోగీలను కలిగి ఉంటాయి. మొత్తం 22 కోచ్‌లతో కూడిన ఈ నూతన రైళ్లలో స్లీపర్, జనరల్ క్లాస్‌లు ఉంటాయని రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యమిస్తూ వీటిలో సిసి టివి కెమెరాలు అమర్చారు. పొంచి ఉన్న ప్రమాదాల గురించి ముందుగానే అప్రమత్తం చేసేందకు భద్రతా సెన్సార్లను ఏర్పాటు చేశారు. వందే సాధారణ్ రైళ్లకు రెండు చివరల ప్రయాణికులు ఈ రైలులో సౌకర్యవంతంగా ప్రయాణం చేయొచ్చు గరిష్ఠ వేగం130 కిలోమీటర్లు కావడంతో 500 కిలోమీటర్లకు పైగా ఉండే మార్గాల్లో ప్రయాణం సమయం ఆదా అవుతుంది. దేశంలోని పలు ప్రముఖ నగరాల గుండా ఈ వందే సాధారణ్ రైళ్లపరుగులు తీయనున్నాయి. ముంబయి-న్యూఢిల్లీ, పట్నా-న్యూఢిల్లీ, హౌవ్ డా-న్యూఢిల్లీ, హైదరాబాద్-న్యూఢిల్లీ, ఎర్నాకులం-గుహావాటి మార్గాల్లో వాటిని ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దశలవారీగా ఈ సర్వీసులను పెంచేందుకు రైల్వే అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు.

## క్షమాపణలు చెప్పిన నితీశ్ కుమార్

### జనాభా నియంత్రణ వ్యాఖ్యలపై దుమారం



**పాట్నా,నవంబరు 8 :** తన వ్యాఖ్యలు వివాదస్పదం కావడంతో బీహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ స్పందించారు. తన వ్యాఖ్యలతో తప్పుడు సందేశం వెళ్లి ఉంటే క్షమించాలని కోరారు. జనాభా నియంత్రణ విషయంలో మహిళ విద్యకున్న ప్రాముఖ్య తను ప్రస్తావిస్త బీహార్ సీఎం నీతీశ్ కుమార్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. బిజెపి నేతలతో సహా పలువురు నేతలు ఈ వ్యాఖ్యలను ఖండిస్తున్నారు. ఈ వ్యవహారంపై జాతీయ మహిళా కమిషన్ ఛైర్మన్ రేఖా శర్మ స్పందిస్తూ.. నీతీశ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి స్పందించారు. నా వ్యాఖ్యలకు క్షమాపణ చెప్తున్నారు. నామాటలతో తప్పుడు సందేశం వెళ్లిఉంటే వాటి వెనక్కి తీసు కుంటా అని అన్నారు. ఇటీవల బీహార్‌లో నిర్వహించిన కుల గణనకుసంబంధించిన నివేదికను మంగళ వారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భంగా నితీశ్ మాట్లాడుతూ.. 'భర్తల చర్యల వల్ల జననాలు పెరిగాయి. అయితే చదువుకున్నమహిళకు భర్తను ఎలా నియంత్రించాలో తెలుసు. అందుకే ఇప్పుడు జననాల రేటు తగ్గుతూ వస్తోంది అని మాట్లాడారు. దీనిపై బీజేపీ స్పందించింది.

నీతీశ్ తన వ్యాఖ్యలతో ప్రజాస్వామ్య హుందాతనాన్ని దెబ్బతీశారని విమర్శించి అసెంబ్లీలో అలాంటి వ్యాఖ్యలు సిగ్గుచేటు. ఆయన మానసిక రుగ్మతతో బాధపడుతున్నట్లు కనపడుతోంది. ఆయన తక్షణమే తన పదవికి రాజీనామా చేసి, వైద్యుడిని సంప్రదించాలి' అని పేర్కొంది.

## ఆస్ట్రేలియాలో లక్షమందికి కమ్యూనికేషన్లు బంద్!




**క్యాన్‌బెర్రీ ,నవంబరు 8 :** ఆస్ట్రేలియా రెండో అతిపెద్ద టెలికామ్ కంపెనీలో తీవ్రమైన సాంకేతిక సమస్య తలెత్తింది. లక్షమందికిమొబైల్, ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయాయి. సమయం గడుస్తున్నా.. సమస్య కారణం మాత్రం గుర్తించలేకపోయారు. ఆస్ట్రేలియా టెలికామ్ దిగ్గజం ఆప్టస్‌లో తీవ్ర సాంకేతిక సమస్య ఎదురైంది. ఫలితంగా లక్షల మందికి ఇంటర్నెట్, మొబైల్ సర్వీసులు నిలిచిపోయాయి. ఆస్ట్రేలియాలో రెండో అతి పెద్ద టెలికామ్ సంస్థ ఇదే. దీనికి దాదాపు కోటిమంది కస్టమర్లు ఉన్నారు. ఇక వందల సంఖ్యలో కంపెనీలతో ఇది వ్యాపారం చేస్తోంది. తాజాగా కమ్యూనికేషన్లలో ఇబ్బందులతో ట్రాన్స్‌ఫోర్ట్ రంగం, వైద్యశాలల్లో, చెల్లింపుల వ్యవస్థల్లో సమస్య మొదలైయ్యాయి. ఈ సాంకేతిక సమస్యకు కారణం ఏంటనేది ఆప్టస్ వెల్లడించలేదు. సైబర్ దాడి అనడానికి ఆధారాలు ఏమీ లేవని పేర్కొంది.

ఆప్టస్ నెట్‌వర్క్‌పై ఆధారపడిన ఇతర సర్వీసు ప్రొవైడర్లు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. వీటిల్లో ఆమైసిమ్, ఆసీ బ్రాడ్ బ్యాండ్, మూసే మొబైల్స్ వంటివి ఉన్నాయి. గతేడాది ఈ సంస్థకు చెందిన డేటా లీకైంది. ఆస్ట్రేలియా చరిత్ర లోనే అతి పెద్దడేటా లీకైంది. ఆస్ట్రేలియా చరిత్ర లోనే అతి పెద్ద డేటా లీక్‌గా నిలిచింది. అప్పట్లో దీనికి సైబర్ దాడే కారణమని అనుమానించారు. తాజాగా ఆప్టస్‌లో సోమవారం మధ్యాహ్నం సాంకేతిక సమస్యను గుర్తించారు. దాదాపు ఏడు గంటల తర్వాత కంపెనీ సీఈవో కెల్లీ బాయర్ రోస్మరిన్ నుంచి తొలి అప్‌డేట్ వచ్చింది. సమస్య ఏమిటో అర్థంకావడం లేదని ఆయన వెల్లడించారు. 'మా బృందాలు సమస్య పరిష్కరించడానికి విభిన్న కోణాల్లో ప్రయత్నాలు చేస్తున్నాయి. సర్వీసును బ్యాకప్ చేసేవరకూ మా బృందాలు అవిశ్రాంతంగా పనిచేస్తాయి అని కెల్లీ చెప్పారు. ఈ కమ్యూనికేషన్ల అంతరాయంతో దేశ వ్యాప్తంగా చాలామంది అత్యవసర ఫోన్‌కాల్స్ చేయడానికి అవస్థలు పడుతున్నారు. ఆస్ట్రేలియన్ కమ్యూనికేషన్ మంత్రి మిచెల్ రాల్యాండ్ మాట్లాడుతూ' ఈసమస్యపై ఆస్ట్రేలియా ప్రజలు ఆందోళనలో ఉన్నారు. ఎప్పటి కప్పుడు వారికి అప్‌డేట్లు ఇవ్వాలని కంపెనీని కోరుతున్నా అని పేర్కొన్నారు.

## మానవ అక్రమ రవాణా..

## 8 రాష్ట్రాలోఎన్ఐఎ దాడులు




**న్యూఢిల్లీ,నవంబరు 8 :** మానవ అక్రమణ రవాణా కేసు విచారణలో భాగంగా జాతీయ దర్యాప్తు సంస్థ దేశవ్యాప్తంగా ఎనిమిది రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లో దాడులు చేపట్టింది. మానవ అక్రమ రవాణా కేసుకు సంబంధించి నిందితులు అరెస్టు చేసేందుకు జాతీయ దర్యాప్తు సంస్థ దేశవ్యాప్తంగా దాడులు చేపట్టినట్లు ఎన్ఐఎ ఒక ప్రకటనలో తెలిపింది. మానవ అక్రమం రవాణ కేసులతో సంబంధం ఉన్న మయన్మార్‌కు చెందిన వ్యక్తిని జమ్మూలో ఎన్ఐఎ అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, అస్సాం, త్రిపుర, రాజస్థాన్, హరియాణాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతాలైన జమ్మూ కశ్మీర్, పుదుచ్చేరిలో ఈ దాడులు నిర్వహిస్తున్నారు. జమ్మూ కశ్మీర్‌లో నిర్వహించిన సోదాల్లో మయున్మార్‌కు చెందిన రోహింగ్యా ముస్లిం జాఫర్ అలామ్‌ను బథిండి ప్రాంతంలో ఉదయం రెండు గంటల సమయంలో ఎన్ఏఐ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అతడితోపాటు ఉన్న మరో నింది తుడు పరారైనట్లు తెలిపారు. మయన్నార్ నుంచి వలస ఇచ్చి రోహింగ్యాలు నివసిస్తున్నప్రాంతాల్లో ఈ దాడులు చేపట్టారు. పాస్‌పోర్టు చట్టాలను అతిక్రమించడం, మానవ అక్రమ రవాణాకు సంబంధించిన నమోదైన కేసుల విచారణలో భాగంగా ఈదాడులు చేస్తున్నట్లు ఎన్ఐఏ తెలిపిన గత నెలలో శ్రీలంకకు చెందిన పలువురిని తమిళనాడు మీదుగా బెంగళూరు, మంగళూరుకు అక్రమంగా తరలించినకేసులో ఇమ్రాన్ ఖాన్ అనే వ్యక్తిని ఎన్ఐఏ అధికారులు అరెస్టు చేశారు.

# పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో వైద్యబృందం అంకితభావసేవలు

## - రెండేళ్లలో 2,030 గుండె శస్త్రచికిత్సలు



**తిరుమల,నవంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానమ్ ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహిస్తున్న పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో వైద్యబృందం అంకితభావ సేవలతో రెండేళ్ళ వ్యవధిలో 2,030 గుండె శస్త్రచికిత్సలు పూర్తిచేశారని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డితెలిపారు. అదేవిధంగా ఎనిమిదిమందికి గుండె మార్పిడి శస్త్రచికిత్సలు చేయగా ఏడు విజయవంతమై ఆరోగ్యంగా ఉన్నారని వెల్లడించారు. రాష్ట్రం విడిపోయిన తరువాత ఆంధ్రప్రదేశ్‌లో చిన్నపిల్లల కోసం ఆస్పత్రి ఉండాలని ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 2021 అక్టోబర్‌లో ఆస్పత్రిని ప్రారంభించినట్లు చెప్పారు. పద్మావతి హృదయాలయం ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో 15మంది వైద్యబృందం, నర్సుల బృందం కలసి ఎంతో అంకితభావంతో రోగులకు సేవలందిస్తున్నారని తెలిపారు. తిరుపతిలోని పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో బుధవారం టిటిడి జెఇఒ సదాభార్గవి, ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, ఆర్ఎంఒ డాక్టర్ భరత్, ఆస్పత్రి వైద్యులు డాక్టర్ సౌమ్య కస్తూరి, డాక్టర్ గణేశ్‌తో కలసి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆస్పత్రి అభివృద్ధిపై, మెరుగైన వైద్యసేవలపై మీడియాప్రతినిధులకు వివరించారు. టిటిడి ఆధ్వర్యంలో తిరుపతిలోని పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో చేసిన శస్త్రచికిత్సల్లో 95శాతం విజయవంతంగా ఉందని తెలిపారు. సేవలకు గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్‌లో ఉత్తమ ఆస్పత్రిగా ఇటీవల అవార్డు కూడా లభించిందన్నారు. ఆరోగ్యశ్రీతోబాటు కేంద్రప్రభుత్వ హెల్త్‌స్కీమ్ క్రింద ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రోజుల వయసు వున్న చిన్నపిల్లల నుండి పెద్దల వరకు సంక్లిష్టమైన గుండె సమస్యలకు నిపుణులైన వైద్యబృందంతో విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎక్కువ ఖర్చుతో కూడిన హైరిస్క్‌ఆపరేషన్లకు కూడా ముఖ్యమంత్రి రిలీఫ్‌ఫండ్ , ఎస్వీప్రాణదాన ట్రస్టు క్రింద గుండెవైద్యం అందిస్తున్నామని ఇఒ తెలిపారు. ఓపన్‌హార్ట్‌సర్జరీ అవసరం లేకుండా నరంద్వారా కవాటాలు మార్చడం, ధమనుల శస్త్రచికిత్సలను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారన్నారు. త్వరలో 350 పడకలతో సూపర్‌స్పెషాలిటీ చిన్నపిల్లల ఆస్పత్రి నిర్మాణం పూర్తికానుందని ,ఇక్కడ కిడ్నీ, మెదడు, బోన్‌న్యూరో తదితర చిన్నపిల్లలకు సంబంధించిన అన్ని విభాగాలకు అత్యాధునిక వైద్యం అందుబాటులో ఉంటుందని వివరించారు. రాయలసీమప్రాంతంలో అవయవమార్పిడిపై అవగాహన పెరగాలని, అవయవమార్పిడికి ప్రజలు ముందుకు రావాలని ఈ సందర్భంగా ఇఒ ధర్మారెడ్డి సూచించారు. అనంతరం గుండె మార్పిడి శస్త్రచికిత్స చేయించుకుని విజయవంతంగా కోలుకున్న కర్నూలుకు చెందిన కోటేశ్వరరెడ్డి(32), గుంటూరుకు చెందిన సుమతి(31), కైకలూరుకు చెందిన కరుణాకర్(39)తో ఇఒ మాట్లాడారు. ఆస్పత్రిలో అందిస్తున్న వైద్యసేవలు,సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

# యాంటిబయాటిక్స్ విచ్చలవిడి వాడకం ప్రమాదకరం

## - ప్రపంచవ్యాప్తంగా ఎఎంఆర్ ప్రమాద ఘంటికలు
## - ఎస్ఆర్ఎం వర్సిటీ అంతర్జాతీయ సదస్సులో శాస్త్రవేత్తలు వెల్లడి

**మంగళగిరి,నవంబర్ 8,ప్రభాతవార్త :** అన్ని దేశాల్లోనూ విచ్చలవిడిగా యాంటిబయాటిక్స్ వాడకం పెరిగిపోతుందని దీనివల్ల జాతి మనుగడకు ప్రమాదం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని బయోలాజికల్ సైన్సెస్ విభాగంలో పేరొందిన పలువురు శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తంచేశారు.ప్రపంచ వ్యాప ్తంగా యాంటి మైక్రోబియల్ రెసిస్టెన్స (ఏఎంఆర్) ప్రమాద ఘంటికలు మోగిస్తుందని దీన్నుంచి బయట పడేందుకు ప్రత్యామ్నాయ మార్గలను అన్వేషించాలని అభిప్రాయపడ్డారు.ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఆధ్వర్యంలో గురువారం నుంచి యాంటిబయోటిక్స్ వాడకం,ప్రత్యామ్నాయ మార్గాలపై అంతర్జాతీయ సమ్మేళనం ప్రారంభమైంది.రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సును గురువారం ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా జ్యోతిప్రజ ్వలన చేసి ప్రారంభించారు.ఆరు దేశాలకు చెందిన 36మంది ప్రఖ్యాత శాస్త్రవేత్తలు సదస్సుకు హాజరై యాంటిబయోటిక్స్ వాడకం ,వ్యాధి నిరోధకత,వివిధ రోగాల నివారణపై సమీక్షించారు.అనంతరం మంగళూర్ నిట్టే యూనివర్సిటీ,ఎఎంఆర్ ఇన్సైట్స్ నెదర్లాండ్ మధ్య అవగాహన ఒప్పందం జరిగింది.అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ జయశీలన్ మురుగయ్యాన్ సదస్సు ఏర్పాటుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.యూకే ఇన్నోవేట్,ఏఎంఆర్ ఇన్సైట్స్ (నెదర్లాండ్స్)గ్లోబల్ ఏఎంఆర్ హబ్ (జర్మనీ) శాస్త్రవేత్తలు పలువురు ఏఎంఆర్ గురించి వివరించి యాంటిబయోటిక్స్ వాడకం పై విస్తృత ప్రచారం అవసరమన్నారు.ఇన్ఫెక్షన్ కంట్రోల్ అకాడమీ ఆఫ్ ఇండియా నుంచి హాజరైన ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ బుర్రి రంగారెడ్డి మాట్లాడుతూ,డాక్టర్ల సలహా తీసుకొని మాత్రమే అవసరమైన మోతాదులో యాంటిబయోటిక్స్ వాడాలని ,చిన్నచిన్న జలుబు,జ్వరాలకు అవసరం లేదని చెప్పారు.వరల్ ్డ హెల్త్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏటా నవంబర్ 18నుంచి 24వరకు ఏఎంఆర్ పై ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం జరుగుతుందని,ఇందులో భాగంగా భారత్ లోనూ ఎన్విరాన్‌మెంటల్ బయోలాజికల్ సైంటిస్టులు సదసు ్సల ద్వారా ప్రచారం జరుపుతున్నారని వివరించారు.త్వరలో విజయవాడలో జరిగే సమ్మేళనంలో పది సూత్రాలతో కూడిన తీర్మానాన్ని ప్రవేశపెట్టబోతున్నామని డాక్టర్ రంగారెడ్డి పేర్కొన్నారు.కార్యక్రమంలో సదస్సు నిర్వహణ కమిటీ కన్వీనర్ డాక్టర్ సుదర్శన్ గోవిందరాజన్,ప్రొఫెసర్ మార్టెన్ వాన్ దొంగెన్ (నెదర్లాండ్స్),డాక్టర్ ఇంద్రాణి కరుణసాగర్ (మంగుళూర్)ఎస్ఆర్ఎం రీసెర్చ్ డీన్ డాక్టర్ రంజీత్ థాపా,రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## మంత్రి బొత్సకు అస్వస్థత

**విజయనగరం నవంబర్ 8 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ అనారోగ్యానికి గురయ్యారు. విశాఖ అపోలో ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకున్న ఆయనకు బైపాస్‌సర్జరీ చేయించుకోవాలని వైద్యులు సూచించారు. అయితే ఈ నెల 9వతేదీన తన చెల్లెలు కుమార్తె వివాహం ఉందని ఆ తరువాత బైపాస్ సర్జరీ చేయించుకుంటానని మంత్రి బొత్స అపోలో వైద్యులకు చెప్పారు. ఈ రోజు విజయనగరంలోని తన నివాసానికి చేరుకుంటున్న బొత్స తన చెల్లెల కుమార్తె వివాహం అనంతరం హైదరాబాద్ వెళ్ళి అక్కడి అపోలో ఆసుపత్రిలో బైపాస్ సర్జరీ చేయించుకుంటానని ఆయన సన్నిహిత వర్గాలు కుటుంబీకులు తెలిపారు.

## ఓటరు జాబితాలను నాయకులు సక్రమంగా సరిచూసుకోండి: ఆర్డీవో

**శ్రీకాళహస్తి, నవంబర్ 8 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఓటరు జాబితాను పార్టీ నాయకులు సక్రమంగా చూసుకోవాలని ఆర్డీవో రవిశంకర్‌రెడ్డి కోరారు. బుధవారం తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయ ఆవరణలో రాజకీయ పార్టీ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు మాత్రమే హాజర య్యారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ పట్టణంలోని 35వార్డుల్లో ఓటరు జాబితాను సక్రమంగా పరిశీలించుకోవాలని ఓటరు జాబితాలో పేర్లు సరిచూసుకోవాలని, మృతులు ఎవరైనా ఉంటే వారిని తొలగించాలని కోరారు. అంతే కాకుండా నియోజకవర్గ పరిధిలోని ఉన్న వారు వారి ఓటరు జాబితాను సక్రమంగా ఉన్నాయో లేవో బూత్ ఇన్‌ఛార్జులు సరిచూసుకోవాలని సక్రమంగా లేనిఓటరు జాబితాలు ఉంటే తమకు పిర్యాదు చేయవచ్చున్నారు. కొత్తగా ఓటర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని లేదంటే తహాశీల్దార్ కార్యాలయాల్లో ఓటరు నమోదు పత్రాలు అందుబాటులోఉంటాయని లేదంటే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని వచ్చేనెల 12వ తేదీ వరకు ఓటర్లుగా నమోదు చేసుకోవచ్చున్నారు. ఇప్పటికే పోలింగ్‌బూత్‌లను పరిశీలిస్తున్నామని వివరించారు.

**టపాకాయల దుకాణదారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి:** దీపావళి పండుగను పుర స్కరించుకుని బుధవారం పురపాలక సంఘ కార్యాలయంలో రెవెన్యూడివిజన్ అధికారి ఎన్.రవిశంకర్‌రెడ్డి, కమిషనర్ ఎం.రమేష్‌బాబు ఆధ్వర్యంలో టపాకాయల దుకాణ యజమానులతో సమావేశాన్ని నిర్వహించారు. ప్రతి ఏడాది ఏరియా ఆస్పత్రికి వెళ్ళే దారిలోఉన్న ప్రభుత్వ కళాశాల గ్రౌండ్‌లో ఏర్పాటు చేయనున్నారని ఈఏడాది 14 దుకాణాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇవికాకుండా చెన్నై-శ్రీకాళహస్తిలో రోడ్డులోఉన్న టపాకాయల గోడౌన్, ఇక రిలయన్స్ పెట్రోలు బంకు ఎదురుగా కొత్తగా గోడౌన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గోడౌన్ నిర్వాహకులకు అన్ని అనుమతులు ఉన్నాయా?లేవా అని తెలుసు కున్నారు. లైసెన్సులు లేకుండా గోడౌన్లు నిర్వహిస్తే చర్యలు తప్పవి హెచ్చరించారు. ప్రతి దుకాణం వద్ద రెండు నీటి డ్రమ్ములుఏర్పాటు చేసుకోవాలని దుకాణానికి ముందు మరియు వెనుకవైపు దారి ఉండేవిధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్‌వైర్లు ఎక్కడా కూడా కూడా జాయింట్లు లేకుండా చూసుకుని ఎలాంటి ప్రమాదాలు లేకుండా చూసుకోవాలన్నారు.

విద్యుత్ అధికారుల వద్ద నో అబ్జెక్షన్ సర్టిఫికెట్‌ను పొందాలనానరు. దుకాణం నుంచి 100మీటర్ల వరకు ఎవ్వరు ప్రొగతారాదని 18సంవత్సరాల లోపు చిన్నారులను పనిలో ఉంచుకోరాదని స్పష్టం చేశారు. దుకాణ యజమానులందరు కలసి సెక్యూరిటీని ఏర్పాటుచేసుకోవడంతో పాటు కొనుగోలు దారులు వచ్చే వాహనాలను నియంత్రిం చాలన్నారు. ప్రతి దుకాణానికి బారికేడ్లు ఏర్పాటు చేసుకోవాలని, దుకాణంలో 500కిలోల మించి టపాకాయలు ఉంచరాదన్నారు. కిరోసిన్ మరియు గ్యాస్‌లైటర్లు దుకాణాల్లో ఉండ రాదన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో తహాశీల్దార్లు ద్వారకా నాథ్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, అర్బన్ ఎఎస్ఐ మణి, అగ్నిమాప సిబ్బంది ఎన్.నగేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



టపాకాయల దుకాణదారులకు సూచనలిస్తున్న ఆర్డీవో రవిశంకర్‌రెడ్డి

# ఆర్జీవిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని మంగళగిరి రూరల్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు

## - టిడిపి రీసెర్చ్, కమ్యూనికేషన్ కమిటీ సభ్యుడు గంగాధర్

**అమరావతి, నవంబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మపై టిడిపి రీసెర్చ్, కమ్యునికేషన్ కమిటీ సభ్యుడు టి.గంగాధర్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.. 'వ్యూహం' చిత్రం ట్రైలర్‌లో బాబు చెప్పిన అబద్ధాలు, వాళ్ల ఎలక్షన్ తర్వాతే తెలుసుకుంటారు.. అని ఆ స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో దోచుకున్న సొమ్ము ఎవరి పాకెట్‌లోకి వెళ్లింది.. అని అజ్మల్ అమీర్ అనే పేరుగల నటుడి పాత్రతో చెప్పించారని, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌ను చూపిస్తూ, ఎపుడో కపుడు మీరు కళ్యాణ్‌కు కూడ వెన్నుపోటు పొడుస్తారుగా.. అనే డైలాగ్ వినపడుతుండగా, వాడికంత సీన్‌లేదు. తన్ను తానే పొడుకుంటాడు.. అని బాబు గొంతును అనుకరిస్తూ , ఆయన వేషధారణలో ఉన్న పాత్రదారుడుతో చెప్పించారని పేర్కొన్నారు. పార్టీ అభిమానులు, పవన్ అభిమానుల మనోభావాలను దెబ్బతీసి, వారిని రెచ్చగొట్టి, తెలుగు రాష్ట్రాల్లో శాంతిభద్రతలకు భంగం కల్గించేలా ఉన్నాయంటూ ఫిర్యాదు చేశారు. ఈమేరకు వ్యూహం మూవీ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ, నిర్మాత దాసరి కిరణ్‌కుమార్‌పై, నటులు అజ్మల్ అమీర్, నటి నటులపైనా సినిమాకు పనిచేసిన 24 క్రాఫ్ట్ సిబ్బంది పైనా ఎఫ్ఐఆర్ నమోదుచేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈమేరకు మంగళగిరి రూరల్ పోలీసుస్టేషన్‌లో గంగాధర్ ఫిర్యాదు చేశారు.

## విశాఖ స్టీల్ కార్మికులకు ఉద్యమాభి వందనాలు: టిడిపి నేత లోకేష్

**అమరావతి, నవంబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** 'విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు' నినాదంతో ప్రజలు సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్.. జగన్ అనే అవినీతి నేర పాలకుడి వల్ల ప్రైవేటు బాట పడుతోందని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు నిరసగా పోరాట కమిటీ చేపట్టిన ఉద్యమానికి వెయ్యిరోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా కార్మికులకు ఉద్యమాభివందనాలు అని పేర్కొన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ పోరాటానికి తెలుగుదేశం పార్టీ మద్దతు సంపూర్ణంగా ఉంటుందని లోకేష్ తెలియజేశారు.

# ఎస్సీ.ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు బస్సుయాత్రల పేరుతో నయవంచన!

## రూ.1.14 లక్షల కోట్ల సబ్‌ప్లాన్ నిధుల్ని ఎటువైపు దారిమళ్లించారు?
## అంబేద్కర్ పేరుతొలగించి 'జగనన్న విదేశీ విద్య'గా ఎందుకు మార్చారు?
## బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 10శాతం రిజర్వేషన్లలో కోత
## సిఎం జగన్‌కు టిడిపి నేతల బహిరంగలేఖ

**అమరావతి, నవంబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్సీ.ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలను 53 నెలలుగా సొంతకాళ్లపై నిలబడకుండా చేసి, ఇపుడు బస్సుయాత్రల పేరుతో నయవంచన చేస్తున్నది నిజం కాదా? అని తెదేపా పొలిట్ బ్యూరోసభ్యులు కొల్లురవీంద్ర, వర్ల రామయ్య, నక్కా ఆనంద్‌బాబు, గుమ్మడి సంధ్యారాణి, శాసన మండలి మాజీ చైర్మన్ ఎంఎ షరీఫ్ సంయుక్తంగా సిఎం జగన్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాల వారు సొంతకళ్లపై నిలబడేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తే, ప్రస్తుతం వారి కాళ్లు విరిచి కట్టుకట్టి మహానుభావులుగా ప్రచారం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. రూ.3లక్షలు సబ్సిడీతో ఇచ్చిన ఇన్నోవా కార్ల పథకాన్ని రద్దుచేసి, వాహనమిత్ర పేరుతో డ్రైవర్‌కు రూ.10వేలు ఇచ్చి రెండోవైపు డీజిల్, మద్యం రేట్లు పెంచి, పోలీస్టు, ఆర్టీవో జరిమానాలు, గ్రీన్ ట్యాక్స్ పెంచి ఒక్కో డ్రైవర్ నుంచి ఏడాదికి రూ.లక్షల గుంజుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ రకంగా పేదలను నిదుపేదలకుగా చేసి, ఓటు యంత్రాలుగా మార్చి, ఆధారపడే బిచ్చగాళ్లుగా మారుస్తున్నారని పేర్కొన్నారు. 'ఆదరణ'తో చేతివృత్తుల వారికి పనిముట్లు అందించి, ఆదాయం పెంచే పథకాన్ని రద్దుచేశారని తెలిపారు.. పైగా మటన్‌మార్టులు, చేపలకొట్లు, 217 జీవోతో వృత్తుల వారి ఉపాధిని దెబ్బతీస్తున్నారని లేఖలోరాశారు.. పారిశ్రామిక రాయితీలు నిర్వీర్యం చేశారన్నారు. కాగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాల తరపున అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పగలరా? అంటూ లేఖలో నేతలు నిలదీశారు. ఎస్సీ, ఎస్టీ,బిసి, మైనార్టీ వర్గాలకు చెందిన రూ.1.14 లక్షల కోట్ల సబ్‌ప్లాన్ నిధుల్నిదారి మళ్లించటం వాస్తవం కాదా ? అని ప్రశ్నించారు. అన్న క్యాంటీన్, నిరుద్యోగ భృతి లాంటి 120 సంక్షేమ పథకాలనురద్దుచేయటం, ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలవారిని అణగదొక్కటం నిజంకాదా? అని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలు చెందిన 14లక్షల ఎరకాల అసైన్డ్ భూముల్ని కబ్జా చేసేందుకు కుట్రలుచేస్తుండటం వాస్తవం కాదా? అంటూ నిలదీశారు. 1.42 లక్షల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీచేయకుండా, ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలను ఉద్యోగాలకు దూరం చేయటం కుట్ర కాదా? అని ప్రశ్నించారు. బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 10శాతం రిజర్వేషన్లు కోత కోసి 16,800 మందికి రాజ్యాంగబద్ధ పదవులు దూరం చేశారన్నారు.. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌ను రద్దుచేసి, సుప్రీం కోర్టు వరకు వెళ్లి చీవాట్లు తిన్నారని, స్టడీ సర్కిల్స్, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు, రెసిడెన్షియల్ స్కూళ్లను రద్దుచేశారని పేర్కొన్నారు. చివరికి విదేశీ విద్యకు అంబేద్కర్ పేరుతొలగించి 'జగనన్న విదేశీ విద్య'గా మార్చి అంబేద్కర్‌ను అవమానించారా?లేదా? అని ప్రశ్నించారు. మద్యాన్ని నిషేధిస్తామని హామీ నిచ్చి, కల్తీ మద్యంతో జేబులు గుల్ల చేశారని, 40లక్షల మంది ఆరోగ్యాలను దెబ్బతీశారన్నారు. 35వేల మంది ప్రాణాలు తీసి,మహిళల మాంగ్యాలను మంటగలిపారన్నారు. అందులో ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలే అధికం అన్నది నిజం కాదా? అంటూ పేర్కొన్నారు. విద్యుత్, ఆర్టీసీ చార్జీలు పెంచారని, ఇసుక ధరలు పెంచి 40లక్షల మంది భవననిర్మాణ కార్మికుల ఉపాధిని దెబ్బతీశారన్నారు. ధరలు, పన్నులు మోత మోగిస్తూ, ఒక్కో కుటుంబంపై రూ.2.78 లక్షల భారం మోపారని పేర్కొన్నారు. ధరలు, చార్జీల బాధుడుకు అధికరంగా కుంగిపోతున్నది ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీలు కాదా? అంటూ ప్రశ్నించారు.. సలహాదారులు, రాష్ట్రస్థాయి కార్పొరేషన్లను సొంతవారికి కట్టబెట్టి ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనార్టీ వర్గాలను మోసం చేయటం కాదా? అని పేర్కొన్నారు. పై అన్యాయాలనను ప్రశ్నించినందుకు 74 మంది బిసిలను, 28మంది ఎస్సీలను, ముగ్గురు గిరిజనుల్ని, 8మంది మైనార్టీలను దారుణంగా హతమార్చారని, వేలాది మందిపై దాడులు, అక్రమ కేసులతో జైళ్లలో నిర్బంధించటం వాస్తవం కాదా? అంటూ టిడిపినేతలు సిఎం జగన్‌కురాసిన బహిరంగ లేఖలో నిలదీశారు.





# ట్రిపుల్ ఐటిల అభివృద్ధికి కేంద్రం కృషి

## కేంద్ర కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి దేవి సిన్హా చౌహాన్
## రాష్ట్ర ప్రభుత్వ సహకారం అందడం లేదు : పురందేశ్వరి
## కర్నూలు ట్రిపుల్‌ఐటి కళాశాలను సందర్శించిన బిజెపి బృందం

**కర్నూలు, నవంబర్ 8, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో విద్యాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, అందులో భాగంగా కర్నూలు ట్రిబుల్‌ఐటీ డిఎం కళాశాలకు సహకారం అందిస్తోందని కేంద్ర కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి దేవి సిన్హా చౌహన్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి పేర్కొన్నారు. బుధవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి దేవ్ సిన్హా చౌహాన్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ కర్నూలు నగర శివారులో ఉన్న ట్రిపుల్ ఐటీడీఎం కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కర్నూలు ట్రిపుల్ ఐటి డిఎం కళాశాల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.300 కోట్లు అందించిందన్నారు. అదేవిధంగా కమ్యూనికేషన్ శాఖ ఆధ్వర్యంలో 5జి యూజ్ కేస్ ప్రయోగశాలను అందించినట్లు వివరించారు. అంతేకాక భవిష్యత్తులో కళాశాల అభివృద్ధికి కావలసిన సహకారం అందిస్తామని ఆయన పేర్కొన్నారు. అనంతరం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి మాట్లాడుతూ ట్రిపుల్ ఐటీ డిఎం కళాశాల అభివృద్ధికి కేంద్రం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించడం లేదని ఆమె విమర్శించారు. 300 కోట్లతో కేంద్రం కళాశాల నిర్మాణానికి కృషి చేయగా... కళాశాలకు అవసరమైన అప్రోచ్ రోడ్డు, కాంపౌండ్ వాల్, నీటి సదుపాయం కూడా రాష్ట్ర ప్రభుత్వం కల్పించకపోవడం విచారకరమన్నారు. కళాశాల ఏర్పాటులో కేంద్ర ప్రభుత్వ వాటాను ప్రజలకు వివరించేందుకే ఇక్కడికి వచ్చామన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌కు కేంద్రం ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చడం జరిగిందన్నారు. కళాశాలలో జరిగే రీసెర్చ్ అంశాలలో అభివృద్ధి ఉంటుందన్నారు. ఇటువంటి ప్రతిష్టాత్మక విద్యాలయంకు రాష్ట్ర ప్రభుత్వం కూడా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఇక్కడ చదివే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఆమె గుర్తు చేశారు. ఇప్పటికైనా విద్యాలయాల అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు రాష్ట్రప్రభుత్వం అందించి విద్యాలయాల ప్రతిష్ట మరింతగా పెరిగేందుకు సహకరించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ట్రిబుల్ ఐటీ డిఎం కర్నూలు డైరెక్టర్ ప్రొఫెసర్ సోమయాజులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

## ఎంపి రఘురామ ఇంప్లిడ్ పిటిషన్‌పై వచ్చే వాయిదాల్లో నిర్ణయం: హైకోర్టు

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఐడీ చీఫ్ సంజయ్.అసిస్టెంట్ అడ్వోకేట్ జనరల్ పొన్నవోలు సుధాకరరెడ్డి ప్రెస్ మీట్లపై నర్సాపురం ఎంపీ రఘురామ కృష్ణరాజు రాష్ట్ర హైకోర్టులో ఇంప్లీడ్ పిటిషన్ వేసారు.బుధవారం ఈ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది.వచ్చే వాయిదాల్లో ఇంప్లీడ్ పిటిషన్‌పై నిర్ణయం తీసుకుంటామని హైకోర్టు వెల్లడించింది.రఘురామ తరపు న్యాయవాదులు ఉమేష్‌చంద్ర,నర్రా శ్రీనివాసరావు వాదనలు విన్పించారు. కేసు కోర్టు విచారణలో ఉండగా ఏపీ సీఐడీ చీఫ్ సంజయ్.అసిస్టెంట్ అడ్వోకేట్ జనరల్ పొన్నవోలు సుధాకరరెడ్డి ప్రెస్ మీట్లు పెట్టడం సివిల్ కాండక్ట్ రూల్స్‌కు వ్యతిరేకమని, కేసులో నేరం నిరూపణ కాలేదని పిటిషనర్ తరపు న్యాయవాదులు వాదించారు.161,164 వాంగ్మూలను బాధ్యతా యుతమైన పదవుల్లో ఉన్నవారు ఎలా బహిర్గత పరుస్తారని న్యాయవాది ప్రశ్నించారు. వాదనలు విన్న ధర్మాసనం ఏపీ సీఐడీ చీఫ్ సంజయ్. అసిస్టెంట్ అడ్వోకేట్ జనరల్ పొన్నవోలు సుధాకరరెడ్డి ప్రెస్ మీట్‌లో చెప్పిన వివరాలను ఆంగ్లంలోకి అనువాదం చేసి న్యాయస్థానానికి అందజేయాలని పిటిషనర్‌కు సూచించింది.

### పాఠశాలలో విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన టీచర్ సస్పెన్షన్

**అనంతపురం, నవంబర్ 8 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం ఎస్కే యూనివర్సిటీ సమీపంలోని కేంద్రీయ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన లైబ్రేరియన్ భాను ప్రకాష్‌నాయక్‌ను సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. కొద్దిరోజుల క్రితం సెంట్రల్ స్కూల్‌లో విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన తీరుపై పోలీసులకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అసభ్యంగా ప్రవర్తించిన తీరు నిజమే.. నిర్ధారించిన తర్వాత భాను ప్రకాష్‌నాయక్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హామీ ఇచ్చారు.

# పేదలకు ఇళ్లు కట్టించి ఇస్తా! ఏం చేస్తావో చేసుకో! :ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 8, ప్రభాతవార్త :** తాను అనుకున్న పని సాధించే వరకు విశ్రమించే ప్రసక్తే లేదని కేశవరం కుర్రవాని మెట్టలో కొండను తొలగించి అక్కడ పేదలకు ఇళ్ళు కట్టించి ఇస్తానని ఎవరు ఏం పీక్కుంటారో పీక్కోవాలని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కపిలేశ్వరపురం వైసిపి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే వేగుళ్ళను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారు. 2019 ఎన్నికల ముందు హడావిడి కుర్రవాని మెట్టలో 380 మందికి ఎమ్మెల్యే పట్టాలు ఇచ్చారన్నారు. ఎన్నికల అనంతరం ఆ పేదలకు మొండి చేయి చూపారని పేర్కొన్నారు. లబ్ధిదారులు తన వద్దకు వచ్చి ఈ పట్టాలు నాలుక గీసుకోవడానికి కూడా పనికిరావడం లేదని, మూర్చబిళ్ళ మాదిరి ఉందని వాపోయారన్నారు. దీంతో తాను ముఖ్యమంత్రి , ఇతర అధికారులతో మాట్లాడి ఆ కొండను తొలగించి మట్టి జగనన్న కాలనీలకు తరలిస్తూ ఉంటే వేగుళ్ళ ద్వయం అడ్డుపడుతున్నారని విమర్శించారు. తాను ప్రజలు నుండి ఎన్నికైన ప్రతినిధి కాదని ముఖ్యమంత్రి ఏరికోరి తనని ఎమ్మెల్సీ చేశారన్నారు. ఎమ్మెల్యే వేగుళ్ళ ప్రజల ఓట్లతో ప్రతినిధి అయి వారికి ఎలాంటి ప్రయోజనం చేయకపోవడమే కాక పేదలకు అడ్డ పడుతున్నారని విమర్శించారు. తాను ప్రజా పక్షాన నిలిచి వారి సమస్యలను పరిష్కారం చేసు ్తన్నానని పేర్కొన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చిన కుర్రవాని మెట్ట కొండ తొలగించి జనవరి నాటికి అక్కడ పట్టాలు ఇచ్చిన వారికి ఇళ్ళు నిర్మించి ఇసా ్తనని ప్రకటించారు. దీంట్లో సత్తా ఉంటే ఎవరైనా ఏం చేసుకుంటారో చేసుకోవాలని సవాల్ విసిరారు. కుర్రవాని గట్టులోని మట్టి నియోజకవర్గ పరిధిలో చెల్లూరు, వెదురుపాక, ఎన్నో గ్రామాల్లో జగనన్న లేఅవుట్‌ల్లో మెరక పోస్తున్నారని వివరించారు. వేర్వేరు పార్టీల్లో ఉంటూ వారికి వారే కొట్టుకుంటున్నట్లు ముసుగులు వేసిన వేగుళ్ళ ద్వయం తాను వచ్చిన తర్వాత ఆ ముసుగులు తొలగించి అందరూ ఓ గొడుగు కిందకు వచ్చి దుర్మార్గపు ఆలోచనలు చేసు ్తన్నారని ఆరోపించారు. తమ అడ్డాలోకి తోట త్రిమూర్తులును రానివ్వకుండా భయంతో కుట్రలు చేసు ్తన్నారని ఆరోపించారు. తనకున్న ప్రజా బలం ముందు వారి కుట్రలు పనిచేయవని పేర్కొన్నారు. పోలీసులు లేనిదే వేగుళ్ళ జోగేశ్వరరావు కేశవరంలో అడుగుపెట్టే పరిస్తితి లేదని అంతగా ఆయనపై వ్యతిరేకత ఉందన్నారు. ఇప్పుడు దిగజారుడు రాజకీయాలు చేసు ్తన్నారని విమర్శించారు. కేశవరంలో దాదాపు 500 మంది కోడిగుడ్లు, టమాటాలు, చీపుర్లతో సిద్ధంగా ఉన్నారని అక్కడికి వెళితే తమ పరిస్థితి ఏమిటో తెలిసే పోలీసులు వెళ్ళనీయడం లేదని తాను ఒంటరిగా వస్తానని, వైరివర్గం కలిసి ప్రజా ఎన్నికల క్షేత్రంలో రావాలని సవాల్ విసిరారు. తన గెలుపు కోసం ప్రజలు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు.

# రూ.550 కోట్లతో నిర్మించనున్న ఆయిల్‌పామ్ పరిశ్రమకు శంకుస్థాపన చేసిన మంత్రి గోవర్ధన్‌రెడ్డి



- ఆయిల్ ఫామ్‌లో కోకో అంతర్ పంటగా రైతులు పండించవచ్చు

- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 8, ప్రభాతవార్త :** రైతుకు గిట్టుబాటు ధరను అందిస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన దిశగా ప్రభుత్వ చర్యలు చేపడుతుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్ధనరెడ్డి పేర్కొన్నారు. బుధవారం నల్లజర్ల మండలం అయ్యవరం గ్రామంలో 3 ఎఫ్ ఆయిల్ ఫామ్ కంపెనీ ఆధ్వర్యంలో 550 కోట్ల వ్యయంతో పర్యావరణహిత ఆయిల్ ఫామ్ పరిశ్రమకు మంత్రి గోవర్ధనరెడ్డి, ఎం.కోటగిరి శ్రీధర్, ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి గోవర్ధనరెడ్డి మాట్లాడుతూ రైతుకు గిట్టుబాటు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులకు ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి అనేక పథకాలు అందించారని అధికారంలోకి రాగానే తెలంగాణా రైతులతో పాటు ఆంధ్ర రైతులకు కూడా గిట్టుబాటు ధర కల్పించారని పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం ఎన్నికల దృష్టిలో ఉంచుకుని వినియోగదారులపై నూనె ధరలు భారం పడకుండా ఉండేందుకు ఇతర దేశాల నుండి దిగుమంతి సుంకం తీసి వేయడం జరిగిందన్నారు. తద్వారా 50శాతం ఆయిల్ మన దేశానికి దిగుమతి అవుతుందని అందుచేత రైతులకు ప్రస్తుతం గిట్టుబాటు ధర ఉండటం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి దేశంలో రైతులు పండించే ఉత్పత్తులు వినియోగించుకుని మిగిలిన వాటిపై 15శాతం సుంకం విధించే విధంగా ముఖ్యమంత్రితో మాట్లాడతానన్నారు. అయ్యవరంలో నెలకొల్పే పరిశ్రమల ద్వారా 1500 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కల్పన కల్పించబడిందని పేర్కొన్నారు. ఆయిల్ ఫాం నెలకొల్పేందుకు చాలా కంపెనీలు వస్తున్నాయన్నారు. ఆయిల్ ఫామ్‌లో కోకో అంతర్ పంటగా రైతులు వేసుకోవచ్చునని తద్వారా రాబడి పెరుగుతుందన్నారు. ఇక్కడ కంపెనీలు నిర్మించాలంటే లక్ష టన్నుల సామర్థ్యం కలిగి ఉంటే తప్ప మనుగడ సాధించలేమంటున్నారన్నారు. తూర్పుగోదావరితో కలిపి మొత్తం రాష్ట్రంలో లక్ష టన్నుల సామర్థ్యం ఉందన్నారు. రైతులకు ఇబ్బందులు కల్గించకూడదనే నేపథ్యంలో పరిశ్రమలు విస్తరించే దిశగా ఇంపోర్టు చార్జీలను నియంత్రించామన్నారు. పరిశ్రమల స్థాపనకు మండలాలకు సంబంధించి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని వారి అనుభవం, పరిశ్రమల విస్తరణ, సామర్థ్యం, సేవలను దృష్టిలో పెట్టుకుని వారందరికీ ఆయిల్ ఫాంకు సంబంధించిన మండలాలను అలాట్ చేశామన్నారు. ఆయిల్ ఫాం పరిశ్రమలు అభివృద్ధి కోరకు ఎప్పటికప్పుడు నోటిఫికేషన్లు ఇస్తూ ఆయిల్ ఫాం విస్తరిస్తూ గిట్టుబాటు ధరను కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి గోవర్ధనరెడ్డి అన్నారు. త్రీ ఎఫ్ ఆయిల్ ఫామ్ చైర్మన్ సంజయ్ గోయింకా మాట్లాడుతూ నల్లజర్ల మండలం అయ్యవరంలో 550 కోట్లతో పర్యావరణహిత ఆయిల్‌ఫాం పరిశ్రమను నెలకొల్పుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో త్రీ ఎఫ్ ఆయిల్ ఫామ్ చైర్మన్ సంజయ్ గోయింకా , ఏలూరు ఎంపి, కోటగిరి శ్రీధర్, గోపాలపురం ఎమ్మెల్యే తలార వెంకట్రావు, దెందులూరు ఎమ్మెల్యే కె.అబ్బాయి చౌదరి, ఏపీ ఆయిల్ ఫెడ్, చావల బాబురావు, అయ్యవరం సర్పంచ్, గుడిసె వీరస్వామి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి వైద్యుల క్రీడా ఉత్సవాలకు సీఎం జగన్‌కు ఆహ్వానం

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో ఈ నెల22 నుంచి 26 వరకు జాతీయ స్థాయిలో వైద్యుల క్రీడా ఉత్సవాలు జరుగుతున్నాయి.ఈ ఉత్సవాలకు హాజరు కావాల్సిందిగా ఏపీ మెడికల్ కౌన్సిల్ సీఎం జగన్‌ను ఆహ్వానించింది.సీఎం జగన్ కార్యాలయానికి బుధవారం వెళ్ళిన కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సాంబశివారెడ్డి,ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జీ.రవికృష్ణ,డాక్టర్ జి.సమరం,డాక్టర్ ఎం. రవీంద్రనాథ్‌రెడ్డి ,క్రీడాపోటీల నిర్వహక కార్యదర్శి డాక్టర్ సీఎం జగన్‌ను కలుసుకుని ఆహ్వానం అందించిన వారిలో ఉన్నారు.వీలును బట్టి ఉత్సవాలకు హాజరవుతానని సీఎం జగన్ వారితో వ్యాఖ్యానించారు. అనంతరం వైద్యసంఘాల నాయకులు సీఎం జగన్‌కు దుశ్శాలువాను కప్పిసత్కరించారు. కొండపల్లి బొమ్మను జ్ఞాపికగా అందజేసారు.

## గొడవలతో కన్న కుమార్తెనే కడతేర్చారు

**అనంతపురం క్రైం నవంబరు 8, ప్రభాతవార్త** కుమార్తె పెళ్లి విషయంలో గొడవపడిన కుటుంబ సభ్యులు కన్న కూతురినే కడతేర్చిన సంఘటన గార్లదిన్నె మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... గార్లదిన్నె మండలం కోటంక గ్రామానికి చెందిన ఎర్రితాత, అంజినమ్మలు భార్యాభర్తలు. వీరికి కుమార్తె కోమలి (17) ఉంది. ఈ మధ్యకాలంలో సంబంధాలు చూస్తున్నారు. పెళ్లి చేసుకోవాలని ఆమెకు చెప్పగా, నాకు పెళ్లి చేసుకోవడం ఇష్టం లేదని చెబుతూ వస్తోంది. తాను ఒక యువకుడిని ప్రేమించానని, అతన్నే పెళ్లి చేసుకుంటానని చెప్పింది. ఈ విషయమై కొన్ని రోజులుగా ఇంట్లో తరుచూ గొడవపడుతున్నారు. మూడు రోజుల కింద ఆ యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. మంగళవారం తల్లి అంజినమ్మ, కుటుంబ సభ్యులు చున్నీతో మెడకు బిగించి కోమలిని హత్య చేశారు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులే పోలీసు స్టేషన్‌కు వచ్చి సమాచారం ఇచ్చి లొంగిపోయారు. విషయం తెలుసుకున్న డీఎస్పీ శివారెడ్డి, సిఐ అస్రాల్‌బాషా, ఇన్‌ఛార్జి ఎస్ఐ రాజశేఖరరెడ్డిలు ఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. కుటుంబ సభ్యుల వివరాల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రేమ జంటలను టార్గెట్ చేస్తూ

# వసూళ్లకు పాల్పడుతున్న నకిలీ పోలీసు అరెస్టు

**హైదరాబాద్, నవంబర్ 8, ప్రభాతవార్త:** నెక్లెస్ రోడ్, సంజీవయ్య పార్క్ పరిసర ప్రాంతాలలో ప్రేమ జంటలను టార్గెట్ చేసుకుని వసూళ్లకు పాల్పడుతున్న నకిలీ పోలీసును టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టుచేశారు. ఈ సందర్భంగా అతని వద్ద నుంచి లక్షా 38వేల రూపాయల నగదుతో పాటు పల్సర్ వాహనం, టార్చ్‌లైట్, సెల్‌ఫోన్లు జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి నితికాపంత్ బుధవారం మీడియాకు వెల్లడించారు. జనగాంజిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన మరాఠి సృజన్‌కుమార్ అలియాస్ సూర్య (45)ఓ నకిలీ పోలీస్. ఇతని భార్య గతంలో ఎపిలో ఎస్ఐగా పనిచేస్తూ ఆత్మహత్యకు పాల్పడ్డారు.ఇతని వేధింపులు తాళలేక ఆమె ఆత్మహత్యకు పాల్పడిందని పోలీసులవిచారణలో తేలింది. కొన్నేళ్లుగా ఇతను హైదరాబాద్‌తోపాటు మరికొన్ని చోట్ల నకిలీ పోలీసు అవతారం ఎత్తాడు. సంజీవయ్య పార్క్‌తో పాటు నెక్లెస్ రోడ్ పరిసరాలలో సాయంత్రం వేళ ఎవరూలేని ప్రాంతంలో వుండే ప్రేమ జంటలను టార్గెట్ చేయసాగాడు, ఇలా ఒంటరిగా వుండేవాళ్ల దగ్గరకు వెళ్లి హఠాత్తుగా



టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన నకిలీ పోలీస్

వారి ముఖాలపై టార్చ్‌లైట్ వేస్తూ నేను పోలీసు అధికారిని, మీబాగోతం తెలిసి పోయింది, పదండి పోలీసు స్టేషన్‌కు, మీపై ఎఫ్ఐఆర్ దాఖలు చేసి, జైల్లో పడేస్తాను, జైలు శిక్ష పడేలా చేస్తాను, అంటూ వారిని బెదర గొడతాడు. అనంతరం వారి నుంచి అందినంతా దండుకుంటాటు. ఇలా ఇటీవల నెక్లెస్ రోడ్‌లో ఓ జంటను బెదిరించి ఐదు లక్షల రూపాయలు, బతుకమ్మ ఘాట్ వద్ద మరో జంటను బెదిరించి 20వేల రూపాయలు వసూలు చేశాడు. ప్రేమ జంటలను బెదిరించే సమయంలో ఇతగాడు తన భార్య కూడా ఎస్ఐ అని గతంలో తన సతీమణి పోలీసుయూనీఫాంతో వున్న ఫోటోలను చూపేవాడు. ఇదే సమయంలో తుపాకితో తాను వున్న మరో ఫోటోను చూపేవాడు. దీంతో పాటు నంబర్ లేని పల్సర్ వాహనంపై పోలీస్ అని రాసివున్న వాహనాన్ని చూపేవాడు. నెక్లెస్ రోడ్‌పై ఇతగాడి బెదిరింపులకు భయపడి డబ్బులు పోగొట్టుకున్న ప్రేమజంటలు పోలీసులకు ఫిర్యాదు చేశాయి. దీనిపై రెండు కేసులు నమోదయ్యాయి. ఈ కేసులో ఇతని కోసం గాలించగా మంగళవారం రాత్రి సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు పట్టుబడ్డాడు. నిందితుడిని విచారించగా ఇతగాడి పేరు మరాఠి సృజన్ కుమార్‌గా తేలింది. ఇతగాడికి చరణ్, శెట్టి అనే పేర్లు కూడా వున్నట్లు తేలింది. ఇతను ఓ రియల్ ఎస్టేట్ బ్రోకర్‌గా తేలింది. ఇతనిపై ఇప్పటి వరకు ఇలాంటి కేసులు 18 వున్నట్లు తేలింది. తాజాగా ఆసిఫ్‌నగర్ పరిధిలో నమోదైన రెండు కేసుల్లో ఇతనిపై ఎన్‌బి డబ్ల్యు వారంట్లు వున్నట్లు తేలింది. నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం సచివాలయం పోలీసు స్టేషన్‌కు అప్పగించారు.

## ఆయుధాలను వెంటనే జప్తు చేయాలి

### కొత్వాల్ సందీప్ శాండిల్య ఆదేశం

**హైదరాబాద్, నవంబర్ 8, ప్రభాతవార్త:** హైదరాబాద్ పరిధిలో లైసెన్స్ ఆయుధాలు కలిగిన వారు వాటిని వెంటనే సమీప పోలీసు స్టేషన్లలో జప్తు చేయాలని సిటీ కొత్వాల్ సందీప్ శాండిల్యా కోరారు. ఈ మేరకు ఆయన ఆదేశాలు జారీ చేశారు.రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న వేళ ఆయుధాలు కలిగిన వారు వాటిని తమ వద్దవుంచుకోరాదని, వెంటనే జప్తు చేయాలని, ఇదే సమయంలో తమ చిరునామాలను మార్చుకున్నవారు కూడా ఆయుధాల వివరాలను సమీప పోలీసు స్టేషన్లలో వివరించి ఎన్నికలు ముగిసేవరకు వాటిని పోలీసు స్టేషన్లలో అప్పగించాలని ఆయన కోరారు. ఆయుధాలు అప్పగించని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## అభివృద్ధే లక్ష్యంగా వైఎస్సార్సీ పభుత్వం : మంత్రికాకాణి

**నెల్లూరు సిటీ నవంబర్ 8 ప్రభాతవార్త** సుధీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఒక్కొక్క సమస్యను పరిష్కరిస్తు ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి తెలిపారు. బుధవారం సాయింత్ర సాయింత్రం నెల్లూరు రూరల్ మండలం వావిలేటిపాడు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద తోటపల్లిగూడూరు మండలం వరిగొండకు సంబందించి నిరంతరాయంగా విద్యుత్‌ను సరఫరా చేసేందుకు రూ 56.75 లక్షలతో ఏర్పాటు చేసిన నూతన ట్రాన్స్ ఫార్మర్లను 10 లక్షలతో ఏర్పాటు చేసిన 11 కెవి పీడర్ బ్రేకరన రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్విచ్ ఆన్ చేసిప్రారంభించారు. రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి ,తిరుపతి ఎంపి గరుమూర్తి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు వరిగొండగ్రామానికి సంబందించి ఎటువంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేసేందుకు నెల్లూరు రూరల్, తోటపల్లి గూడూరు మండలలాకు సంబందించి ఉమ్మడి సబ్‌స్టేషన్ అయిన వాయిలేట్‌పాడు వద్ద నూతన ట్రాన్స్ పార్మర్లు,11 కెవి పీడర్ బ్రేకప్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

వరిగొండ ప్రజల చిరకాల కోరిక నెరవేర్చామని అన్నారు.ఈకార్యక్రమంలో నెల్లూరు మున్సిఫల్ కార్పోరేషన్ డిప్యూటి మేయర్ రూప్‌కుమార్, తహసిల్దారు లావణ్య, స్దానిక ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## టికెట్ రాలేదని పురుగుల మందు తాగిన కాంగ్రెస్ ఇంచార్జీ బాలరాజు

**హైదరాబాద్, నవంబర్ 8,ప్రభాతవార్త :** కామారెడ్డి జిల్లా బాన్సు వాడ నియోజకవర్గంలో టికెట్ రాలేదన్న బాధతో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ కాసుల బాలరాజు బుధవాం పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నంచేశారు. పరిస్థితి విషమించడంతో బాలరాజును నిజామాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.బాన్సు వాడ కాంగ్రెస్ టికెట్ బిజెపి నుంచి ఇటీవల పార్టీలో చేరిన ఏనుగు రవీందర్ రెడ్డికి అదిష్ఠానం టికెట్టు ఇచ్చింది.ఇది తట్టుకోలేకపోయిన బాలరాజు పురుగుల మందు తాగారు. బాలరాజును బిఆర్ఎస్, బిజెపి నేతలు పరామర్శించారు. నిజానికి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఏనుగు రవీందర్‌రెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థిగా ఎల్లారెడ్డి నుంచి పోటీచేసి ఓడిపోయారు. ఆయన ఆ తరువాత ఈటెలతో బిజెపిలో చేరినారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు వండర్ కాదు..బ్లండర్

### బిజెపి అధికార ప్రతినిధి కృష్ణ ప్రసాద్

**హైదరాబాద్, నవంబరు 8 ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు వండర్ కాదు, ఇంజినీరింగ్ బ్లండర్ అని బిజెపి అధికార ప్రతినిధి కృష్ణ ప్రసాద్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మేడిగడ్డ పిల్లర్లు కుంగటంపై ముఖ్యమంత్రి కెసిఆర్ సమాధానం చెప్పాలన్నారు నీళ్లు, నిధులు, నియామకాల కోసం పోరాడి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామన్నారు. 2014లో రూ.30వేలకోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించిన ప్రాజెక్టును రీ డిజైన్ పేరుతో రూ.1.20లక్షల కోట్లకు పెంచారన్నారు. అక్టోబరు 21న కాళేశ్వరం ప్రాజెక్టులోని ఒక బ్యారేజీ ప్రమాదకర స్థాయికి చేరుకోవడంతో రాత్రికి రాత్రే 10 టిఎంసిల నీటిని వదిలేశారన్నారు. రైతుల కోసం పంటలకు ఇవ్వాల్సిన 10టిఎంసిల నీటిని వృధాగా వదిలివేశారన్నారు. ప్రజల పన్నులతో కట్టిన ప్రాజెక్టును నిధుల పేరుతో దోచుకున్నారన్నారు. ప్రతి ఎకరాకు ఆదాయం రూ.40వేలు ఉంటే నిర్వహణ రూ.80వేల రూపాయలు అవుతుందన్నారు. రైతులకు నీళ్లు ఇస్తున్నామని చెప్పి లక్ష కోట్ల నిధులను కాజేశారన్నారు. రైత్నుల పేరు చెప్పి ఒక కుటుంబానికి నిధులు సమకూర్చేందుకు కాళేశ్వరం ప్రాజెక్టును ఏటిఎంలా వాడుకుంటున్నారన్నారు. ఇప్పుడు అవే డబ్బులతో దేశ వ్యాప్తంగా కొన్ని పార్టీలకు ఎన్నికల ఖర్చులకు డబ్బులిస్తామంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులలోని తప్పిదాలపై సంబంధిత ఇంజనీరింగ్‌పై చర్యలు చర్యలు ఎందుకు తీసుకోలేదు? బిఆర్ఎస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలి. ప్రాజెక్టును తానే డిజైన్ చేశానని చెప్పుకున్న కెసిఆర్, అనేక తప్పిదాలకు కారణమయ్యారు. లక్ష కోట్ల రూపాయలు ఎవరి జేబులోకి పోయాయనేది ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం రూ.5లక్షల కోట్ల రూపాయల రుణాలు చేసిందన్నారు. మొదటి మేడిగడ్డ, తరువాత అన్నారం దగ్గర సరస్వతి బ్యారేజీ ఇలా ప్రాజెక్టు మొత్తం వైఫల్యంతో నిర్మించారన్నారు. ఇప్పుడు పంటలకు ఒక్క చుక్క నీరందించే పరిస్థితి లేదన్నారు.



## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న తీన్మార్ మల్లన్న

**హైదరాబాద్, నవంబర్8,ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుపై ఒంటికాలుపై లేస్తూ నిప్పులు చెరిగే ఇమ్మీ నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న కాంగ్రెస్‌పార్టీలో బుధవారం చేరినారు. ఏఐసిసి తెలంగాణ ఇన్‌చార్జ్ మాణిక్ రావు ఠాక్రే, టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ బొమ్మ మహేష్‌కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు. టి.కాంగ్రెస్ ఎక్స్ 'వేదిక తెలిపింది. ఇప్పటికే పలువురు ప్రముఖ నేతలను కాంగ్రెస్‌లో చేరడానికి ఆయన ప్రోత్సహించారు.

## గ్రావెల్ అక్రమ తవ్వకాలపై మా పోరాటం ఆపేదిలేదు : మాజీ ఎమ్మెల్సీ వీవీవీ చౌదరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 8, ప్రభాతవార్త :** ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, అవినీతి అక్రమాలను అడ్డుకుని దాన్ని వెలుగులోకి తేవడం ప్రతిపక్ష పార్టీల బాధ్యత అని మాజీ ఎమ్మెల్సీ వీవీవీ చౌదరి (కుర్మాపురం అబ్బు) ఉద్ఘాటించారు. మండపేట నియోజకవర్గంలో వైసిపి నాయకులు చేస్తున్న అవినీతి అక్రమాలపై ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు నిరంతర పోరాటం చేస్తున్నారన్నారు. వైసిపి నాయకులు జగనన్న కాలనీలకు మెరక అనే పేరుతో కలెక్టర్ నుంచి అనుమతులు పొందారన్నారు. కలెక్టర్ ఆదేశాలను అడ్డం పెట్టుకుని వందలాది లారీలను వ్యక్తిగత స్వలాభం కోసం తరలించుకుపోయారన్నారు. ఒక్క లారీని కూడా జగనన్న కాలనీలకు మెరక వేయడానికి వినియోగించలేదన్నారు. ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావును, జనసేన నాయకులు వేగుళ్ళ లీలాకృష్ణను పోలీసులు హౌస్ అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్లో నిర్బందించారన్నారు. మళ్లీ రాత్రికి రాత్రే వారిని ఇంటికి బలవంతంగా తరలించడం జరిగిందన్నారు. గత రెండు రోజులుగా చోటు చేసుకుంటున్న పరిణామాలు చాలా విచిత్రంగా ఉన్నాయన్నారు. పోలీసు వ్యవస్థ అనేది దొంగల బారిన ప్రజలు పడకుండా దొంగలను శిక్షించటానికి ఉందన్నారు. అంతేగాని దొంగలను రక్షించటానికి వారి చుట్టూ వలయంగా ఏర్పడి యదేచ్ఛగా దోపిడీ చేసుకోమని కొమ్ము కాయడానికి కాదన్నారు.

ఈ విషయంలో పోలీసు వ్యవస్థ సిగ్గుపడాలన్నారు. ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే వేగుళ్ళ చేపట్టిన పోరాటం ఇంతటితో ఆగేది లేదన్నారు. జనసేన, తెలుగుదేశం పార్టీలు రెండు సంఘటితంగా కలిసి అవినీతికి వ్యతిరేకంగా చేస్తున్న ఈ పోరాటం కేవలం ఆరంభం మాత్రమే అంతం కాదన్నారు.

## కాంగ్రెస్ ప్రభంజనం మొదలైంది

### డిసెంబర్ 3 కోసం ప్రజల ఎదురు చూపు: సిని నిర్మాత బండ్లగణేష్

**హైదరాబాద్, నవంబర్ 8,ప్రభాతవార్త:** ప్రజలు డిసైడ్ అవడంతో కాంగ్రెస్ ప్రభంజనం తెలంగాణలో మొదలైంది అని సిని నిర్మాత బండ్లగణేష్ అన్నారు. గాంధీభవన్‌లో బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ తెలంగాణలో జరిగే కురుక్షేత్ర మహాసంగ్రామంలో కాంగ్రెస్ అద్భుతాలు సృష్టిస్తుందని గణేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. డిసెంబర్ 3 కోసం అందరు వెయిటింగ్ చేస్తున్నారు.సోనియాగాంధీ ఆశీస్సులతో రేవంత్ దూసుకుపోతున్నారని బండ్లగణేష్ అన్నారు. డిసెంబర్ 9న ఎల్‌బి స్టేడియంలో ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేయనున్నారు. ముఖ్యమంత్రి ఎవరనేది సంబంధంలేదు. నేను పుట్టిన నాటి నుంచి కాంగ్రెస్ కార్యకర్తనే.

ఇంతవరకు కాంగ్రెస్ పార్టీకి తప్ప దేనికి ఓటు వేయలేదు.రాహుల్ ఏనాడు హద్దుమీరి మాట్లాడలేదు. దేశం కోసం రాజీవ్ గాంధీ బాడీ ముక్కలైంది రాజీవ్ బాడీ ముక్కలు ఏరుకొని స్మశానానికి రాహుల్ వెళ్ళా రని గుర్తుచేశారు. సోనియాగాంధీ కల కోసం కాంగ్రెస్ గెలిపించాలి. తెగించి సోనియా గాంధీ తెలంగాణను ఇచ్చింది సోనియాగాంధీ, దేశం కోసం రాహుల్‌గాంధీ ,ప్రియాంక సేవ చేస్తు న్నారు. రాహుల్ ఎప్పుడు హద్దుమీరి మాట్లాడరు ఏకవచనంతో సంబోధించరు రాహుల్‌పై కూడా బిఆర్ఎస్ మంత్రులు హద్దుమీరి మాట్లాడుతారు. కాంగ్రెస్ తెలంగాణ ఏలాలన్నారు.సోషల్ మీడియాని నాయకులు మేనేజ్ చేయవచ్చుకానీ ప్రజాభిప్రాయం మేనేజ్ చేయలేరు.

మిత్రుడు వీరపల్లి శంకర్ నామినేషన్ కోసం వెళ్ళితే గంట సేపు పట్టింది వూరు దాటడానికి . రేవంత్ నాయకత్వం లో హామీలు అన్ని అమలు చేస్తారు.

## ఎమ్మెల్యే వేగుళ్ళ గృహ నిర్బంధం - అక్రమం కాకపోతే భయమెందుకు - వల్లూరులోనూ ఉద్రిక్తత - జనసేన లీలాకృష్ణ గృహ నిర్బంధం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 8, ప్రభాతవార్త :** కుర్రవాని మెట్ట వివాదం ముదురుతోంది. అక్రమ గ్రావెల్ తవ్వకాలు అడ్డుకునేందుకు ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో రెండవ రోజు బుధవారం మండపేట రూరల్ స్టేషన్ వద్ద భారీగా పోలీసులు మోహరించారు. ఇటు కేశవరం అటు వల్లూరులో ఎలాంటి అత్యవసర పరిస్థితి వచ్చిన పోలీసులు అక్కడికి చేరుకునేలా ఏర్పాట్లు చేశారు. ఈనే పథ్యంలో కపిలేశ్వరపురం రోడ్‌లోని వేగుళ్ళ జోగేశ్వరరావు గృహంలో ఆయనను పోలీసులు గృహా నిర్బందించారు. ఎక్కడికి వెళ్లే వీలు లేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేశవరం గ్రామంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు చేస్తున్న అక్రమ గ్రావెల్ త్రవ్వకాలు ఎక్కడ బయట పడతాయో అన్న భయంతోనే తనను కదలనివ్వడం లేదని విమర్శించారు. కేశవరంలో నిజంగా ఎటువంటి అక్రమ గ్రావెల్ త్రవ్వకాలు జరగకపోతే అక్కడికి వెళ్తానన్న ప్రతిపక్ష నాయకులను ఎందుకు హౌస్ అరెస్టులు చేయిస్తున్నారో ప్రజలు అందరూ గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వల్లూరులో ఉద్రిక్తత.. పోలీసులు తనను ఆపేందుకు ఎంత ప్రయత్నించినా తాను కుర్రవాని మెట్టకు వెళ్తానని మండపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జివేగుళ్ళ లీలాకృష్ణ పేర్కొన్నారు. వల్లూరులోని లీలా స్వగృహం వద్ద బుధవారం ఉదయం నుండి ఉద్రిక్తత నెలకొంది. అటు పోలీసులు మోహరిస్తుండగా ఇటు జన సైనికులు చేరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ముందస్తుగా లీలాను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ క్రమంలో వారి నుండి తప్పించుకోవడానికి లీలా వ్యూహం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదెక్కడి ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. ప్రజా గొంతు వినిపిస్తుంటే అణిచివేస్తారా అంటూ మండిపడ్డారు. జగనన్న కాలనీల పేరిట కోర్టు ఆదేశాలకు తుంగలో తొక్కారని పేర్కొన్నారు. కేశవరం గ్రామంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు దోచుకుంటున్న అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకోవడం నేరమా నిలదీశారు.

## రాష్ట్రంలో 162 గిరిజన ఆవాసాలకు త్రిఫేజ్ విద్యుత్ నిల్

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణలోని 162 గిరిజన ఆవాసాలకు ఇప్పటికీ త్రిఫేజ్ విద్యుత్ సౌకర్యం లేకుండా పోయింది. ఈ గ్రామాల ప్రజలు పలుమార్లు విద్యుత్ కోసం పెద్ద ఎత్తున ఆందోళనలు చేసినప్పటికీ విద్యుత్ శాఖ మాత్రం అటవీ నిబంధనల పేరిట ఆ గ్రామాలకు విద్యుత్ కల్పించకుండా చోద్యం చూస్తోందనే విమర్శలు ఉన్నాయి. రాష్ట్రంలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలని 162 ఆవాసాలు కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో ఉండడంతోనే త్రీ ఫేజ్ విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయడం సాధ్యం కావడం లేదని విద్యుత్ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. అటవీ శాఖ కరెంటు సౌకర్యం కోసం సేకరించే అటవీ భూమికి బదులు నాన్ ఫారెస్ట్ ల్యాండ్‌ను మరో చోట కేటాయించాలని నిబంధన విధించింది.

## సామాజిక న్యాయం కోసం బిసి సిఎం కావాలని కోరుతున్నాం

### బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, నవంబరు 8 ప్రభాతవార్త:** రాష్ట్రంలో సామాజిక న్యాయం కోసం బిసి సిఎం కావాలని కోరుతున్నామని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. బుధవారం బిజెపి మీడియా సెంటర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కొల్లాపూర్ నుంచి బిసి నాయకుడు, సంఘ సేవకుడు సింగోట రామన్న బిజెపి చేరారు. ఈసందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రధాని మోడి బిసి బహిరంగ చూశామని, ప్రజల్లో అద్భుతమైన చర్చ జరుగుతుందన్నారు. బిజెపి గెలిస్తే బిసి ముఖ్యమంత్రి అవుతారని ప్రజలు కోరుతున్నారన్నారు. గతంలో మోడి ప్రధాని అభ్యర్థిగా వస్తే తెలంగాణ ప్రజలు నిండైన మనస్సుతో ఆశీర్వదించడంతో ప్రధాని అయ్యారన్నారు. పది సంవత్సరాల తరువాత తెలంగాణ ప్రజలు ఆశీర్వదిస్తూ ఓటేస్తూ బిసి సిఎం అవుతున్నారన్నారు. బిసిలు అందరూ ఒక్కటయ్యారని, వార్ వన్‌సైడ్ అయిందన్నారు. సామాజిక న్యాయం ఎన్‌టిఆర్ తరువాత బిజెపి మాత్రమే చేస్తుందన్నారు. టిఆర్ఎస్ ఒక కుటుంబం కోసం పనిచేసే పార్టీ అన్నారు. కాంగ్రెస్ దేశంలో ఒక కుటుంబం కోసం పనిచేసే పార్టీ అన్నారు. ప్రజలు కాంగ్రెస్‌ను ఓడించినా ఇంకా బుద్ధి రాలేదన్నారు. రాహుల్ బిసి సమాజాన్ని హేళన చేస్తున్నారన్నారు. ఈ రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా గెలవలేని పార్టీ కాంగ్రెస్ చరిత్ర అన్నారు. బిసిలనే కాదు అన్ని వర్గాలకు కెసిఆర్ వచ్చించారన్నారు. అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్ ఇస్తే కూడా కెసిఆర్ తట్టుకోలేదన్నారు. కాంగ్రెస్, కెసిఆర్‌ను ఎవరిని నమ్మినా పెనం మీద నుంచి పోయిలో పడట్లు అవుతుందన్నారు. తెలంగాణ ప్రజలు అప్రమతంగా ఉండి ఓటు వేయాలన్నారు. అమ్మలాంటి తెలంగాణాను కెసిఆర్ అమ్మకానికి పెడుతున్నారన్నారు.

అమ్మలాంటి దేశంను కాం గ్రెస్ అమ్ముకోవాల్సి వస్తుందన్నారు. కాంగ్రెస్, టిఆర్ఎస్, మజ్లీస్ ఆర్డర్ మీద పనిచేసే పార్టీలు అన్నారు. బిసి సిఎం అయ్యే చారిత్రాత్మక నిర్ణయం తెలంగాణ ప్రజలు ఓటేయాలని మరోసారి విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.

## సీఎం జగన్‌కు స్వయంగా కృతజ్ఞతలు తెలిపిన జర్నలిస్టులు

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** జర్నలిస్టులకు ఇళ్ళ స్దలాలు కేటాయించినందుకుగాను వారు బుధవారం ఏపీ సీఎం జగన్‌ను స్వయంగా ఆయన మజిలీ కార్యాలయంలో కలుసుకున్నారు.సుదీర్ఘకాలం నుంచి పెండింగ్‌లో ఉన్న ఇళ్ళ స్దలాల సమస్యను ఎన్నికల వాగ్దానంలో భాగంగా పరిష్కరిస్తున్నందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.ఆయనను ఉచితరీతిన సన్మానించారు. ఏపీ ప్రభుత్వ సలహదారులు సజ్జల రామకృష్ణారెడ్డి,ఏపీ ప్రభుత్వ(జాతీయమీడియా) సలహాదారులు దేవులపల్లి అమర్,ఏపీ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, స్వర్ణాంధ్ర సంపాదకులు కెబిజి తిలక్,రాష్ట్ర ఛాయాగ్రాహక పాత్రికేయ సంఘం అధ్యక్షుడు చలసాని విజయభాస్కర్,పాత్రికేయులు దారా గోపి,అప్పాజీ రెడ్డెం,ఎండీ ఇలియాస్,రెహానా ఎస్.హసీనా తదితరులు సీఎం జగన్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

# నెదర్లాండ్స్‌పై ఇంగ్లండ్ విజయం




## 160 పరుగుల తేడాతో గెలుపు

### ఫోర్లతో విరుచుకు పడిన మలన్

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** మెగా టోర్నీలో వరుసగా ఐదు మ్యాచ్‌లలో ఓడిన ఇంగ్లాండ్ జట్టుకు ఎట్టకేలకు ఓ విజయం దక్కింది. నెదర్లాండ్స్‌పై ఇంగ్లాండ్ విజయం సాధించింది. 160 పరుగుల తేడాతో గెలిచింది. బట్లర్ సేన నిర్దేశించిన 340 పరుగుల ఛేదనలో నెదర్లాండ్స్ 37.2 ఓవర్లలో 179 పరుగులకే కుప్పకూలింది. తెలుగు మూలాలు ఉన్న నెదర్లాండ్స్ మిడిలార్డర్ బ్యాటర్ తేజ నిడమనూరు 34 బంతుల్లో 41 పరుగులతో నాటౌట్, 2 ఫోర్లు, 3 సిక్సర్లతో టాప్ స్కోరర్‌గా ఉన్నాడు. ఇంగ్లండ్ బౌలర్లలో మోయిన్ ఆలీ, అదిల్ రషీద్‌లు తలా మూడు వికెట్లు పడగొట్టారు. భారీ ఛేదనలో నెదర్లాండ్స్ ఏ దశలోనూ విజయం దిశగా సాగ లేదు. ఐదో ఓవర్లోనే ఆ జట్టు ఓపెనర్ మ్యాక్స్ ఔడౌడ్ 5 పరుగులతో వికెట్ కోల్పోయింది. వన్ డౌన్ బ్యాటర్ కొలిన్ అకర్‌మన్ డకౌట్ అయ్యాడు. వెస్లి బరెసి 37 పరుగులు, సిబ్రండ్ 33 పరుగులు చేసి ఫర్వాలేదనిపించారు.

ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు 55 పరుగులు జోడించారు. అయితే బరెసి రనౌట్ అవడంతో నెదర్లాండ్స్ క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. మహారాష్ట్రలోని పూణే వేదికగా బుధవారం జరిగిన వన్డే వరల్డ్ కప్ 40వ లీగ్ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్ మొదట బ్యాటింగ్ చేస్తూ భారీ స్కోరు చేసింది. ఓపెనర్ డేవిడ్ మలన్, స్టార్ ఆల్ రౌండర్ బెన్ స్టోక్స్ సెంచరీతో నెదర్లాండ్స్ ఎదుట భారీ లక్ష్యాన్ని ఉంచగలిగింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ వచ్చిన ఇంగ్లండ్ ఏడో ఓవర్లోనే తొలి వికెట్‌ను కోల్పోయింది. ఓపెనర్ జానీ బెయిర్ స్టో 15 పరుగులతో మరోసారి విఫలమయ్యాడు. కానీ మరో ఓపెనర్ డేవిడ్ మలన్ మాత్రం ఫోర్లతో విరుచుకుడ్డాడు. వాన్ బీక్ వేసిన రెండో ఓవర్లోనే హ్యాట్రిక్ ఫోర్లు కొట్టిన మలన్ ఆర్యన్ దత్ వేసిన మూడో ఓవర్లో కూడా రెండు బౌండరీలు సాధించాడు. వాన్ బీక్ వేసిన 8వ ఓవర్లో మూడు బౌండరీలు బాదాడు. 36 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసిన మలన్ రెండో వికెట్‌కు జో రూట్ 35 బంతులు, 28 పరుగులు, 1 ఫోర్ చచేసి 85 పరుగులు జోడించాడు. డేవిడ్ మలన్ 74 బంతుల్లో 87 పరుగులు, 10 ఫోర్లు, 2 సిక్సర్లు చేశారు. అలాగే స్టార్ ఆల్ రౌండర్ బెన్ స్టోక్స్ 84 బంతుల్లో 108 పరుగులు, 6 ఫోర్లు, 6 సిక్సర్లతో సెంచరీ కొట్టి 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి ఇంగ్లండ్ జట్టు 339 పరుగుల భారీ స్కోరు చేసింది. మలన్, స్టోక్స్‌తో పాటు, చివర్లో క్రిస్ వోక్స్ 45 బంతుల్లో 51 పరుగులు, 5 ఫక్షర్లు, ఒక సిక్స్ చేయడంతో ఇంగ్లండ్ భారీ స్కోరు చేయగలిగింది. 20 ఓవర్లలో 130 పరుగులు, రెండు వికెట్లతో ఉన్న ఇంగ్లడ్ స్కోరు తర్వాత గాడితప్పింది. వాన్ బీక్ వేసిన 21వ ఓవర్లో తన ట్రేడ్ మార్క్ షాట్ రివర్స్ స్కూప్ ఆడబోయిన రూట్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. హ్యారీ బ్రూక్ 11 పరుగులతో పాటు, కెప్టెన్ జోస్ బట్లర్ 5 పరులుతో అలా వచ్చి ఇలా వెళ్లారు. మోయిన్ ఆలీ 4 పరులు చేసి అదే దారిలో నడిచాడు. వరుసగా వికెట్లు కోల్పోవడంతో స్టోక్స్ కూడా ఆచితూచి ఆడాల్సి వచ్చింది. మరోపక్క 192 పరుగులకు ఆరు వికెట్లు కోల్పోయిన ఇంగ్లండ్‌ను బెన్ స్టోక్స్ ఆదుకున్నాడు. ఏడో స్థానంలో వచ్చిన క్రిస్ వోక్స్‌తో కలిసి ఏడో వికెట్‌కు 81 బంతుల్లోనే 129 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. 58 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసిన స్టోక్స్ ఆ తర్వాత రెచ్చిపోయి ఆడాడు. ఆర్యన్ దత్ వేసిన 45వ ఓవర్లో 4,6,6,6తో 80 పరుగుల్లోకి వచ్చాడు. బస్ డే లీడె వేసిన 47వ ఓవర్లో 4, 6 కొట్టి 90 పరుగుల్లోకి వచ్చిన స్టోక్స్ మరుసటి ఓవర్లో బౌండరీ కొట్టి వరల్డ్ కప్‌లో తన మొదటి సెంచరీని సాధించాడు. 58 బంతుల్లో అర్ధ సెంచరీ చేసిన స్టోక్స్ తర్వాత 50 పరుగులు చేయడగానికి 20 బంతులే తీసుకోవడం గమనార్హం. వోక్స్ కూడా లీడె వేసిన 49వ ఓవర్లో 6, 4 కొట్టి 44 బంతుల్లో అర్ధ సెంచరీని పూర్తి చేశాడు. డచ్ బౌలర్లలో లీడె మూడు వికెట్లు తీయగా వాన్ బీక్, ఆర్యన్ దత్‌లు తలా రెండు వికెట్లు తీశాడు.

# ఐపిఎల్ బాటలో ఉమెన్స్ ప్రీమియర్ లీగ్

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగాగానే గాక ప్రపంచ క్రికెట్ అభిమానులను తన వైపునకు తిప్పుకునన ఐపీఎల్ విజయవంతం కావడానికి ఫ్రాంచైజీలు తమ సొంత నగరాలలో ఆడటమేనన్నది జగమెరిగిన సత్యం.

ఈనేపథ్యంలో భారత్ క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)కి బంగారు బాతుగుడ్డులా మారిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) బాటలోనే ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) పయనించేందుకు సిద్ధమైంది. 16 సీజన్లుగా దేశ వ్యాప్తంగానే గాక ప్రపంచ క్రికెట్ అభిమానులను తనవైపునకు తిప్పుకున్న ఐపీఎల్ విజయవంతం అయింది. గత ఏడాది ఐపీఎల్‌లో 10 జట్టు పాల్గొనగా హైదరాబాద్, ముంబై, చెన్నై, బెంగుళూరు, ఢిల్లీ, లక్నో, కోల్‌కతా, మొహాలీ, జైపూర్, అహ్మదాబాద్‌తో పాటు, రాజస్థాన్ ఆడిన పలు మ్యాచ్‌లో అస్సాంలోని గువహతిలో కూడా జరిగాయి. ఇప్పుడు ఇదే ఫార్ములా (హోం అండ్ అవే)ను డబ్ల్యూపీఎల్‌లో కూడా తీసుకువచ్చేందుకు బీసీసీఐ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలలో మొదలు కాబోయే రెండో సీజన్‌లో ముంబైతో పాటు, బెంగుళూరులో కూడా మ్యాచ్‌లను నిర్వహించే దిశగా బీసీసీఐ పావులు కదుపుతోంది.




# భారత్‌తో ఢీ కొట్టేది ఎవరు?

## ఆసక్తికరంగా మారిన ఫైనల్స్

### చివరి దశకు చేరిన వన్డే వరల్డ్ కప్

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** వన్డే వరల్డ్ కప్ ఫైనల్స్‌లో భారత్‌తో తలపడేది ఎవరనేది ఆసక్తికరంగా మారింది. చివరి దశకు చేరిన వరల్డ్ కప్‌లో ఇప్పటికే రెండు జట్లు సెమీస్‌కు అర్హత సాధించగా, మరో రెండు బెర్తుల కోసం తీవ్ర పోటీ నెలకొంది. వరల్డ్ కప్‌లో భారత్, దక్షిణాఫ్రికా ఇప్పటికే సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. లీగ్ దశలో 8 మ్యాచ్‌లు ఆడిన భారత్ అన్నింటిలోనూ విజయం సాధించి అగ్రస్థానంలో నిలిచింది. అయితే ప్రత్యర్థిగా ఎవరు ఎదురుపడతారనేది సర్వత్రా ఉత్కంఠత నెలకొంది. మిగిలిన రెండు సెమీస్ బెర్తుల కోసం నాలుగు జట్లు పోటీలో నిలిచాయి. వాటి పరిస్థితిని అంచనా వేస్తే ఆస్ట్రేలియా సెమీస్‌కు చేరుకుంది. అయితే ఏ స్థానమనేది మిగిలిన మ్యాచ్‌లు, జట్ల ఫలితాలపై ఆధారపడి ఉంది. ఇక వరల్డ్ కప్‌లో భారత్ తర్వాత మొదట్లో సాధికారికంగా ఆడిన జట్టు కివీస్. వరుసగా నాలుగు మ్యాచ్‌లలో గెలిచి సెమీస్ వైపు పరుగులు తీసింది. కానీ ఆ తర్వాతే న్యూజిలాండ్ బోల్తా పడింది. మళ్లీ నాలుగు ఓటములను చవిచూసి సెమీస్ బెర్తు కోసం పోరాడాల్సిన పరిస్థితిని తెచ్చుకుంది. ప్రస్తుతం 8 మ్యాచ్‌ల్లోన నాలుగేసి విజయాలు, ఓటములతో ఎనిమిది పాయింట్లతో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. చివరి మ్యాచ్ శ్రీలంకతో ఈ నెల 9వ తేదీన తలపడనుంది. ఇందులో గెలిచినా సెమీస్‌కు చేరుతుందనే నమ్మకం లేదు. పాక్, ఆఫ్గన్ తమ ఆఖరి మ్యాచ్‌ల్లో ఓడితేనే కివీస్ నాకౌట్ దశకు చేరుకుంటుంది. కివీస్‌కు ఓటమి ఎదురైతే మాత్రం సెమీస్‌పై ఆశలు వదులుకోవాల్సి ఉంటుంది. నెట్‌రన్‌రేట్ ప్రకారం బెర్త్ దక్కే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. పాకిస్తాన్ విషయానికి వస్తే ఇప్పటి వరకూ పాక్ జట్టు ఆడిన తీరును చూసిన తర్వాత సెమీస్ రేస్‌లో నిలుస్తుందని ఎవరూ భావించ లేదు. అందుకే పాక్‌ను ఎవరి అంచనాలకు అందని జట్టుగా భావిస్తుంటారు. ప్రస్తుత వరల్డ్ కప్‌లో ఇప్పటి వరకూ 8 మ్యాచ్‌లలో 4 విజయాలు, మనో 4 ఓటములతో 8 పాయింట్లు సాధించింది. గత మ్యాచ్‌లో కివీస్‌పై అద్భుత విజయంతో నెట్‌రన్‌రేట్‌ను కూడా మెరుగుపరచుకుంది. తన చివరి మ్యాచ్ అయిన ఈ నెల 11వ తేదీన ఇంగ్లాండ్‌తో పాక్ తలపడనుంది. ఫామ్ పరంగా ఇంగ్లాండ్ అంత గొప్పగా ఏమీ లేదు. పాక్ భారీ విజయం సాధిస్తే మాత్రం సెమీస్‌లో బెర్తు దక్కే అవకాశాలు ఉన్నాయి. ఒక వేళ ఓడినా చోటు కలిగివే చాన్స్ కూడా ఉన్నాయి. ఇతర జట్లు ఫలితాలు, రన్‌రేట్ కీలకంగా మారుతుంది. కాగా ఆఫ్గనిస్తాన్ విషయానికి వస్తే సంచలన విజయాలతో ఆఫ్గన్ జట్టు వరల్డ్ కప్ సెమీస్ రేసును రసవత్తరంగా చేసింది. ఇంగ్లాడ్‌ను ఓడించిన తర్వాత కివీస్ చేతిలో ఘోర ఓటమిని చవిచూసిన ఆఫ్గన్ జట్టు వేగంగా పుంజుకుంది. వరుసగా పాకిస్థాన్, శ్రీలంక, నెదర్లాండ్స్‌ను ఓడించి సెమీస్ రేస్‌లోకి దూసుకొచ్చింది. ప్రస్తుతం 7 మ్యాచ్‌ల్లో 4 విజయాలు, 3 ఓటములతో 8 పాయింట్లను సాధించింది. అయితే ఆస్ట్రేలియా చేతిలో పరాజయం పొందింది. న్యూజిలాండ్, పాకిస్థాన్‌తో పోలిస్తే సెమీస్ అవకాశాలు ఆఫ్గన్‌కే కాస్త ఇబ్బందికరం. ఇక దక్షిణాఫ్రికాతో ఈ నెల 10వ తేదీన ఆఫ్గన్ జట్టు ఆడనుంది. ఇప్పటికే సంచలన విజయాలు సాధించిన ఆఫ్గన్ అలాంటి ప్రదర్శనసే పునరావృతం చేసి ఒక్క మ్యాచ్ గెలిచినా సెమీస్‌కు చేరే అవకాశం దక్కుతుంది. ఆఫ్గన్ చివరి రెండు మ్యాచ్‌లను గెలిస్తే మాత్రం పాక్, న్యూజిలాండ్ ఇంటిముఖం పట్టాల్సిందే. కానీ ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది. పాయింట్ల పట్టికలో భారత్ తొలి స్థానాన్ని ఎవరూ ఆక్రమించే అవకాశలు లేవు. రెండు, మూడు స్థానాల కోసం దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా మధ్య తీవ్ర పోటీ ఉండే అవకాశాలు ఉన్నాయి. నాల్గవ స్థానంలోకి ఎవరు వస్తారనేది చర్చనీయాంశంగా మారింది. ఇక సెమీస్‌లో తొలి స్థానంలో ఉన్న జట్టు నాలుగ స్థానంలో ఉన్న జట్టుతో ఆడనుంది. రెండో స్థానంలో ఉన్న జట్టు మూడో స్థానంలో ఉన్న జట్టుతో తలపడనుంది.




# అదానీ ప్రాజెక్టులోకి యుఎస్ నిధులు

**న్యూఢిల్లీ, నవంబరు 8:** శ్రీలంక రాజధాని కొలంబోలో అదానీ గ్రూప్ అభివృద్ధి చేస్తోన్న నౌకాశ్రయానికి రుణం అందించేందుకు అమెరికా ముందుకొచ్చింది. అగ్రరాజ్యానికి చెందిన ఆర్థికాభివృద్ధి సంస్థ 'ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (డిఎఫ్‌సి)' 533 మిలియన్ డాలర్లు ఇవ్వనుంది. భారత్‌లో అతి పెద్ద పోర్టుల నిర్వహణ సంస్థ 'అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ (ఎపిసెజ్)', శ్రీలంకకు చెందిన జాన్ కీల్స్ హోల్డింగ్స్, శ్రీలంక పోర్ట్స్ అథారిటీ కలిసి 'కొలంబో వెస్ట్ ఇంటర్నేషనల్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్(సిడబ్ల్యుఐటి)' అనే కన్సార్షియాన్ని ఏర్పాటు చేశాయి. సిడబ్ల్యుఐటియే పోర్టు అభివృద్ధిని చేపడుతోంది. తాజాగా అమెరికా డిఎఫ్‌సి ఈ సంస్థకే నిధులు అందచేయనుంది. ఇలా అదానీ గ్రూప్ చేపట్టిన ఓ ప్రాజెక్టుకు అమెరికా నిధులు అందచేయడం ఇదే తొలిసారి. దక్షిణాసియాలో చైనా ప్రాబల్యాన్ని అడ్డుకోవడం కోసమే అమెరికా ఈ నిర్ణయం తీసుకుందని నిపుణులు విశ్లేషిస్తుండడం విశేషం. కొలంబో పోర్టులోని డీప్‌వాటర్ షిప్పింగ్ కంటైనర్ టెర్మినల్ అభివృద్ధికి అమెరికా నిధులు అందచేస్తోందని, 'ఎపిసెజ్ ప్రకటించింది. శ్రీలంకలో ప్రైవేట్ రంగ వృద్ధికి ఈ నిధులు దోహదం చేస్తాయని పేర్కొంది. అలాగే దేశ ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణకు కావాల్సిన విదేశీ మారక నిల్వలూ సమకూరుతాయని తెలిపింది. స్మార్ట్, గ్రీన్‌పోర్టుల వంటి సుస్థిర మౌలిక వసతుల అభివృద్ధిలో అమెరికా, శ్రీలంక, భారత్‌ల సమన్వయం దీనితో మరింత ముందుకు సాగుతుందని అభిప్రాయపడింది. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో కీలక ప్రాజెక్టులకు డిఎఫ్‌సి ఆర్థిక పరిష్కారాలను అందచేస్తుంటుంది. ఇంధనం, ఆరోగ్య సంరక్షణ, మౌలిక వసతులు, వ్యవసాయం, చిరు వ్యాపారాలు, ఆర్థిక సేవలరంగానికి కావాల్సిన ఆర్థిక సాయం చేస్తుంటుంది. హిందూమహాసముద్రంలో కొలంబో పోర్టు అతిపెద్ద, అత్యంత రద్దీ నౌకాశ్రయం. 2021 నుంచి ఈ పోర్టు సామర్థ్యంలో 90శాతం వినియోగంలో ఉంది. తాజా ప్రాజెక్టు పూర్తయితే, 1,400 మీటర్ల పొడవు, 20 మీటర్ల లోతు రేవు అందుబాటులోకి వస్తుంది. ఫలితంగా 24వేల టిఇయుల భారీ కంటైనర్ వెసెల్స్ కూడా ఆగేందుకు సదుపాయాలు ఉంటాయి. డిఎఫ్‌సి నిధులను ఎపిసెజ్ సిఇఒ కరణ్ అదానీ స్వాగతించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే శ్రీలంక వ్యాప్తంగా సామాజిక, ఆర్థిక పరిస్థితుల్లో గణనీయ మార్పు వస్తుందని తెలిపారు.



## వాణిజ్యం

# భారత్ వృద్ధి రేటింగ్‌ను సవరించిన ఫిచ్..




**న్యూఢిల్లీ, నవంబరు 8:** మాంద్యం పరిస్థితులు ప్రపంచాన్ని అంధకారంలోకి నెట్టేసినా, ఇండియా ఓ బ్రైట్ స్పాట్‌గా దూసుకుపోతోంది. అగ్ర రాజ్యాలు కూడా వృద్ధిబాటలో డకౌట్ అవుతున్న వేళ భారత్ మాత్రం పరుగులు పెడుతోంది. ఇప్పటికే పలు సంస్థలు ఇండియా వృద్ధిపై సానుకూల దృక్పథాన్ని కనబరిచాయి. తాజాగా భారత్‌పై ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ ఫిచ్ తన అంచనాలను విడుదల చేసింది. భారత్ మిడ్-టర్మ్ వృద్ధి అంచనాలను రేటింగ్ సంస్థ ఫిచ్ అప్‌డేట్ చేసింది. గతంలో ఇచ్చిన 5.5 శాతం వృద్ధి రేటుకు మార్పులు జోడించింది. 70 బేసిస్ పాయింట్ల మేర పెంచి 6.2శాతానికి తీసుకెళ్లింది. అయితే ఇదే సమయంలో పొరుగు దేశం చైనా రేటింగ్‌ను మాత్రం దారుణంగా కట్ చేసింది. ఇండియా, మెక్సికోల వృద్ధిరేటు పట్ల తమకు నమ్మకం ఉందని ఫిచ్ ప్రకటించింది. దీంతో ఈ దేశాల రేటింగ్‌ను గణనీయంగా అప్‌గ్రేడ్ చేసింది. మెరుగైన మూలధన వ్యయం, లేబర్ రేషియో ఆధారంగా తన ఔట్‌లుక్‌ను మార్చుకున్నట్లు నివేదికలో పేర్కొంది. ఉపాధి రేటు, కార్మిక ఉత్పాదకత అంచనాలు, పని వయస్సు జనాభాలో పెరుగుదల ఇందుకు కారణాలుగా చెప్పింది. ఇదే సమయంలో వివిధ దేశాల రేటింగ్‌ను ఫిచ్ తగ్గించింది. చైనా వృద్ధి అంచనాను 5.3శాతం నుంచి 4.6శాతానికి, రష్యా 1.6నుంచి 0.8, దక్షిణ కొరియా 2.3 నుంచి 2.1, దక్షిణాఫ్రికా మునుపటి అంచనాను 1.2శాతం నుంచి ఒక శాతానికి కట్ చేసింది. సానుకూల సర్దుబాట్లు ఉన్నప్పటికీ అంతర్జాతీయంగా ఏర్పడిన అనిశ్చితి, మహమ్మారి దీర్ఘకాలిక ప్రభావం వెరసి అభివృద్ధి చెందుతున్న మార్కెట్లను ప్రభావితం చేసినట్లు పేర్కొంది.

## ఎస్ఎఆర్ టెలివెంటర్స్ లిస్టింగ్ అదుర్స్

**ముంబై, నవంబరు 8:** ఎస్ఎఆర్ టెలివెంటర్స్ ఐపిఒ ఇన్వెస్టర్లకు తొలిరోజే భారీ లాభాలను అందించింది. వాస్తవంగా కంపెనీ ఇష్యూ ధర కంటే 91శాతం ప్రీమియం రేటు అయిన 105 రూపాయల వద్ద ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ కేటగిరీలో స్టాక్ అరంగేంట్రం చేసింది. వాస్తవానికి కంపెనీ తన షేర్ ధరను ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ కోసం రూ.55గా నిర్ణయించింది. అయితే లిస్టింగ్ ముందు కూడా కంపెనీ షేర్ ధర 96శాతం గ్రేమార్కెట్ ప్రీమియం కలిగి ఉంది. గ్రేమార్కెట్ అంచనాలకు అత్యంత దగ్గరగా బలమైన ప్రవేశాన్ని ఎస్ఎఆర్




టెలివెంటర్స్ నమోదు చేసింది. దీంతో ఐపిఒలో షేర్లను పొందిన ఇన్వెస్టర్ల సంపద అమాంతం రెండింతలైంది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి 24.75 కోట్ల రూపాయలను సమీకరించింది. నవంబరు 1న రిటైల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం తెరచుకున్న ఐపిఒ నవంబరు 3న ముగిసింది. దీని కోసం కంపెనీ ప్రైస్ బ్యాంకు రూ.52-55గా నిర్ణయించిన సంగతి తెలిసిందే. వాస్తవానికి ఎస్ఎఆర్ టెలివెంటర్ ఇష్యూ 2678 సార్లు సబ్‌స్క్రయిబ్ చేయబడింది. ఇష్యూ సైజు 32.28 లక్షల షేర్లు మాత్రమే ఉన్నప్పటికీ, ఇన్వెస్టర్ల నుంచి 86.38 కోట్ల షేర్లకు బిడ్లు వచ్చాయి. నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు 715 సార్లు, రిటైల్ ఇన్వెస్టర్ల పోర్షన్ 222 సార్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటాల కంటే 77 రెట్లు దరఖాస్తులను అందుకుంది. తాజాగా సమీకరించిన సొమ్మును కంపెనీ 5జి/4జి టవర్ల ఇన్‌స్టాలేషన్ కోసం ఉపయోగించనుంది. అలాగే రుణాల చెల్లింపులు, వర్కింగ్ కేపిటల్, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం ఉపయోగించాలని చూస్తోంది.

# గోల్డ్ బాండ్లలో పెట్టుబడితో భారీ రిటర్న్స్!


**న్యూఢిల్లీ, నవంబరు 8:** ఆర్‌బిఐ తీసుకొచ్చిన సావరిన్ గోల్డ్ బాండ్లలో తొలి విడతలోనే ఇన్వెస్ట్ చేసిన వారికి అదిరిపోయే లాభాలు రానున్నాయి. దేశంలో భౌతిక బంగారం కొనుగోళ్లను తగ్గించాలన్న ఉద్దేశంతో ఈ పథకాన్ని 2015 నవంబర్‌లో ఆర్‌బిఐ తీసుకొచ్చిన విషయం విదితమే. 8యేళ్ల కాలపరిమితితో వస్తున్న ఈ బాండ్ల గడువు ఈ యేడాది నవంబరు 30తో ముగియనుంది. ప్రస్తుతానికి బాండ్ల మెచ్యూరిటీపై ధరలను నిర్ణయించనప్పటికీ, ప్రస్తుత బంగారం ధర వద్ద లెక్కిస్తే మంచి ప్రతిఫలం లభించే అవకాశం ఉంది. ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఆర్‌బిఐ ఈ గోల్డ్ బాండ్లను జారీచేస్తుంటుంది. ఇందుకోసం సబ్‌స్క్రిప్షన్ తేదీలను ప్రకటిస్తుంది. గ్రాము ధర నిర్ణయించేందుకు సబ్‌స్క్రిప్షన్ ముందు వారం చివరి మూడు పనిదినాల్లో 999 స్వచ్ఛత కలిగిన బంగారానికి ఇండియా బులియన్ అండ్ జ్యుయెల్లర్స్ అసోసియేషన్ లిమిటెడ్ నిర్ణయించిన సగటు ధరలను పరిగణనలోకి తీసుకుంటుంది. ఇప్పుడు మెచ్యూరిటీ విషయంలోనూ సూత్రం వర్తించనుంది. 2015 నవంబర్‌లో తొలి విడత గోల్డ్ బాండ్లను జారీచేసినప్పుడు గ్రాము ధరను రూ.2,684గా నిర్ణయించారు. ప్రస్తుతం అంత




ర్జాతీయ ధరలు అధికంగా ఉన్నాయి. దీపావళి సాధారణంగానే దేశీయంగా బంగారం ధరలు అధికంగా ఉంటాయి. ఆ లెక్కన 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన బంగారం ధర గ్రాము రూ.6వేలు పైనే ఉండనుంది. నవంబరు 30న మెచ్యూర్ అయ్యే బాండ్లకు గాను ఆర్‌బిఐ నెలాఖరును ధర నిర్ణయించనుంది. ఆ లెక్కన దాదాపు డబుల్ కంటే ఎక్కువే రిటర్న్లు రానున్నాయి. సావరిన్ గోల్డ్ బాండ్లలో 8 యేళ్ల క్రితం ఓ లక్ష రూపాయలు ఇన్వెస్ట్ చేసి ఉంటే, ప్రస్తుత అంచనా ప్రకారం రూ.2.20 లక్షలపైనే ప్రతిఫలాన్ని అంచనా వేయొచ్చు. అంటే దాదాపు 120 శాతం ప్రతిఫలం లభిస్తుంది. యేడాదికి వార్షిక సమ్మిళిత వృద్ధిరేటు 10శాతానికిపైనే గిట్టుబాటు అవుతుంది. దీనికి గోల్డ్ బాండ్లపై ఇచ్చే వడ్డీ అదనం. యేటా 2.50 శాతం నామమాత్రం వడ్డీని బాండ్ల కొనుగోలుపై ఆర్‌బిఐ చెల్లిస్తుంది. అంటే సగటున 12-13 శాతం వృద్ధితో ప్రతిఫలం పొందొచ్చు. ఒకవేళ గోల్డ్ బాండ్లలో ఇన్వెస్ట్ చేయాలంటే షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు, పోస్టాఫీసులు, స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, క్లియరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, గుర్తింపు పొందిన స్టాక్ ఎక్ఛేంజీల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. దీనికి సంబంధించిన తేదీలను ఆర్‌బిఐ ఎప్పటికప్పుడు ప్రకటిస్తుంది.

# స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి. ఉదయం ఫ్లాట్‌గా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు రోజంతా దాదాపు అదే ధోరణిని కనబరచాయి. చివరికి సెన్సెక్స్ 33.21 పాయింట్లు పుంజుకుని 64,975.61 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 36.80 పాయింట్లు పెరిగి 19,443.50 పాయింట్ల వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో మారకంలో రూపాయి విలువ రూ.83.28 వద్ద నిలిచింది. ఏసియన్ పెయింట్స్, టైటాన్ కంపెనీ, ఎల్అండ్‌టి, ఐటిసి, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హిందుస్థాన్ యూనిలీవర్, మారుతి సుజుకి, రిలయన్స్ ఇండస్ట్రీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, టిసిఎస్, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు అత్యధికంగా పుంజుకున్నాయి. ఐసిఐసిఐ బ్యాంకు, ఎన్‌టిపిసి, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టాటా మోటార్స్, విప్రో వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సెప్టెంబరు త్రైమాసికంలో ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ఏకీకృత నికర లాభం ఆరింతలు పెరిగి రూ.850.9 కోట్లకు చేరింది. ఆదాయం వార్షిక ప్రాతిపదికన రూ.1,474.7 కోట్ల నుంచి రూ.3,256 కోట్లకు పెరిగింది. కంపెనీ షేరు బుధవారం 5.01శాతం పెరిగి రూ.830.60 వద్ద నిలిచింది. జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో జెన్‌సోల్ ఇంజినీరింగ్ స్టాండలోన్ నికర లాభం రెండింతలకు పైగా పెరిగి రూ.16కోట్లకు చేరింది. క్రితం యేడాదితో పోలిస్తే ఆదాయం రూ.80.29 కోట్ల నుంచి రూ.201 కోట్లకు పెరిగింది. కంపెనీ షేరు 3.80శాతం పెరిగి రూ.827 వద్ద నిలిచింది.



# ఆరు ఉత్పత్తులతో 'భారత్ ఆర్గానిక్స్' బ్రాండ్

**న్యూఢిల్లీ, నవంబరు 8:** దేశంలో సేంద్రియ ఉత్పత్తులను పండించే వారి కోసం నేషనల్ కోఆపరేటివ్ ఆర్గానిక్స్ లిమిటెడ్‌ను ప్రారంభించినట్లు కేంద్ర సహకార శాఖ మంత్రి అమిత్ షా బుధవారం ఎన్‌సిఒఎల్‌లో భాగంగా ఆరు ఉత్పత్తులతో 'భారత్ ఆర్గానిక్స్' బ్రాండ్‌ను అమిత్ షా విడుదల చేశారు. త్వరలో ఇది భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా నమ్మకమైన బ్రాండ్‌గా మారుతుందని అమిత్ షా ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిఒఎల్ లోగో, వెబ్‌సైట్‌ను విడుదల చేసి, ఐదు సహకార సంఘాలకు ఎన్‌సిఒఎల్ ధ్రువ పత్రాలను అందచేశారు. 'భారత్ ఆర్గానిక్స్ బ్రాండ్ ద్వారా సేంద్రియ పద్ధతిలో పండించిన కందిపప్పు, శనగ పప్పు, పంచదార, రాజ్మా, బాస్మతి బియ్యం, సోనామసూరి బియ్యంలను విక్రయిస్తారు. డిసెంబర్ నాటికి ఈ బ్రాండ్ కింద మరో 20 ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకొస్తాం. మదర్ డెయిరీ సఫల్ అవుట్‌లెట్లతో పాటు, ఆన్‌లైన్‌లో భారత్ ఆర్గానిక్స్ ఉత్పత్తులను కొనుగోలు చేయొచ్చు. క్రమంగా ఈ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేస్తాం. వీటి అమ్మకాల ద్వారా వచ్చిన లాభాల్లో 50శాతం నేరుగా వాటిని పండించిన వారి ఖాతాలకు బదలీ అవుతాయి' అని అమిత్ షా తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 190 దేశాల్లో 749 లక్షల హెక్టార్లలో సేంద్రియ వ్యవసాయం జరుగుతోంది. 2020 నాటి డేటా ప్రకారం సేంద్రియ వ్యవసాయం చేసే దేశాల్లో భారత్ నాలుగో స్థానంలో ఉంది. భారత్‌లో 27 లక్షల హెక్టార్లలో సేంద్రియ వ్యవసాయం జరుగుతోంది. 2022-23 గణాంకాల ప్రకారం భారత్‌లో యేటా 29 లక్షల టన్నుల సేంద్రియ ఉత్పత్తులను పండిస్తున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14